
www.jagritiweekly.com
సంపుటి : 75 సంచిక : 22 పుటలు : 56

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ ఫాల్గుణ బహుళ చతుర్దశి
20-26 మార్చి 2023
వెల : ₹15/-

ఉగాది ప్రత్యేక సంచిక



## జాతిలో ఆత్మవిశ్వాసమే డాక్టర్‌జీ జీవిత సందేశం



## రేపటి అన్నం ముద్దలు

అందరికీ శోభకృత్ శుభాకాంక్షలు...


జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.


మీకు, మీ
కుటుంబ సభ్యులకు..
ఉగాది
శుభాకాంక్షలు
అవధులు లేని ప్రేమానురాగాలతో
మీ వైవాహిక జీవితం ఆనందంగా
సాగిపోవాలని కోరుకుంటూ..
మా అమ్మానాన్న
శ్రీమతి&శ్రీ కాశెట్టి వసంత & కుమార్ లకు
31వ (29 మార్చి 2022)
వివాహ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
Son:
Dr. Kranthi Kiran,
P.G. General Surgeon
Daughter:
K. Srilakshmi
Civils
డాక్టర్ కాశెట్టి కుమార్ MBA. L.L.B.. Contact:9392644666, 9908671999
ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి అధ్యక్షులు, తెలంగాణ, ఆం.ప్ర. | మెర్సి ఫౌండేషన్ అధ్యక్షులు | బిల్డర్ & సామాజిక వేత్త
కాశెట్టి వసంత B.A. - కె.వి.కె. ఎంటర్‌ప్రైజెస్ ప్రొపరెటర్
Modern Education Rehabilitation Child and Youth (Foundation) | www. mercyeducation.org | http://organizationsavedemocracy.com/
A/No: 134111100002333, UNION BANK OF INDIA, Meerpet Branch, R.R.District, IFSC Code: UBIN0813419. Swift code: ANDBINBBHYD

హిందూ బంధువులందరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన ఆశీర్వాదములు..




దక్షిణ భారతంలో మహమ్మదీయుల దురాక్రమణద్వారా పతనమైన కాకతీయ సామ్రాజ్యమునందు ప్రతాపరుద్రుని కొలువులో ముఖ్యపాత్ర వహించిన హరిహర బుక్కరాయ సోదరులను ఢిల్లీకి తీసుకొని వెళ్ళి బలవంతంగా మతమార్పిడి చేసి వారిని కర్ణాటకపై దండయాత్రకు పంపినప్పుడు వారికి ఆ మతము సహించక హంపి క్షేత్రమునందు శ్రీ విద్యారణ్యస్వామిని ఆశ్రయించారు. శ్రీ విద్యారణ్యులవారు వారి మనోభావములను గ్రహించి వారిని హిందూధర్మంలోకి పునరాగమనం గావించి వారిద్వారా విజయనగర సామ్రాజ్యాన్ని (హిందూ సామ్రాజ్యం) స్థాపించారు.



## శ్రీశ్రీశ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థానం

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |


డిజైనర్ : సిహెచ్. కుమార్

ధర్మధ్వజాన్ని రెపరెపలాడిస్తూ సాంస్కృతిక, సామాజిక చైతన్యాన్ని జ్వలింప చేస్తూ ఉంటాయి మన పండుగలు. వాటిలో ఉగాది ఎలాంటిది? దీర్ఘరాత్రులు వెళ్లిపోయిన తరువాత తూర్పు కొండలలో విచ్చుకునే ఉషోదయాలను వీక్షించమని చెబుతుంది. భవిష్యత్తు మీద మనందరిలో తిరుగులేని విశ్వాసాన్ని నిర్మిస్తుంది. కాలగమనంలో చీకటియుగాలు ఎంత సహజమో, వెలుగుల వెల్లువలూ అంతే నిజం. ఉగాది సందేశం ఇదే. ఆ పండుగ తాత్త్వికత, ఆ రోజున స్వీకరించే షడ్రుచుల ప్రసాదం ఇస్తున్న సందేశం ఏమిటి? భారతీయ పురాణాలే కాదు, చరిత్రల సారాంశమూ వాటిలో మిళితమై ఉన్నాయి. అలాంటి ఉగాది రోజున జన్మించారు ఆర్‌ఎస్ఎస్ వ్యవస్థాపకులు పరమపూజనీయ డాక్టర్ కేశవరావ్ బలీరాం హెడ్గేవార్. ఈ సందర్భం నిశ్చయంగా ఈ పండుగకు మరో అమృతప్రాయమైన ప్రాధాన్యాన్ని సంతరించి పెట్టింది.

శతాబ్దాలుగా భారతావని మీద ఆవరించిన చిమ్మచీకటి తొలగి, కొత్త సూర్యోదయాన్ని దర్శించడం ఎప్పుడు సాధ్యం కాగలదని డాక్టర్‌జీ వేసుకున్న ప్రశ్నకు సమాధానమే-సంఘటిత హిందూ సమాజం. హిందువుల ఐక్యతే ఈ దేశానికి నవోదయం. అందుకు నాటి చీకట్లని తిడుతూ కూర్చోలేదాయన. కొత్త ఉషస్సును స్వాగతించడానికి సంఘశాఖలనే చిరుజ్యోతులను వెలిగించే మహా యజ్ఞానికి అత్యంత వాస్తవిక, చారిత్రక దృష్టితో డాక్టర్‌జీ శ్రీకారం చుట్టారు. ఈ యజ్ఞం వందేళ్ల శుభ సందర్భానికి చేరువవుతున్న తరుణంలో ఈ సువిశాల భారతంలో లక్ష ప్రదేశాలకు ఆర్‌ఎస్ఎస్ చేరాలని నేటి పెద్దలు ఆకాంక్షిస్తున్నారు. డాక్టర్‌జీకి ఇదొక గొప్ప నివాళి. ఆర్‌ఎస్ఎస్, ఆటుపోట్ల

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ వైశాఖ బహుళ చతుర్దశి**

### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
చిరుధాన్యాలు
**రేపటి అన్నం ముద్దలు** 6లో



13
ధారావాహిక - నవల
**వరాహమిహిర**
- పాలంకి సత్య 20లో



ప్రత్యేక వ్యాసం
**'శోభ'కృత్‌కు స్వాగతాంజలి** 24లో

# జాగృతి

## సంపాదకీయం

మధ్య సాగిన ఆ మహా సంస్థ ప్రస్థానం, తిరుగులేని పోరాట స్ఫూర్తితో ఇంతవరకు సాధించిన సానుకూల విజయ పరంపర, భారతీయత మీద దాని ప్రభావం ఇప్పుడు ఓ ప్రపంచ అద్భుతం. దీనికి తొలి అడుగు డాక్టర్‌జీదే. సొంత నేల విడిచి, పరాయి సంస్కృతిని పట్టుకుని సాము చేస్తున్న భారతీయ సమాజం

# చీకట్లను చీల్చే ఉగాది

నిజంగా ఎటు సాగాలో నిర్దిష్టంగా, నిర్దుష్టంగా నిర్దేశించిన తొలి అడుగు అది. వారి ప్రతి అడుగు ఒక నిరుపమాన, నిర్మాణాత్మక సందేశమే.

డాక్టర్‌జీ పూరించిన శంఖారావం భారతీయ సమాజం చెవులలో పడడానికి దాదాపు 98 ఏళ్లు పట్టింది. ధార్మిక పునాదితో, చరిత్ర చెప్పే గుణపాఠంతో, తాను ప్రత్యక్షంగా వీక్షించిన స్వాతంత్య్రోద్యమ కాలపు చేదు వాస్తవాలతో డాక్టర్‌జీ ఇచ్చిన అమృతోపమానమైన ఆ సందేశం హిందూ సోదరుల గుండెలను తాకడానికి ఇంతకాలం పట్టింది. ఏడెనిమిది శతాబ్దాల బానిసత్వం, పరాయి పాలన; వాటి ఫలితంగా జరిగిన విలువల విధ్వంసం ఈ ఘోర బధిరత్వానికి మూలం. హిందువులు హిందువులమని చెప్పుకునే చొరవా లేదు. మేం హిందువులమని చెప్పుకుందామన్న ఆత్మగౌరవ వ్యక్తీకరణా లేదు. కానీ, ఔను! మేం మహమ్మదీయులం, మేం వేరు, ఈ దేశంలో మాకో ముక్క కావాలని వారు విభజించుకుపోవడం ఇటీవలి చరిత్రే. ఈశాన్య భారత పరిస్థితి అంతదాకా వచ్చినా, క్రైస్తవానికి భంగపాటు ఎదురైందంటే కారణం పెరిగిన హిందూ చైతన్యమే. అది ఆర్‌ఎస్‌ఎస్ కృషి ఫలితం. స్వయంసేవకుల త్యాగఫలం. కశ్మీర్ భారతదేశానికి మకుటాయమానమని చరిత్ర ఘోషిస్తున్నా, వాస్తవాలు గొంతెత్తుతున్నా అక్కడి ప్రజలను ఇంకా నొచ్చుకుండా ప్రధాన స్రవంతి భారతీయులతో మమేకం చేయడం వెనుక ఉన్నది ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంత స్ఫూర్తి ఒక్కటే.

మన పురోగతికి మన గతం, దాని తాత్త్వికత; మన ధర్మం, అది ఇచ్చే దృష్టి చోదకశక్తిగా ఉండాలన్నదే డాక్టర్‌జీ సందేశమని అర్థమవుతుంది. భారతీయమైన ఆలోచన భారతీయతకు శ్రీరామరక్ష అన్న సూత్రంతో సాగుతున్న సంస్థ సంఘం. ఆర్‌ఎస్‌ఎస్ లేని ఆధునిక హిందూ సమాజం మనుగడను ఊహించడానికి ఇవాళ ఎవరికీ మనస్కరించడం లేదన్నది వాస్తవం. ఆర్‌ఎస్‌ఎస్ ఇవాళ హిందూ సమాజపు గుండె లయ. ఇందుకు మూల పురుషుడు డాక్టర్‌జీ. వారి సానుకూల దృక్పథం. అందుకే డాక్టర్‌జీ జయంతిని కూడా వెంటపెట్టుకుని వచ్చే ప్రతి ఉగాది భారతీయులకు ప్రత్యేకమైన పండుగ. ★

20 మార్చి 2023, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




34లో

కథ

**అంతరంగాలు**

– కోటమర్తి రాధాహిమబిందు

దరహాసం





| | | |
|---|---|---|
| జాతిలో ఆత్మవిశ్వాసమే డాక్టర్‌జీ జీవిత సందేశం | – | 12 |
| భారతీయానం | – | 18 |
| ఉగాది సంస్మరణ | – | 32 |
| తెలుగు పాటకు... జయహో! (సినిమా) | – | 40 |
| శోభకృతము (కవిత్వం) | – | 44 |
| శోభకృత్ రాశిఫలాలు | – | 46 |


గమనిక : ఇది ఉగాది ప్రత్యేక సంచికగా వెలువడుతున్నందున కొన్ని శీర్షికలను అందించలేకపోతున్నాం..




## చిరుధాన్యాలు

# రేపటి అన్నం ముద్దలు

'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అంటుంది ఆర్షధర్మం. ఆ స్వరూపాన్ని మన ముందుకు తెచ్చేవే ధాన్యాలు. సస్యాలు ధాన్యాలను అందిస్తాయి. ధాన్యం మానవ శరీరానికి శక్తి. మానవాళికి సంపద. అందుకే వాటిలో దైవ భావన చూస్తాం. దాదాపు ఎనిమిది, పదివేల సంవత్సరాల కాలం నుంచి మనకు సేద్యం ఉంది. నాగరికతలను ధాన్యాలు పరిపుష్టం చేశాయి. వీటిలో విస్తరికీ, శరీరానికీ కూడా నిండుదనాన్ని తెస్తున్నవి సిరిధాన్యాలు. చిరు ధాన్యాలనే వాటి విలువను బట్టి సిరిధాన్యాలుగా పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ఇప్పుడు అంటే, 2023 సంవత్సరాన్ని కూడా అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్య రాజ్య సమితి చేత భారత్ ప్రకటింప చేసింది. సిరిధాన్యాలు లేదా చిరు ధాన్యాల ప్రత్యేకత పుష్కలమైన పోషక విలువలే కాదు, ఎన్నో ఇతర లక్షణాలు కూడా వాటిలో నిక్షిప్తమై ఉన్నాయి. అవి ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఆయుష్షునూ ఇస్తాయి.



సిరిధాన్యాలను ప్రపంచ ఆహారంగా విస్తరింప చేయడమే భారత ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. వీటి సులభతర సాగు గురించి, అవి ఇచ్చే ఆరోగ్యం గురించి భారత్ అవగాహన కల్పించే ప్రయత్నంలో ఉంది. సిరిధాన్యాలు 200 నుంచి 600 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలలో కూడా పండుతాయి. మెట్ట ప్రాంతాలలోనే కాదు, ప్రతికూల వాతావరణాలను ఇవి తట్టుకుంటాయి. ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా దేశాలలో వీటిని పండిస్తారు.



విభిన్న వాతావరణ పరిస్థితులలో, వర్షాధార పంటలతో చిరుధాన్యాలు పండుతాయి. సాగు వ్యయం కూడా తక్కువ. వీటన్నిటిని 'శ్రీఅన్న' పేరుతో ప్రపంచ ప్రజల ముందుకు తీసుకువెళుతున్నారు. ఇది ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కీలకాంశం కూడా. చిరుధాన్యాల పంటల సాగును గురించి ఇదొక సమగ్ర అవగాహన ఏర్పాటు. ఆ విధంగా చిరుధాన్యాలకు భారత్‌ను అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడానికి కూడా భారత ప్రభుత్వం తన ప్రయత్నాలు చేస్తున్నది. సజ్జ, రాగి, జొన్న, కొర్రలు, సామలు, ఆరికె, వరిగ, ఊదలుగా పేరుపడిన చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, వినియోగాలను కలిపి శ్రీఅన్న కార్యక్రమంగా పిలుస్తున్నారు.

భారతదేశంలో చిరుధాన్యాలను 138 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 7.18 లక్షల హెక్టార్లలలో పండిస్తున్నారు. దిగుబడిని చూస్తే మన దేశం 173 లక్షల టన్నులతో గణనీయమైన స్థానంలో నిలబడి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ దిగుబడి 8.63 లక్షల టన్నులు. భారత్‌లో హెక్టార్‌కు 1239 కిలోలు, ప్రపంచంలో 1229 కిలోలు దిగుబడి లభిస్తున్నది. 173 లక్షల టన్నులు పండిస్తూ భారతదేశం ఆసియా చిరుధాన్యాల ఉత్పత్తిలో 80 శాతం వాటా కలిగి ఉన్నది. ఇంకొక మాటలో చెప్పాలంటే ప్రపంచ ఉత్పత్తిలో 20 శాతం మన దేశ చిరుధాన్యాలే.

గతంలో భారతదేశంలో చిరుధాన్యాల సాగు, వినియోగం గణనీయంగా ఉండేది. కానీ గడచిన ఆరున్నర దశాబ్దాలుగా వీటి వినియోగానికి గండి పడింది. ఆహార భద్రత కోసం దేశంలో గోధుమ, వరి పంటలకు ప్రాధాన్యం పెంచారు. ఆ రెండు ఉత్పత్తులను చౌకధరలతో పంపిణీ చేసే కార్యక్రమం కూడా చేపట్టారు. ఆ రెండు పంటలు చౌక ధరలతో లభ్యమవుతూ ఉండడంతో చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాధాన్యం దయనీయ స్థితికి చేరాయి. ఒకప్పుడు వాటికి ఉన్న ఆహార పంటల స్థాయి నుంచి పశుగ్రాసం స్థాయికి పడిపోయింది. 1965-70 ప్రాంతంలో ఆహారోత్పత్తులలో 20 శాతంగా ఉన్న చిరుధాన్యాలు ఆ తరువాత కాలంలో 6 శాతానికి దిగజారిపోయాయి. అదే గోధుమ ఉత్పత్తి చూడండి! ఈ ఆరున్నర దశాబ్దాలలో 7.6 శాతం నుంచి 16.2 శాతానికి ఎగబాకింది. జొన్న ఉత్పత్తి పరిస్థితి కూడా ఇదే. ఇదే కాలంలో 12.1 శాతం నుంచి 3.1 శాతానికి పతనమైంది. ఇదంతా హరిత విప్లవం ఫలితమని కూడా చెప్పవచ్చు. ఈ కాలంలో ఆహార భద్రత చేకూరిందని అనుకున్నా, చిరుధాన్యాలకు పట్టిన దుస్థితి విషాదకరమైనదనే చెప్పక తప్పదు.

### శ్రీఅన్న ధాన్యాల విశిష్టత

ఒక పంట వినియోగం ఒక కాలంలో తగ్గినంత మాత్రాన దాని విలువను



తగ్గించి చూడడం శాస్త్రీయదృష్టి కాలేదు. ఆ దృష్టి ఉన్నది కాబట్టే భారత ప్రధాని నరేంద్ర మోదీ చిరుధాన్యాలకు పునర్ వైభవం తేవాలని కంకణం కట్టుకున్నారు. కొన్ని శతాబ్దాల పాటు చిరుధాన్యాలు కొన్ని ప్రాంతాలలో ప్రధాన ఆహారంగా ఉన్నాయంటే అందుకు వాటిలోని విశిష్టతే కారణం. ఏమిటది?

ఇంతకు ముందు చెప్పినట్టు ఈ పంటలు మారుతున్న వాతావరణానికే కాదు, ప్రతికూల వాతావరణ పరిస్థితులలోను దిగుబడిని ఇవ్వగలవు. తక్కువ నీటి లభ్యత, తక్కువ కాలపరిమితి వీటిలోని గొప్ప సౌలభ్యం. వరి సాగుతో పోల్చి చూస్తే చిరుధాన్యాల సాగుకు 70 శాతం నీటి లభ్యత చాలు. కాలపరిమితికి సంబంధించి చూస్తే గోధుమ పంట కంటే తక్కువ కాలంలో దిగుబడి వస్తుంది. విత్తన శుద్ధి వంటి పనిని వరితో పోలిస్తే 40 శాతం తక్కువ శక్తితో పూర్తి చేయవచ్చు. వరిధాన్యాలకు అవసరమయ్యే ఎరువులు వంటి వనరులు కూడా తక్కువే. వరి, గోధుమ ఎక్కువ కాలం పంట మీద ఉంటాయి. దీని వల్ల ఒక్కొక్క పరిస్థితిలో ఆ కారణంగా దిగుబడి తగ్గే ప్రమాదం కూడా ఉంటుంది. ఒకవేళ చీడపీడలు దాడిచేస్తే ఈ రెండు పంటలు సాగు అవుతున్న ఒక ప్రాంతంలోని మొత్తం దిగుబడి నాశనమయ్యే ప్రమాదం కూడా ఉంది. కానీ చాలా ప్రాంతాలలో చిరుధాన్యాలకు రసాయనిక మందుల వాడకం, క్రిమి సంహారకాల వినియోగం కూడా అవసరం రాదు. అందుకే ఇవి ఇప్పటికీ సేంద్రియ ఉత్పత్తులుగానే పరిగణనలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఇది తగినంత 'పని' కల్పిస్తున్నది. పశుగ్రాసంగా కూడా అక్కరకు వస్తున్నది. శ్రీఅన్న ధాన్యాలు జీవ వైవిధ్యానికి దోహదం చేస్తాయి.

**పోషక విలువలు**

గోధుమ, వరి పంటలతో బేరీజు వేసినా చిరుధాన్యాలలో కార్బోహైడ్రేట్లు (పిండిపదార్థాలు) తక్కువేమీ కాదు. ఇంకా ప్రోటీన్లు (మాంసకృత్తులు), మినరల్స్ (ఖనిజ లవణాలు), పీచు పదార్థం, కాల్షియం, ఐరెన్, విటమిన్‌లు వంటివన్నీ కూడా చిరుధాన్యాలలో పుష్కలంగానే ఉన్నాయి.

ఇన్ని ప్రత్యేకతలు, పోషక విలువలు ఉన్నవి కాబట్టే మన పూర్వికులు అటు చిరుధాన్యాలను పండిస్తూ ప్రకృతినీ, వాటిని వినియోగించుకుని



## భావి ప్రపంచపు సాగు

పురాతనకాలం నుంచి చిరుధాన్యాలు భారతదేశానికి తెలుసు. ఇప్పుడు కూడా భారతదేశం ద్వారా ప్రపంచానికి వాటి ప్రాధాన్యం వెల్లడవుతున్నది. వాతావరణ మార్పులే కాదు, ఉపాంత భూములలో కూడా పండే చిరుధాన్యాలు పోవాసియా తెగకు చెందినవి. ఇప్పుడు భూగోళం మీద 131 దేశాలలో చిరుధాన్యాలను పండిస్తున్నారు. ఆసియా, ఆఫ్రికా దేశాలలో నివసించే 59 కోట్ల మందికి చిరుధాన్యాలే సంప్రదాయక ఆహారం. ఇంతకాలం ఉపేక్షకు గురైన చిరుధాన్యాల ప్రాముఖ్యం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది.వీటి మాతృభూమి భారతదేశమే. ఆహారం, ఇంధనం, పౌష్టికాహార లోపం, ఆరోగ్యం, వాతావరణ మార్పు వంటి కీలక అంశాలకు సమాధానం చిరుధాన్యాలతో సాధ్యమన్న భావన ఇప్పుడు ప్రపంచమంతటా వ్యాపించింది. ఎందుకంటే వీటికి స్వల్ప నీటి వనరులు చాలు. మందులతో పని తక్కువ. పనికిరాని భూములలోనూ ఇవి పండుతాయి. ఆ విధంగా ఇవి భవిష్యత్తు సమస్యలను ఎదుర్కొనేందుకు ఆయుధాలుగా కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం చేయబోతున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వరి ఉత్పత్తి తగ్గిపోతుందని ఒక అంచనా ఉంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి వ్యవసాయ రంగంలో కొత్త ఆలోచనలు చేయక తప్పదు. వాతావరణ మార్పుల ఫలితంగా అసలు ఆహార భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం కూడా ఉంది. చీడపీడల బాధ మరింత ఉధృతం కావడం, భూసారం క్షీణించడం, పంట సాగు సమయాలు మారిపోవడం, భూములు ఎడారుల లక్షణాలను తెచ్చుకోవడం వంటివి భవిష్యత్తులో మానవాళి ఎదుర్కొనవలసి ఉంది. ఇంత ఉత్పాతం నుంచి మానవాళిని రక్షించగలిగినవే చిరుధాన్యాలు. కాబట్టి భవిష్యత్తు సాగు అంటే చిరుధాన్యాలేనని గట్టిగా చెబుతున్నారు.


మానవాళి ఎదుర్కొనబోతున్న ఆరోగ్య సమస్యలకు కూడా చిరుధాన్యాలే దివ్యౌషధాలుగా కనిపిస్తున్నాయి. మారిన జీవనశైలితో మనుషులు అధిక బరువుతో లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారు. వీరి బరువు తగ్గించడానికి చిరుధాన్యాలు సహకరిస్తాయి. వీటిలో యాంటీఆక్సిడాంట్స్ ఉండడం వల్ల గుండెకు రక్తాన్ని తీసుకువెళ్లే నాళాలలో క్లాట్స్ ఏర్పడకుండా కాపాడతాయి. కొర్రలలో ఉండే ఫైటో కెమికల్ క్యాన్సర్ ఏర్పడకుండా కాపాడుతుంది.



భారత రైతులు తొమ్మిది రకాల చిరుధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారు. వాటిలో ప్రధానంగా సాగు అవుతున్నవి మూడు– జొన్నలు, రాగులు, సజ్జలు. ఇవే చిరుధాన్యాల ఉత్పత్తిలో 95 శాతం వాటా కలిగి ఉన్నాయి. వీటిని న్యూట్రీ సిరియెల్స్ అని కూడా పిలుస్తారు. అంటే పోషకాహార విలువలు ఉన్న ధాన్యాలు. రాగులు ప్రతి వంద గ్రాములలోను 4 నుంచి 8 మిల్లీ గ్రాముల ఐరెన్‌ను కలిగి ఉంటాయి. ఇది భారతదేశంలో ఎక్కువ మందిని వేధిస్తున్న రక్తహీనత లోపాన్ని సరిదిద్దగలదు. జింక్, ఫాలిక్ యాసిడ్ కూడా ఉంటాయి కాబట్టి గర్భిణులకు దీనిని అందిస్తారు.

ఆరోగ్యాన్నీ సంరక్షించుకున్నారు. వరి, గోధుమతో పోలిస్తే వీటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని వినియోగించేవారు మధుమేహం బారిన పడరనే చెప్పవచ్చు. అంతేకాకుండా ఇవి గ్లూటీన్ రహితం కూడా. కాబట్టి గుండె జబ్బులు, రక్తపోటులను నివారిస్తాయి. కొలెస్ట్రాల్, ఇన్సులిన్ నిరోధక శక్తి, స్థూలకాయం, జీర్ణకోశ వ్యాధులు, కొవ్వు సమస్య – ఇంకా చెప్పాలంటే ఇప్పుడు ప్రాణాంతకాలైన వ్యాధులుగా చెబుతున్న చాలా వాటిని చిరుధాన్యాల వినియోగంతో దూరం చేసుకునే అవకాశం ఉంది. ఆధునిక యుగాన్నీ, జీవన శైలినీ దృష్టిలో ఉంచుకుంటూనే మనం కూడా అలాంటి జీవితాన్ని గడపడానికి ఉద్దేశించినదే శ్రీఅన్న పథకం. ఇందుకు తగిన వాతావరణం సృష్టించుకోవడంలోనే అంతా ఉంది. చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించడం, వాటిని మన ఆహారంలో భాగం చేసుకోవడం అనివార్యం చేసుకోవాలి. ఇందుకు తగిన వాతావరణం క్రమేణా బలపడుతున్నది కూడా. జీవన ప్రమాణాల పెరుగుదల, ఆర్థిక ఉన్నతి, ఆరోగ్యం, వీటికి కావలసిన నేపథ్యం ఇటీవలి తరాలు బాగా అర్థం చేసుకుంటున్న కారణంగా చిరుధాన్యాల మీద ఆసక్తి కనపడుతున్నది. వరి, గోధుమల స్థానంలో చిరుధాన్యాల వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. 2018 నుంచి ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నది. దేశం చిరుధాన్యాల సంవత్సరంగా పాటించాలని మోదీ ప్రభుత్వం పిలుపునిచ్చినది ఆ సంవత్సరమే.

వాటి వినియోగం, అందులోని ప్రయోజనాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడానికి కేంద్రం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది కూడా. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం పిలుపు దానికి కొనసాగింపు. ఇప్పుడు కూడా ఇటు





**ప్రొ॥ పి. రాఘవరెడ్డి**

దేశంలోను, అటు విశ్వవ్యాప్తంగా చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని వివరించే కార్యక్రమాలను చేపడుతున్నది. శ్రీఅన్న పథకంలో భాగంగానే 'భారత చిరు ధాన్యాల సంస్థ'ను నెలకొల్పింది. ఇది హైదరాబాద్‌లోనే నెలకొల్పారు. చిరుధాన్యాలపై పరిశోధనలకు కూడా ఇదే కేంద్ర బిందువు.

**వాతావరణ మార్పులు- చిరుధాన్యాల సాగు**

ఇవాళ్టి ప్రపంచ వాతావరణ, పర్యావరణ పరిస్థితులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుంటే చాలా ప్రశ్నలే వస్తాయి. ఒక్కొక్క పంటకు ఒక్కొక్క ఉష్ణోగ్రత, వాతావరణ పరిస్థితులు మాత్రమే ఉపకరిస్తాయి. కానీ పారిశ్రామికీకరణ, జీవనశైలి, ప్రకృతి వనరుల దుర్వినియోగం, పెరిగిన ఉద్గారాలు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీశాయి. ఎండ, వాన, చలి అన్నీ అతిగానే ఉంటున్నాయి. మరి ఇలాంటి పరిస్థితులలో మనుషులకు అవసరమైన ధాన్యాల మాటేమిటి? నీటి వనరుల సమస్య కూడా పొంచి ఉన్న మాట నిజం. వాటి ఉత్పత్తికి అనుకూల వాతావరణం మాటేమిటి? ఇవన్నీ శాస్త్రవేత్తలను వేధిస్తున్న ప్రశ్నలు. ఈ పరిస్థితులు మున్ముందు ఇంకాస్త అవాంఛనీయంగా పరిణమించే ప్రమాదమే ఎక్కువ. కాబట్టి ఇలాంటి ప్రతికూల పరిస్థితులను తట్టుకోగలిగిన పంటల వైపు మానవాళి మళ్లక తప్పని పరిస్థితి వచ్చింది. ప్రతికూల పరిస్థితులను తట్టుకోవడం, తక్కువ నీటి వనరులతో దిగుబడి సాధించడం చిరుధాన్యాలతోనే సాధ్యం.

2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంతో శ్రీఅన్న పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన అంశాల గురించి ఒకసారి చర్చించుకోవాలి.

అధికోత్పత్తిని ఇచ్చే వంగడాలను ప్రభుత్వం ఇప్పటికే గుర్తించి విస్తృతంగా సాగు చేయడానికి చాలా రాష్ట్రాలలో కార్యక్రమాలను తీసుకుంది. మేలైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని నిర్ణయించింది. ఎంపిక చేసిన ఒక కేంద్రంలో విత్తనాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి చుట్టుపక్కల రైతులను అక్కడికి వచ్చేటట్టు చేస్తున్నది. పంటల మార్పిడిని, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించే పనిని మరింత పటిష్టంగా సాగిస్తున్నది. వీటిని పండించడానికి ముందుకు వచ్చిన రైతులకు ప్రోత్సాహం కల్పిస్తూ గిట్టుబాటు ధర కల్పించడం అన్నిటికంటే ముఖ్యమని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే ఈ మధ్యకాలంలో సిరిధాన్యాల మద్దతు ధరను 80 శాతం నుంచి 125 శాతం వరకు పెంచింది.




చిరుధాన్యాల వంటకాలతో మోదీ తదితరులకు విందు

ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సేకరణ కేంద్రాల ద్వారా సహకరించాలి. ఇంత ప్రయత్నం వల్ల అధిక మొత్తంలో చిరుధాన్యాలు అందుబాటులోకి వస్తాయి. రైతులు లబ్ధి పొందుతారు. వినియోగదారులు పెరుగుతారు. చిరుధాన్యాల సాగు, ప్రాధాన్యం, వినియోగాల గురించి పూర్తి స్థాయి అవగాహన కల్పించవలసిన అవసరం ఇంకా ఉందన్న సంగతి కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది.

అంగన్‌వాడి కేంద్రాలు, ఇతర పాఠశాలల్లో వారంలో ఒక రోజు సిరిధాన్యాల వంటకాలను అందించాలి. హోటళ్లలోను చిరుధాన్యాలతో తయారు చేసిన ఒక వంటకం వడ్డించే ఏర్పాటుచేయాలి. చెఫ్‌లు కూడా చిరుధాన్యాల మీద తమకు ఉన్న అవగాహన మేరకు వినియోగదారులకు వాటి ప్రయోజనాన్ని వివరించాలి. అంతర్జాతీయంగా ఆహారపు అలవాట్లను నిర్దేశించేవారి సహాయం కూడా

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఏప్రిల్ 1, 2023 నుండి జాగృతి వార్షిక,
5 సంవత్సరాల చందా పెరగనున్నది..

| ఒక సంవత్సర చందా | విడి ప్రతి | ఐదు సంవత్సరాల చందా |
|---|---|---|
| రూ.850/- | రూ.20/- | రూ.4000/- |


జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970


Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com



తీసుకోవాలి. ప్రవాస భారతీయుల సాయంతో ఆహారోత్సవాలను నిర్వహించి మరింత ప్రాచుర్యం కల్పించాలి. ప్రజలంతా వారంలో ఒక పూట అయినా చిరుధాన్యాలను స్వీకరించాలి. కొత్త కొత్త వంటకాలను అందుబాటులోకి తేవడంతో పాటు, అవి ఎక్కువ సమయం నిల్వ ఉండేవిధంగా తయారు చేయడమూ అవసరమే. చిరుధాన్యాల ఉత్పత్తులతో చేసే వంటకాలు, చిరుతిళ్లు ఈ విధంగా ఉండడానికి అవసరమైన పరిశోధన కూడా చేయించాలి. సంప్రదాయంలో కూడా వీటిని భాగం చేయడానికి దైవ, శుభ కార్యాలలో చిరుధాన్యాలను ప్రసాదాల తయారీకి వినియోగించాలి. వీటికి ప్రాచుర్యం కల్పించడానికి సామాజిక మాధ్యమాన్ని విరివిగా ఉపయోగించుకోవాలి. చిరుధాన్యాల వినియోగం గురించి పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు కార్యక్రమాలు నిర్వహించి చైతన్యవంతం చేయాలి. భారత ఆహార నియంత్రణ మండలి నిబంధనల మేరకు ఈ ఉత్పత్తులకు ప్రమాణాలను నిర్దేశించాలి. ప్రభుత్వ, మంత్రిత్వ శాఖల కార్యక్రమాలలో విధిగా చిరుధాన్యాలతో చేసిన అల్పాహారాలను అందించాలి. కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని పదిలక్షల మంది స్త్రీలు, పిల్లలకు ఉదయం అల్పాహారం, సాయంత్రం చిరుతిండిగా చిరుధాన్యాలతో చేసిన వాటిని అందించాలి. జిల్లా స్థాయిలో ఐసీడీఎస్ కార్యక్రమంలో భాగంగా వారానికి ఒకసారి సిరిధాన్యాలను ఉపయోగించే ఒదుకు కార్యక్రమం నిర్వహించాలి. పంచాయతీలను కూడా ఇందులో భాగస్వాములను చేసి చిరుధాన్యాలు అందరికి లభించే విధంగా పాటుపడాలి. రక్షణ, పోలీస్ శాఖల క్యాంటీన్ లలో ఈ ఉత్పత్తులను అందుబాటులో



## ప్రకృతి ప్రసాదించిన నవరత్నాలు

***భారత రైతాంగం తొమ్మిదిరకాల చిరుధాన్యాలను పండిస్తున్నది. అంటే నవరత్నాలుగా చెప్పుకోవచ్చు. వాటి గొప్పతనం గురించి ఒకసారి పరిశీలిద్దాం***



**1. కొర్రలు (ఫాక్స్‌టెయిల్):** వీటిలో ఫైబర్, విటమిన్‌లు పుష్కలంగా ఉంటాయి. స్థూలకాయం, కీళ్లనొప్పులు, పార్కిన్‌సన్స్, మూర్ఛ, గుండె సంబంధిత వ్యాధులను నివారించే గుణం వీటికి ఉంది.



**2. సామలు (లిటిల్ మిల్లెట్):** ఇందులోను విటమిన్‌లు, ఫైబర్, ప్రోటీన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. పీసీఓడీ, గర్భధారణ సమస్యలకు ఇదొక విరుగుడుగా ప్రసిద్ధి.



**3. అరికలు (కొడొ మిల్లెట్):** ఇది మధుమేహ వ్యాధి నివారణకు దోహదం చేస్తుంది. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రక్తహీనతను అరికడుతుంది.



**4. ఊదలు/ కొడిసామ (బేర్న్‌యార్డ్ మిల్లెట్):** ఇది గ్లుటీన్ రహితం కావడంతో కొలెస్ట్రాల్‌ను నిరోధించగలుగుతుంది. లివర్, మూత్రపిండాల సమస్యలు రాకుండా చేయగలదు. దీనితో ఇడ్లీ, ఉప్మా, దోసె తరహాలో వంటకాలు చేయవచ్చు.



**5.రాగిచోడి (ఫింగర్ మిల్లెట్):** ఇది ప్రధానంగా బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే రక్తహీనత రాకుండా నివారించగలదు. రాగి రొట్టె, రాగి జావలను ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సర్వసాధారణంగా తీసుకుంటున్నారు.



**6. సజ్జలు (పెర్ల్ మిల్లెట్):** శరీరంలోని విషాలను తొలగించి రోగ నిరోధక శక్తిని పెంచడం దీని ప్రత్యేకత. టైప్ 2 మధుమేహానికి, గాల్‌స్టోన్స్‌కు కూడా ఇది విరుగుడు. సజ్జరొట్టె, సజ్జ అంబలిని తెలుగు ప్రాంతాలలో విరివిగా తయారు చేస్తారు.



**7. అండు కొర్రలు (బ్రౌన్ టాప్ మిల్లెట్):** ఇందులోను విటమిన్‌లు, ఫైబర్ ఉంటాయి. థైరాయిడ్, కీళ్లనొప్పులు, స్థూలకాయం, రక్తపోటు రాకుండా నివారించ గలవు.




**8. వరిగ (ప్రోసో మిల్లెట్/కామన్ మిల్లెట్):** ఇందులో ఫొలిక్ యాసిడ్, విటమిన్లు ఉంటాయి. కార్టినాయిడ్స్, పాలిఫెనోల్స్ వంటి యాంటీ టాక్సిడాంట్లు ఇందులో ఉన్నాయి. అందుకే కొలెస్ట్రాల్‌ను అదుపు చేయడంలోను, రోగ నిరోధక శక్తికి తోడ్పడడంలోను దీనికి ప్రాధాన్యం ఉంది.



**9. జొన్నలు (గ్రేట్ మిల్లెట్/సొర్ఘమ్):** ఇది చెడు కొలెస్ట్రాల్‌ను నివారిస్తుంది. జుట్టు రాలడం తగ్గిస్తుంది. జొన్నరొట్టె, జొన్న అంబలి విరివిగా తీసుకుంటారు.

**చిరుధాన్యాలను ప్రకృతి ప్రసాదించిన అద్భుత ఆహార పదార్థాలుగా, సమున్నత ఆహారంగా చెబుతారు. ఇది నిజం.**



ఉంచాలి. మీడియా ఇందుకు తోడ్పడాలి. వీటిలోని పౌష్టిక విలువలను అందరి దృష్టికి తీసుకువెళ్లవలసి ఉంది. ఈ ఉత్పత్తులతో తయారు చేసే వంటకాలలో నూతన ఆవిష్కరణలను ఆశ్రయించవలసి ఉంది. వీటిని ఎగుమతి చేయడానికి ఏపీజీపీఏ వంటి సంస్థల సాయంతో ఈ వంటకాల బ్రాండ్ గురించి కృషి చేయాలి. ఇందుకు కార్యశాలలను నిర్వహించాలి. వీటి ఉత్పత్తిలో మన దేశానికి ఉన్న చరిత్ర, అవగాహనలను బట్టి మూడు చోట్ల అధునాత సౌకర్యాలతో పరిశోధన సంస్థలను ఏర్పాటు చేయాలి. పరిశోధనలను ముమ్మరం చేయాలి. రైతులకు అందించే విత్తనాలను తగిన విధంగా శుద్ధి చేసేందుకు గ్రామాలకు సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలి. చిరుధాన్యాల ఉత్పత్తులను మెరుగు పరచడంతో పాటు మార్కెటింగ్ వ్యవస్థలో




మంచి సమన్వయం ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. స్టార్ట్అప్‌లు, యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలి.

ఆజాదీ కా అమృతోత్సవం జరుగుతున్న కాలంలోనే, 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం సంతోషదాయకం.


అమృతోత్సవాలలో చిరుధాన్యాల వినియోగానికి ప్రాచుర్యం కల్పించే బృహత్తర ఆశయానికి చోటు కల్పించడం మరింత శుభప్రదం. ఇది రైతులకు, వినియోగదారులకు కూడా సంతోషాన్ని పంచగలదు. ప్రపంచ మానవాళికి ఆరోగ్యం ఒక క్లిష్ట సమస్యగా మారిపోతోందని అనుకుంటున్న కాలంలో భారతదేశం కేంద్రంగా చిరుధాన్యాల అభివృద్ధికి పథక రచన జరగడం మనమంతా గర్వించదగినది.

వ్యాసకర్త : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ
విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి

శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు
Applied Knowledge Leads to Growth
IIMC
Estd : 1973
INDIAN INSTITUTE OF
MANAGEMENT & COMMERCE
DEGREE & P.G.COLLEGE
(Accredited by NAAC with B++ Grade)
Sponsored by VASAVI FOUNDATION - AFFILIATED TO OSMANIA UNIVERSITY
COURSES Offered
B.Com (Hons.) - B.Com (Gen.) -
B.Com (Comp.Appl.) - B.Sc. (M.S.C.s)
B.B.A. M.Com.
Challa Prasanna
Hon.Secretary & Correspondent
Prof.Viswanadham
Chairman
Kura Raghu Veer
Principal
6-1-91, Adj. Telephone Bhavan, Khairatabad, Hyd - 500 004.
Ph: 23237902, 23231542, www.iimchyderabad.com, E-Mail: iimc1973@gmil.com



# జాతిలో ఆత్మవిశ్వాసమే డాక్టర్‌జీ జీవిత సందేశం



సంవత్సరాది నాడు రాబోయే సంవత్సరంలో పొందబోయే సుఖాలను ఊహించుకుని మనిషి ఆనందపడతాడు. మనసులో నవోత్సాహం పొంగుతూ ఉంటుంది. తన వయసు ఒక సంవత్సరం పెరిగిందన్న దురభిమానం కూడా ఉంటుంది. కాని మృత్యువు మరొక సంవత్సరం దగ్గరైందన్న ఆలోచన రాదు. నిజానికి ఈ విషయాన్నే దృష్టిలో ఉంచుకొని మిగిలి ఉన్న జీవితంలో చేసే కార్యాలకు మరింత శక్తిని, బుద్ధిని, వేగాన్ని జోడించడం అవసరం.

### ఆజీవన కార్యం

మన అంతఃకరణలలోని ఉదాత్త భావనలు అక్కడే ఉండిపోకూడదు. అవి కాస్తంత ఇతరులకూ అందాలి. సంఘకార్యాన్ని జీవితాంతమూ చేస్తూనే ఉంటామని మనం నిశ్చయం తీసుకున్నాం. ఫలానా సమయం వరకూ హిందూ రాష్ట్రాన్ని సేవిస్తానని, ఆపైన విశ్రాంతి తీసుకుంటానని ఏ స్వయం సేవకుడూ ఎప్పుడూ అనుకోడు.

### సంఘకార్యానికి దోహదం

ఈనాటి శుభసందర్భంలో మనం మన నిశ్చయాన్ని మళ్లీ ప్రకటించుకొని, ముందుకు సాగాలని సంకల్పిస్తున్నాం. సంఘకార్యం పట్టణాల జనాభాలో మూడు శాతానికి, గ్రామాల జనాభాలో ఒక శాతానికి విస్తరించడం అవసరమని కొన్ని సంవత్సరాల క్రితం పూజనీయ డాక్టర్ హెడ్గేవార్ చెప్పి ఉన్నారు. ఆ పరిమితిని అందుకునేందుకై మనం కృషిచేయాలి.

మరొకరకంగా కూడా ఈ శుభదినం మనకు మహత్వపూర్ణమైనది. సంఘం అనే భావనకు రూపాన్ని ఇచ్చిన ఆద్య సర్‌సంఘచాలక్ పూజనీయ డా॥ హెడ్గేవార్ జన్మించినది ఈనాడే. ఈ భూమిలో జన్మించిన అనేకమంది మహాత్ముల, అవతార పురుషుల జన్మదినాలను ఉత్సవాలుగా జరుపుకుంటున్నారు. అయితే ఆ సందర్భంగా ఆ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అనుగుణంగా జీవించే ఉద్దేశం ఎందరికి కలుగుతోంది?

పూజనీయ డాక్టర్‌జీ పుట్టిన రోజును జరుపుకుంటున్న మనం ఈ సందర్భంలో భావిస్తూన్న,



శిశిరం నుంచి వసంతానికి,
గతం నుంచి భవిష్యత్తుకు
తీసుకొని పోయే వేడుక ఉగాది.
కృషితో జీవితం ముందుకు సాగాలి,
ప్రతి యేడు మన రాతలు మారాలి,
దేశం అభివృద్ధి పథంవైపు పయనించాలని
లోకమంతా సుఖసంతోషాలు వికసించాలని
పంచాంగంతో మన జీవితాల్లో వెలుగులు నింపాలని
జరుపుకొనే నిండైన పండగ ఉగాది
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు...
ఎ.పి.జితేందర్‌రెడ్డి
పార్లమెంట్ మాజీ సభ్యులు,
జాతీయ కార్యవర్గ సభ్యులు, భాజపా, తెలంగాణ.

చెబుతూన్న విషయాలను అక్షరాలా ఆచరణలో పెట్టడం అవసరం. అడ్డంకులను పట్టించుకోకుండా ముందుకే సాగాలి. విశ్రాంతి గురించి ఆలోచించ కూడదు. సంఘకార్యాన్ని విస్తరించడానికి డాక్టర్‌జీ ఎన్ని కష్టాలను ఓర్చుకొన్నారో, తన నెత్తురు, చెమటను ఏకం చేసిన తీరును గుర్తు చేసుకోవాలి. ఏ మహా కార్యాన్ని ఆ మహాపురుషుడు బీజరూపం నుంచి మహావృక్షంగా పెంపొందజేశారో, దేని కొరకు ఆయన భగీరథ ప్రయత్నం సాగించారో, చివరకు ఆయన తనను తాను దేనిలో విలీనం చేసుకున్నారో ఆ మహాయజ్ఞంలో మనం పూర్తి స్థాయిలో పాలు పంచుకోవాలి.

ఇంట్లో కూర్చొని ఆలోచనలలో మునిగి పోయినంత మాత్రాన సంఘకార్యం నెరవేరిపోదు. మనం స్వయంగా పరిశ్రమించాలి. అవసరమై నప్పుడు వాళ్లే మనని పిలుస్తారని బాధ్యత ఇతరులపై వదిలివేసి ఊరుకోవడం వల్ల కూడా లాభం లేదు. సంఘకార్యంలో లీనమైపోయి, దానిని జీవన కార్యంగా స్వీకరిస్తేనే ఏమైనా ఉపయోగం.

## యావచ్ఛక్తినీ వినియోగించాలి

"పరాయివారు మనకు సహాయకారులు కాలేరు" అనేది సంఘకార్యంలో ఒకే మౌలిక సిద్ధాంతంగా చెబుతారు. పరాయివారి సహాయాన్ని అపేక్షించడం మనకు హితకరం కాదు. ప్రతి సమాజమూ తన అవసరాలను తనే తీర్చుకోవాలి. మన సమాజానికి స్వయంగా మనమే ఔన్నత్యాన్ని ఆర్జించుకోవాలి. దాని బలహీనతలను మనమే చక్కదిద్దుకోవాలి. స్వాభిమానం గలవాడు పరుల సహాయాన్ని యాచించి వైభవాన్ని పొందడం కన్నా ఎండురొట్టెలు తింటూ తన బ్రతుకు తాను బ్రతకడమే మంచిదని భావిస్తాడు. మన పూజనీయ డాక్టర్‌జీ ఈ భావాన్ని శక్తిమంతమైన స్వరంతో సమాజం ముందుంచాడు. మనం అదే విషయాన్ని సమాజానికి మళ్లీ మళ్లీ చెబుతూ వచ్చాం. సమాజపు ఔన్నత్యానికి సంఘటన ఏకైక మార్గమని చరిత్ర చెబుతూంది. ఈ విషయంలో ఏ సందేహమూ పెట్టుకోకుండా ముందుకు సాగడంలోనే పురుషార్థం ఉంది.



మనకు ఈనాటి వికృత పరిస్థితి అర్థం కాకపోలేదు. కాని మన మార్గం నిశ్చితమైపోయింది. ఆ మార్గంలో నడవడం మనకు అభ్యాసమైంది కూడా. మనం ఇతర విషయాలన్నిటినీ పక్కనపెట్టి సంపూర్ణశక్తిని సంఘకార్యంలో వినియోగించాలి. ఎంత కష్టమైనా సంఘకార్యాన్ని తప్పనిసరిగా ముందుకు తీసుకుపోవాలి.

దేహం అశాశ్వతమైనది. దైహిక సుఖాలకై ఆశించడం నిరర్థకం. లోభివాని వలె శరీరాన్ని సంరక్షించుకోవడం వల్ల ఏ ప్రయోజనమూ లేదు. ముందుముందు ఎప్పుడో ఉపయోగపడుతుందన్న ఆశతో లోభి ధనాన్ని పోగుచేస్తాడు. కాని చివరకు ఆ సంపదను వదిలిపెట్టి చనిపోతాడు. దానిని తాను స్వయంగా ఉపయోగించుకోలేడు. అటువంటిది ఎందుకొచ్చిన జీవితం?

కోరుకున్నప్పటికీ ఈ ప్రపంచంలో ఎవ్వరూ చిరంజీవులు కాలేరు. కనుక సత్కార్యాలలో వినియోగం కావడమే ఈ శరీరానికి సార్థకత. 'చితిపైన కాలిపోవడంలో లేదు శరీర పరమార్థం. సమాజ హితకరమైన పనులు చేస్తూ క్రమక్రమంగా తనను తాను జ్వలింపచేసుకోవడంలో ఉంది'. ఒక ఇంగ్లీషు కవి ఈ విధంగా అన్నాడు.

చెట్టు వలె ఆకారంలో పెద్దగా పెరగడం వల్లనో, లేక మూడు వందల సంవత్సరాలు బ్రతికి చివరకు ఎండిపోయి, ఆకులు రాలి, నల్లబడి, ఒక దుంగవలె పడిపోయే ఓక్ వృక్షం వలె జీవించి ఉండడం వల్లనో మనిషికి శ్రేష్ఠత్వం రాదు. మే నెలలో ఒక్కరోజు మాత్రమే విరిసి, ఆ రాత్రే రాలిపోయే లిల్లీ పువ్వు అంతకన్నా చక్కగా ఉంటుంది. ఆ మొక్క జీవితం, ఆ పువ్వు జీవితం ఉజ్జ్వలమైనవి. సరైన అందాలు చిన్న పరిమాణాలలోనే కనిపిస్తాయి. చిన్న ప్రమాణాల లోనే జీవితం పరిపూర్ణత గలదై ఉండవచ్చు.

ఈ విధమైనదే డాక్టర్జీ జీవితం మన ముందుంది.



గురూజీ

అదే మనకు ఆదర్శం. శరీరాన్ని, ధనాన్ని లెక్కచేయ కుండా మన పూజనీయ డాక్టర్‌జీ జీవితాన్ని అనుసరించి జీవిస్తామని ఈనాడు సంకల్పించు కొందాం.

## సంకటకాలంలో పరీక్ష

సంఘంపై నిషేధం విధించిన తర్వాత రెండు సంవత్సరాలు ఉగాది ఉత్సవాన్ని చెరసాలలోనే జరుపుకోవలసి వచ్చింది. మనవారు చాలామంది దైనందిన కార్యాల నుంచి విరామం పొంది, సుఖంగా జైలులోనే కూర్చోవలసి వచ్చింది. అయితే మంచి రోజులైనా, చెడ్డరోజులైనా వస్తూ పోతూనే ఉంటాయి. తాను గడచిపోయి సూర్యోదయాన్ని తీసుకురాని రాత్రి లేనేలేదు. అదే విధంగా ఆ రోజులూ గడిచాయి. కష్టాలతో సహవాసం ఏర్పడింది. ఆ కష్టాలు కొన్ని పాఠాలను నేర్పి వెళ్లాయి. ఈ పాఠాలు మన దృష్టితో చూస్తే చాలా ప్రాముఖ్యం గలవి. సంఘ స్వయంసేవ కుడు నలుదెసలా జరుగుతున్న సంఘటనలను గమనించి తర్కించుకుంటాడు. తద్వారా మన కార్యప్రణాళిక ఎంత ఉత్కృష్టమైనదో, ఎంత ఉపయోగకరమైనదో, అందులో ఏమేమి లోపాలు ఉన్నాయో పరీక్షించుకుంటాడు.

గడచిన రెండు సంవత్సరాలలో మనదేశంలో జరిగిన వేరువేరు సంఘటనలను పరిశీలిస్తే



మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది మరియు శ్రీరామనవమి
శుభాకాంక్షలు
A. NARASIMHA REDDY
Chairman, Telangana BJP State Law & Legal Affairs Committee,
Chairman Bar Council of Telangana



అతిప్రాచీనమైన మన హిందూ రాష్ట్రం తన ప్రాచీన పరం పరను నేటివరకు అఖండంగా కొనసాగిస్తూ చిరంజీవియై నిలచి ఉందని చెప్పక తప్పదు. అయితే ఇప్పుడు ఈ సమాజంలో కొన్ని విచిత్రమైన సిద్ధాంతాలు, భావాలు చోటు చేసుకున్నాయి. పరంపరాగతమైన సాంస్కృతిక ధారను తిరిగి వేగవంతం, చైతన్యవంతం చేయకపోతే ఈ దేశం ఉన్నతిని పొందే దారి కనిపించదు. సమాజంలో ప్రవేశించిన దోషాలను ఎంచితే చాలాపెద్ద జాబితా తయారవుతుంది. ఔన్నత్యాన్ని సాధించాలంటే మన సమాజంలో ప్రవేశించిన దోషాలను ప్రయత్నపూర్వకంగా దూరం చెయ్యడం తప్పనిసరి.

**ఆత్మవిశ్వాసం ఉండాలి**

ఒక పెంపుడు కుక్క ఉంది. దాని అవసరాలు, సరదాలు అన్నీ చక్కగా తీరుతున్నాయి. ఆ కుక్క నిండు జీవితాన్ని చూసిన ఒక తోడేలుకు తనకు కూడా అటువంటి జీవితం లభిస్తే బాగుండునని పించింది. అదే విషయం ఆ పెంపుడు కుక్కతో చెప్పింది. ఆ కుక్క తన యజమాని అప్పుడప్పుడు తనను గొలుసుతో కట్టేసి ఉంచుతాడని చెప్పింది. అది వినగానే తోడేలు మనసు మారిపోయింది. "అడవిలో స్వేచ్ఛగా తిరుగుతాను. తినడానికి ఏమీ దొరక్కపోతే అక్కడే చచ్చిపోతాను గాని, నా మెడలో పట్టీ తగిలించుకునేందుకు మాత్రం ఒప్పుకోను" అని చెప్పి అడవికి తిరిగి వెళ్లిపోయింది. ఇప్పుడు కోరికల నుంచి (Freedom from wants) విముక్తి కోసం గొంతుచించుకుంటూన్న వాళ్లకి ఆ తోడేలు పాటి బుద్ధి సంపద కూడా లేదనిపిస్తుంది. రాష్ట్రీయ శీలం ఔన్నత్యానికి ఇటువంటి ప్రబలమైన మనస్తత్వం అవసరం. జీవితమే నశించి పోయినా సరే; మన సమస్త శక్తిని, బుద్ధిని, ప్రతిష్ఠను, సంపదను రాష్ట్ర స్వాతంత్ర్య రక్షణకు, రాష్ట్రం ఔన్నత్యం కోసం బలి ఇద్దామన్న స్థిర సంకల్పం ఉండాలి. ఈ బలీయమైన ప్రవృత్తిని ఒక చెరగని సంస్కారంగా ప్రతి ఒక్క హృదయం లోను ముద్రవేసి ఆ హృదయాలన్నిటినీ సంఘటనా సూత్రంతో కలిపి కట్టినట్లైతే ఒక దేశవ్యాప్తమైన శక్తి నిర్మాణమౌతుంది.



సమాజానికి సంఘకార్యాన్ని అర్థం చేసుకోవడం సాధ్యం కాదని కొందర నుకుంటారు. కాని మన సంఘకార్యాన్ని అర్థం చేసుకొనే యోగ్యత సమాజంలో లేనట్లయితే ఈ పని ముందుకు సాగదు; దీనికి లోకంలో మన్నన లభించదు. ఒక్క వ్యక్తి ద్వారా ప్రారంభమైన సంఘకార్యం ఇపుడు సర్వత్రా వ్యాపించిన విషయాన్ని మనం స్పష్టంగా చూస్తున్నాం.

మన చుట్టూ రకరకాల సిద్ధాంతాలు కోలాహలం చేస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా ఉంది– చిన్నచిన్న ముఠాలు చురుకుగా పనిచేస్తున్నాయి. ఇవన్నీ కలిసి చాలా పెద్ద హడావిడి కనిపిస్తోంది. ఇందువల్ల మనం మన పద్ధతిలో పని చేయడం ఇక సాధ్యం కాదేమోనన్న అభిప్రాయం కూడా కలగవచ్చు. కాని ఆ అభిప్రాయం సరియైనది కాదు. చుట్టూ ఎంత కోలాహలం ఉన్నా, సఫలత మాత్రం కేవలం మనకే లభిస్తుంది. ఆత్మవిశ్వాసం ఉండాలి, అంతే. ఆత్మవిశ్వాసం కారణంగానే ఇప్పటివరకూ పనిచేయగలిగాం. ఆ పని ఫలించదని చెప్పడం తప్పు.

**ఆత్మవిశ్వాసభరితమైన మాటల ప్రభావం**

ఒక బైఠక్‌లో చదువుకున్నవారు, సుశిక్షితులు కూర్చొని ఉన్నారు. సాధారణంగా బైఠక్‌లలో జరిగే విధంగానే సంఘం మౌలిక భావాలను ప్రస్తావించడం జరిగింది. "హిందుస్థాన్ హిందువులది. ఈదేశపు బాధ్యత అన్ని విధాలా హిందువులదే" అనేసరికి అక్కడ కొందరికి కష్టంగా తోచింది. తమను హిందువులు అనేసరికి వారికి మరణవేదన వంటి వేదన కలిగింది. మన సమాజంలో ఇతర సుగుణాలు ఏమైనా ఉన్నా లేకపోయినా వాదించే శక్తి మాత్రం కావలసినంత ఉంది. వితండవాద ధోరణిలో వారు ఆ బైఠక్‌లో రకరకాల సందేహాలు వ్యక్తం చేశారు. సాధ్యమైనంత వరకు వాళ్ల ప్రశ్నలకు శాంతంగా సమాధానాలు చెప్పారు. చాలామందికి ఎదుటివారు చెప్పేదాన్ని కాదనడంలోనే సమాధానం దొరుకుతుంది. బుద్ధిపరమైన కసరత్తులో వాళ్లు నిపుణులై ఉంటారు. ఒకాయన ఆవేశంగా "హిందుస్థాన్ హిందువులది అని ఎవరంటారు?'' అని ప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు డాక్టర్‌జీ ఆత్మవిశ్వాసంతో "నేను, కేశవ బలిరామ్ హెడ్గేవార్‌ను చెబుతున్నాను. హిందూస్థాన్ హిందువులదే" అన్నారు. ఆయన దృఢమైన స్వరంతో అలా చెప్పగానే ప్రశ్నవేసిన వ్యక్తి నిశ్శబ్దం వహించాడు. వితండవాదం అంతటితో సమాప్తమైంది.

10, 15 సంవత్సరాలకు పూర్వం ఆ ప్రతికూల పరిస్థితులలో సంఘకార్యం వృద్ధి కావడానికి పనికివచ్చిన ఆత్మవిశ్వాసం ఈనాడు పనికిరాదా? ఏ పనులైనా ఆత్మవిశ్వాస బలం వల్లనే నెరవేరుతాయి. అది లేనిదే పనులు జరగవు. ప్రజలు ఈరోజు మనమాట మన్నించకపోతే అందుకు కోపగించనక్కర లేదు, బాధపడనక్కర లేదు. కాని అహర్నిశలూ శ్రమించి వారు సత్యాన్ని గుర్తించి అంగీకరించేలా చేయగలమన్న ఆత్మవిశ్వాసం మనకి ఉంటేనే కార్యం నెరవేరుతుంది.

**ఆత్మ సమర్పణ వల్ల సఫలత**

చాలామందికి పని పూర్తికావాలన్న తొందర ఉంటుంది. 'మనచుట్టూ ఇంత హింసాకాండ జరుగుతోంది కదా, మనం దక్ష–ఆరమ చేస్తూ కూర్చుంటే ఏమి లాభం' అని వాళ్లకు అనిపిస్తుంది. ఈ పద్ధతిలో పని చెయ్యడంలో వాళ్లకు నీరసం, విసుగు కలుగుతాయి. డాక్టర్‌జీ ఈ కార్యం కోసం తన యావజ్జీవితాన్ని వెచ్చించారు. అహోరాత్రాలు దీన్నిగురించే ఆలోచించారు. ఎటువంటి శ్రమకు ఆయన వెనుదీయలేదు. తన హృదయంలో ఒక అగ్నిపర్వతాన్ని ధరించి పని సాగించారు. ఏనాడూ తన ఆత్మవిశ్వాసాన్ని సడలనివ్వలేదు. అదే ప్రగాఢమైన ఆత్మవిశ్వాసంతో మనం ఆత్మసమర్పణ పూర్వకంగా పనిచేస్తే సాఫల్యం లభించి తీరుతుంది. అంతా బాగానే ఉంది; ఆత్మవిశ్వాసంతో పనిచేసే వారే తక్కువ సంఖ్యలో ఉన్నారు. దీనిని అర్థం చేసుకొని ఏకసూత్ర బద్ధులు, ఏకాత్మభావ యుక్తులు, అనుశాసనపరులు అయిన లక్షలాది వ్యక్తులను పోగుచెయ్యాలి. అందరి హృదయాలలోను ఏకత్వాన్ని స్థాపించి సమష్టిరూపంలో హృదయనిర్మాణం చెయ్యాలి. అందులోనే అన్ని సందేహాలకు సమాధానం లభిస్తుంది.

**'శ్రీగురూజీ సమగ్ర గ్రంథావళి దిశానిర్దేశనము' నుండి**



శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు..
NEHA JEWELLERS
916 Hall marked Gold & Certified Daimond Jewellery
D.NAGASEKHAR
9848982127
# 1-8-702/35, Windsor Plaza,
Veg-Market, Nallakunta, Hyderabad - 44
Phone : 8330942127
email : sekhardn@yahoo.com

# భారతీయానం

జంబూద్వీపే.. భరతవర్షే.. భరతఖండే... ఇవి సంకల్పంలో వినిపించే మాటలు. వీటికి చారిత్రక ఆధారాలు ఉన్నాయా? తవ్వకాలు జరుపుతున్న కొద్దీ, ఆధారాలు బయటపడుతున్న కొద్దీ, సత్యనిష్ఠతో పరిశోధనలు జరుగుతున్న కొద్దీ ఈ పదాల వెనుక ఉన్న చారిత్రకత ఎంతో బయటపడుతూనే ఉంది. నిజంగానే దేశంలో ఎక్కడ రాతి ఫలకాలు, రాగి రేకులు దొరికినా అవి చాలా చరిత్రను చెబుతాయి. లోతుకు వెళ్లాలే గానీ, ఎన్నో వాస్తవాలను ఈ తరాల ముందు ఆవిష్కరిస్తాయి. ఇప్పుడు ఘంటసాలలో బయటపడిన ఒక శిలాశాసనం కూడా అదే చేసింది. కృష్ణా జిల్లా ఘంటసాలలో భారత పురావస్తు శాఖ వారికి దొరికిన ఒక శిలాశాసనంలో 'భారతీయానం' అన్న అక్షరాలు దర్శనమిచ్చాయి. ఇది ఒక ప్రాంతాన్ని తెలియచెప్పే మాట. అదే భారత్. ఇది 'భారతీయానం' అన్న పదం కనిపించిన తొలి శాసనమని చెబుతున్నారు. ఈ శాసనాన్ని ఒక ఛత్రం మీద ఇలా చెక్కారు – 'భారతీయానం నగిలా సెతిసా పుటాసా నిగోఖథా సెతిసా పుటాసా భారత సెతిసా'. బ్రాహ్మి లక్షణాలు ఉన్న ప్రాకృతంలో ఆ అక్షరాలు రాసి ఉన్నాయి. ఇది క్రీస్తుశకం ఒకటో శతాబ్దం నాటిదని అంచనా. ఇందులో కనిపిస్తున్న ప్రాకృతం లక్షణాలు కూడా అప్పటివే. ఇది ఒక ఛత్రాన్ని లేదా గొడుగును దానం చేసిన సంగతిని నమోదు చేసిందని భారత పురావస్తు శాఖ సంచాలకులు (ఎపిగ్రఫి) కె. మునిరత్నం రెడ్డి చెప్పారు. నిగోఖథ కుమారుడు, నగీలా మనుమడు భరత ఈ దానం చేశాడు. ఈయన భారతీయ (భారతదేశం)లో వర్తక వర్గానికి చెందినవాడు. అమరావతి ప్రాంతంలోని ఘంటసాల గ్రామానికి చెందిన ఒక బౌద్ధ భిక్షువుకు ఆయన ఈ ఛత్రాన్ని దానం చేసి ఉండవచ్చునని భావిస్తున్నారు. అమరావతి ప్రాంతం లేదా ఘంటసాల పురాతన కాలంలో బౌద్ధానికి ఆలవాలంగా ఉండేది. అలాగే పెద్ద వాణిజ్య కేంద్రంగా కూడా ఘంటసాల పరిఢవిల్లింది.



ఒక వర్గం లేదా ఒక జాతిని భారతీయానం అంటూ సంబోధించడం కనిపిస్తుంది కాబట్టి ఈ శాసనానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉందని పురావస్తు పరిశోధకులు చెబుతున్నారు. భరత అనే వ్యక్తి ఇచ్చిన దానం గురించి చెప్పే ఈ శాసనం వల్ల దాత ఎక్కడివాడు అన్నది తెలియచేస్తుంది. నిజానికి మూడో శతాబ్దంలో దొరికిన ఒక శాసనంలో కూడా భారతదేశాన్ని 'జంబుద్వీప్'గా పేర్కొనడం కనిపిస్తుంది. కానీ ఈ శాసనం వల్ల ఇప్పుడు భారతీయానం అనే పేరు తొలి శతాబ్దంలోనే ఉందని రుజువవుతున్నది. భారత భూమిని ఆ పేరుతో అప్పుడు కూడా పిలిచారని వెల్లడిస్తున్నది. ఈ శిలాశాసనాన్ని ఘంటసాలలో ఉన్న పురావస్తు ప్రదర్శనశాలలో భద్రపరిచారు. ఆనం అంటే సాహిత్య పరిభాషలో ఒక ప్రాంతాన్ని సూచించే పదమే. కాబట్టి ఇది ఒక వర్గాన్ని సూచిస్తున్నదని భావించడం సాధ్యం కాదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అవనిగడ్డగా పిలుస్తున్న ప్రాంతం అసలు పేరు యవనగడ్డ అని (రోమన్లు నివసించిన ప్రాంతం), కానీ ఇక్కడ ఆనం అంటే భారతీయులు స్వాధీనం చేసుకున్న ప్రదేశమని చెప్పాలని కూడా చరిత్రకారులు చెబుతున్నారు. ఇది ఘంటసాలకు నలభయ్ కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అంటే దాత పేరు, ఆయన వర్గం ఈ శాసనంలో ప్రస్తావనకు వచ్చినప్పటికి ఇది ఆ వర్గాన్ని కాకుండా ఒక ప్రాంతాన్ని ప్రతిబింబించే పేరుగానే స్వీకరించాలని అర్థమవుతుంది. ఈ విషయం మీద ఇంకా పరిశోధన జరగవలసి ఉంది. ★



మూడో శతాబ్దంలో దొరికిన ఒక శాసనంలో కూడా భారతదేశాన్ని 'జంబూద్వీప్'గా పేర్కొనడం కనిపిస్తుంది. కానీ ఈ శాసనం వల్ల ఇప్పుడు భారతీయానం అనే పేరు తొలి శతాబ్దంలోనే ఉందని రుజువవుతున్నది. భారత భూమిని ఆ పేరుతో అప్పుడు కూడా పిలిచారని వెల్లడిస్తున్నది. ఈ శిలాశాసనాన్ని ఘంటసాలలో ఉన్న పురావస్తు ప్రదర్శనశాలలో భద్రపరిచారు.



# స్వర్ణ కాకతీయం

చరిత్ర పరిశోధనలో నాణేల పాత్ర కీలకమైనది. అలా అని నాణేలు అవి ముద్రితమైన కాలాన్నీ, ముద్రించిన వంశాల ఘనతనీ చాటి చెప్పవు. అలాంటి వాటిలో కాకతీయుల నాణేలు కూడా ఉన్నాయి. కానీ కాకతీయుల చరిత్ర దక్కను చరిత్రలోనే కాదు, భారతదేశ చరిత్రలోనే స్వర్ణయుగం వంటిదంటారు. ఈ కాలానికి చెందిన నాణేలను గుర్తించినవారిలో డాక్టర్ దేమె రాజారెడ్డి ఒకరు. ఆయన అద్భుత గ్రంథమే 'కాకతీయ కాయిన్స్' (ఆంగ్లం). సాహిత్యాధారాలు, శిలాశాసనాల ఆధారాలతో పాటు నాణేలను ఆధారాలుగా స్వీకరించడానికి పరిశోధకులకు కొంత సమయం పట్టింది. బయ్యారం చెరువు శాసనం గణపతిదేవుని కంటే ముందు ఉన్న 11 మంది కాకతీయ వంశీకుల గురించి వెల్లడించాయి. 1965లోనే దీనిని కనుగొన్నారు. క్రీస్తుశకం 956 ప్రాంతం నుంచి 1323 వరకు చరిత్రలో ఈ వంశీకుల వైభవం కనిపిస్తుంది.




కాకతీయుల నాణేలను చిరకాలం పరిశోధకులు గుర్తించలేకపోవడానికి కారణం– పాలకులు తమ పేర్లనే కాదు, తమ వంశం గురించి కూడా నాణేల మీద ముద్రించలేదు. వీరు తమ నాణేల మీద పేర్లు ప్రస్తావించకుండా గజకేసరి గుర్తును ముద్రించారు. అంటే ఏనుగు కుంభస్థలం మీద ఉన్న సింహం అని అర్థం. అరి గజకేసరి, రాయ గజకేసరి, దయ గజకేసరి అన్న మూడు బిరుదులను ఈ వంశీకులు పెట్టుకున్నారు. వీరి నాణేలను గుర్తించడంలో జరిగిన జాప్యానికి ఈ వంశీకుల చిహ్నం కూడా కారణమే. వీరు వరాహాన్ని తమ చిహ్నంగా ఎంచుకున్నారు. కానీ ఇదే చిహ్నాన్ని చాళుక్యులు, వడయార్లు కూడా కలిగి ఉండేవారు. దీనితో ఒక సందిగ్ధ పరిస్థితిలో పరిశోధన చిక్కుకుంది.

ఈ కాఫీ టేబుల్ పుస్తకంలో 18 అధ్యాయాలు ఉన్నాయి. 13 అధ్యాయాలు కీలకమైనవి. కాకతీయ వంశీకులు, ఇంతకు పూర్వం ఈ అంశం మీద వచ్చిన పుస్తకాలు, రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాలలో ఉన్న కాకతీయుల నాణేల గుట్టలు, బంగారు, వెండి నాణేల విశ్లేషణ, కాకతీయుల రాజ్యంలోని ఇతర పాలకులు ముద్రించిన నాణేలు వంటి అంశాలను ఆ అధ్యాయాలలో డాక్టర్ రాజారెడ్డి విశదీకరించారు. పాలకుల సొంత పేర్లతో నాణేలు ముద్రించకపోవడం కాకతీయ యుగపు ప్రత్యేకత. వీటి గురించి శోధించడమే కాదు, ఆ వంశీకుల సమకాలికులైన కొందరు పాలకుల నాణేల గురించి, ఈ నాణేలలో ఉన్న వైవిధ్యం గురించి ఇందులో చదువుతాం. ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలోను, గుంటూరు వంటి ఆంధ్ర ప్రాంతంలోను కాకతీయులు నాణేలు బయటపడ్డాయి. 1997లో కూడా ఖమ్మం దగ్గరి కమ్మరిగూడెంలో 39 కాకతీయుల బంగారు నాణేలు బయటపడ్డాయి. కానీ కచ్చితంగా కాకతీయులు విడుదల చేసినది అని చెప్పడానికి వీలైన రాగి నాణెం ఇంతవరకు లభ్యం కాలేదు. ఈ పుస్తకంలో కల్యాణి చాళుక్యులు విడుదల చేసిన నాణేల వివరణ కూడా ఉంది. కాకతీయ వంశీకులు విడుదల చేసిన 121 నాణేల విశ్లేషణ చదవడం మంచి అనుభవం. అలాగే 18 వెండి నాణేల గురించి పరిచయం చేశారు. ప్రధానంగా బంగారు నాణేలపైనే దృష్టి కేంద్రీకరించారు. ఇంత శ్రద్ధగా, ఆకర్షణీయంగా ఈ పుస్తకాన్ని ముద్రించిన కాకతీయ హెరిటేజ్ ట్రస్టును అభినందించాలి.

**వివరాలకు:**
kakatiyaheritagetrust09@gmail.com
**వెల:** రూ.1000/-, **పే.:** 86

వీరు తమ నాణేల మీద పేర్లు ప్రస్తావించకుండా గజకేసరి గుర్తును ముద్రించారు. అంటే ఏనుగు కుంభస్థలం మీద ఉన్న సింహం అని అర్థం. అరి గజకేసరి, రాయ గజకేసరి, దయ గజకేసరి అన్న మూడు బిరుదులను ఈ వంశీకులు పెట్టుకున్నారు. వీరి నాణేలను గుర్తించడంలో జరిగిన జాప్యానికి ఈ వంశీకుల చిహ్నం కూడా కారణమే. వీరు వరాహాన్ని తమ చిహ్నంగా ఎంచుకున్నారు.



# వరాహమిహిర 13



"ఓటమిని ఎవరూ ఇష్టపడరు. కానీ యుద్ధంలో గెలుపు కోసం కుటిల మార్గాన్ని అనుసరించడం వాంఛనీయం కాదు. జరిగినదేదో జరిగిపోయింది. విజేతకు మీ కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించగలమని యుద్ధభూమిలో బహిరంగంగా ప్రకటించారు. ఏం చెయ్యాలని అనుకుంటున్నారు?"

"ప్రభూ! మీ ఆజ్ఞకు బద్ధుడను కాగలను."

"ఇది నేను ఆజ్ఞాపించవలసిన విషయం కాదు. ధర్మ శాస్త్రవేత్తలు నిర్ణయించవలసిన సంగతి."

"మహారాజా, మీరు సూచించినట్లే పండిత సభను ఏర్పాటు చేయగలను"

పండిత సభలో వాదోపవాదాలయిన తర్వాత యుద్ధ విజేత ఒక స్త్రీ కాబట్టి ఆమె భర్తయే కళింగ సేనను వివాహం చేసుకోవాలని నిర్ణయించారు. తన ధర్మపత్ని అంగీకారంతో విక్రమాదిత్యుడు కళింగ సేనను పరిణయమాడాడు.

నూతన వధువుతో, తన పట్టమహిషితో పురుషోత్తముడైన జగన్నాథస్వామిని దర్శించుకున్న తర్వాత విక్రమాదిత్యుడు సేనను దక్షిణ దిక్కుగా నడిపించాడు.

* * *

వరాహ మిహిరుని గ్రంథ రచన సాగిపోతున్నది. బృహజ్జాతకమనే పేరుతో హోరాశాస్త్రాన్ని ఆరంభించాడు.

***ఆదిత్య దాసతనయః తద వాప్తి బోధః***
***కాపిత్థకే సవితృలబ్ధ వరప్రసాదః***
***ఆవంతికో మునిమతాన్యవ లోక్య సమ్యక్***
***హోరాం వరాహ మిహిరో రుచిరాం చకార***

అని గ్రంథాంత శ్లోకాన్ని మొదటగానే రచించాడు. పితరుల కృపా, భగవంతుని దయా ఉంటే ఏ ప్రయత్నమైనా పూర్తి కాగలదని అతని నమ్మకం.

'ఆదిత్యదాసు కుమారుడూ, ఆయన వద్ద చదువుకున్నవాడూ, కాపిత్థక క్షేత్రంలో సూర్యదేవుని అనుగ్రహం పొందినవాడూ, ఉజ్జయినీవాసీ అయిన వరాహ మిహిరుడు అనేకమంది రుషుల మార్గాలను పరిశీలించి హోరాశాస్త్ర రచనను చేశాడు' అనే అర్థమున్న శ్లోకం రాసి, జనకులకు చూపించాడు.

ఆదిత్యదాసు ఆనందంతో, 'కుమారా! నీ వంటి పుత్రుని కన్నందుకు నా జన్మ సార్థకమైనది. గురుకులంలో కొలది మందికి విద్య నేర్పడం కన్నా గ్రంథ రచనల ద్వారా అనేకులకు జ్ఞానార్జన చేసే అవకాశం కల్గిస్తున్నావు. నీ ప్రయత్నాలు సర్వదా, సర్వథా సఫలీకృతముగు గాక' ఆశీర్వదించాడు.

'పితృదేవుల కృపాకటాక్షములే నాకు శ్రీరామరక్ష' అని మిహిరుడన్నాడు.

* * *

ఆనాటి రాత్రి 'సిద్ధాంతాలను రాయడం ఆపివేసి హోరాశాస్త్రం ప్రారంభించినారేమి?' అని భర్తను ప్రశ్నించినది, ఖనా.

"సూర్య సిద్ధాంతం, వశిష్ఠ సిద్ధాంతం, పైతామహ సిద్ధాంతం పూర్తయినాయి. యవన సిద్ధాంతం గురించి రాయనిదే గ్రంథము సంపూర్ణం కాదు. మీ తండ్రిగారి ఇంట నివసించి, యువన గురువుల వద్ద కొంత విద్య అభ్యసించాను. సంపూర్ణంగా నేర్చుకొనడానికి అలెక్సాండ్రియా వెళ్లాలని గురువర్యులు సూచించారు. ఆ నగరమెక్కడ ఉన్నదో... ఆకాశ




వీధి తెలిసినంతగా భూమార్గాలు తెలియవు. అందుకే హోరాశాస్త్ర రచన ప్రారంభించాను".

"లేఖకులలో ఒకరిగా ఉండవలెనని నా కోరిక... మీరు అనుమతిస్తేనే ...!

"వేరొక గ్రంథం కూడా ప్రారంభించబోతున్నాను. నీవు లేఖరిగా ఉండవచ్చును".


"ఒకేమారు రెండు పుస్తకాలా?"

"రాయకూడదా?"

"తప్పక రాయవచ్చును".

వరహ మిహిరుడు ప్రారంభించే సంకేత మివ్వగానే ఖనా భూర్జ పత్రాలనూ, లేఖన సాధనములనూ తీసికొని దీపానికి దగ్గరగా కూర్చున్నది. శృంగార రస ప్రధానమైన కావ్యం చెప్పడం మొదలుపెట్టాడు మిహిరుడు. ఖనా ఆశ్చర్యానందాలలో మునిగిపోయి, లేఖనం ఆపివేసింది. తన భర్త చక్కటి కవిత్వమల్లగలరని ఆమెకు తెలుసు. శాస్త్ర గ్రంథాలను సైతం రమణీయంగా, పాఠక మనోరంజకంగా రచిస్తున్న సంగతి ఆమెకు విదితమే. కానీ ఇప్పుడు రస శిఖరాలను అధిరోహింపచేస్తున్నారే.

"ఖనా" భార్య లిఖించడం లేదని గమనించిన మిహిరుడామెను పిలిచాడు. ఖనా మారు పలుకలేదు. మిహిరుడామె వద్దకు వచ్చి, తల నిమిరి, దగ్గరగా తీసుకున్నాడు. "ఏ పుణ్యఫలమో! మీరు నాకు గురువుగా, భర్తగా లభించారు" ఖనా అన్నది.




* * *

అలెక్సాండర్ శిలా విగ్రహాన్ని చూసిన నాటి నుంచీ జూలియస్ సీజర్ మనసులో ఆలోచనలు పరిపరి విధాలుగా పోసాగాయి. ముప్పది మూడేండ్లు నిండకముందే అలెక్సాండర్ ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్నాడు. విశ్వవిజేతగా పేరు గాంచాడు. జీవించి ఉండి ఉంటే ఇంకెన్ని విజయాలను సాధించేవాడో! తనకిప్పుడు ముప్పది రెండేళ్లు. ఇంతవరకూ తాను సాధించినదేమిటి? ఒక చిన్న ప్రాంతం మీద అధికారమా? అలెక్సాండరుకున్న అదృష్టం తనకు లేని మాట నిజమే. అతడు మాసిడోనియా రాజకుమారుడు. వంశ పరంపరగా అతనికి రాజ్యాధికారం లభించినది. రోమ్‌లో రాజరికం లేదు. ఎన్నిక ద్వారానే తాను అధికారం సంపాదించుకోవాలి. సైన్యాధికారం చేజిక్కించుకోవాలి. ఆపైన భూప్రపంచమంతటినీ జయించి, సర్వశాసకునిగా, నియంతగా పరిపాలన చేపట్టాలి. హిస్పానియాలోనే ఉండిపోతే రోమ్ నగరంలో ఎన్నికలలో పోటీ పడి అధికారం చేపట్టడం సాధ్యం కాదు.

ఈ ఆలోచన కలగగానే సీజర్ రోమ్‌కు తిరిగి వచ్చాడు. చిన్నతనంలో తనను అనేక కష్టాలకు గురిచేసిన సులా దౌహిత్రి పాంపేయాను వివాహం చేసుకున్నాడు. ఈ విషయమందరినీ ఆశ్చర్యపరచినా సీజర్ లక్ష్యపెట్టలేదు. మనసులో ఒక్కటే ఆలోచన. ఎన్నికలలో గెలవాలి. గెలుపుకై ధనం వ్యయపరచాలి. ధనమెలా సమకూర్చుకోవాలి? అప్పు చేయడమొక్కటే మార్గంగా కనిపించింది. దొరికిన ప్రతిచోటా రుణం సంగ్రహించి, గెలుపుకై పోరాడాడు.

తనకన్నా బలమైన ప్రత్యర్థులపై సీజర్ విజయం సాధించాడు కానీ ఆ ఆనందమెక్కువ కాలం నిలవలేదు. ఏడాదికే పదవీ కాలం ముగిసిపోయింది. హిస్పానియాకు మళ్లీ వెళ్లవలసి వచ్చింది.

ఎన్నికలలో విజయానికై చేసిన అప్పు మిగిలింది. రుణమిచ్చిన వారు వత్తిడి తేసాగారు. రోమ్ నగరంలో అత్యంత ధనవంతుడైన క్రానస్‌ను ఆశ్రయించి, రాజకీయరంగంలో అతని వైపున ఉంటానని మాట ఇచ్చి, రుణదాతల నుంచి విముక్తి పొంది, హిస్పానియాకు





పాలంకి సత్య

తిరిగి వెళ్లిపోయాడు. క్రాసస్‌కు ప్రత్యర్థి అయిన పాంపేకు సీజర్ ప్రవర్తన కోపాన్ని తెప్పించింది. ఎన్నికలలో గెలవడమనుకున్నంత సులభమూ, సుఖప్రదమూ కాదని సీజర్‌కి తెలియవచ్చింది. సైనికబలమే నిజమైన బలమని అతడనుకున్నాడు. ధర్మబలమన్నది తెలియని మాట కదా!

హిస్పానియాకు తిరిగి వెళ్లడానికి ముందు సీజర్ తన చిరకాల ప్రేయసి సెర్విలియా వద్దకు వెళ్లాడు. ఆమె ముఖం కొంత పక్కకు తిప్పుకుని "పాంపేయా ప్రియ భర్తకు స్వాగతం" అన్నది.

"నేను పాంపేయాకు ప్రియభర్తను కావచ్చును. కానీ ప్రియాతి ప్రియమైన వనితవు నీవే".


"మాటలతో మభ్య పెట్టడం నీకు వెన్నతో పెట్టిన విద్య. రోమ్ నగరవాసులనే నీ వాక్కుతో లోబరచుకున్నావు కదా!"

"మాటలతో కాదు చేతలతోనే నిన్ను సుఖపెట్టగలను" అంటూ చేతులు చాచిన సీజర్‌కు దూరంగా వెళ్లి సెర్విలియా "నా భర్త ఏ క్షణంలోనైనా తిరిగి రావచ్చును" అన్నది.

ఇప్పటికి సెలవు. రేపు హిస్పానియాకు వెళ్లవలసి ఉన్నది. ఒక సంవత్సరంలో తిరిగి వస్తాను. అనేక యుద్ధాలలో విజయం కారణముగా నాకు విజయోత్సవాలు జరగగలవు. వాటిని నీవు చూడగలవు" అని సీజర్ గర్వంగా అన్నాడు.

* * *

హిస్పానియాకు వెళ్లిన సీజర్ మరింత సైన్యాన్ని సమీకరించి, సర్వసైన్యాధికారిగా కీర్తి నందుకున్నాడు. రెండు సంవత్సరాలు విజయయాత్రలో గడచిపోయినాయి. రోమ్ నగరంలో తన విజయోత్సవాలను ఘనంగా జరుపుకోవాలనీ, అదే సమయంలో అధికార నభంలో అత్యున్నత



స్థానానికి జరిగే ఎన్నికలలో పోటీ చేయాలనీ సీజర్ అనుకున్నాడు. కానీ నిబంధనల మేరకు సైన్యాధికారి ఎన్నికలలో పోటీ చేయరాదు. ఏదీ వదులుకోవడం సీజర్‌కు ఇష్టం లేదు. నిబంధనలలో లొసుగు వెతికే ప్రయత్నం సఫలం కాలేదు. చివరకు సభలో స్థానమే ముఖ్యమని నిర్ణయించుకుని, చతుర్విధ ఉపాయాలూ ప్రయోగించి, సీజర్ ఎన్నికలో గెలుపొందాడు. ఇక రోమ్ రాజ్యమంతటినీ తన ఆధిపత్యంలోనికి తెచ్చుకోవాలి. తనకిదివరలో ధనమిచ్చి ఆదుకున్న క్రాసస్, అతని ప్రత్యర్థి పాంపే ఇద్దరికీ సంధి కుదిర్చి తనవైపు తిప్పుకోవాలి.

యుద్ధంలో ప్రత్యర్థులను ఓడించి, కొల్లగొట్టిన ధనాన్ని తాను హిస్పానియా నుంచి రోమ్‌కు తెచ్చాడు. అందులో కొంత భాగాన్ని క్రాసెస్‌కు ఇచ్చి అతనితో మైత్రిని బలపరచుకోవచ్చును. పాంపేను ఎలా తనవైపుకు తిప్పుకోవాలి! అందుకు జూలియాను ఇచ్చి వివాహం చేయడమే ఏకైక మార్గంగా జూలియస్ సీజర్‌కు కనబడింది. శత్రువును మిత్రుడిగా మార్చుకోవడానికి రెండే మార్గాలు. కాంతా, కనకాలలో ఏదో ఒకదానిపై ఆశ కలిగించాలి. జూలియస్ సీజర్ కన్నా పాంపే అయిదారు సంవత్సరాలు పెద్దవాడు. అధికార వాంఛతో కళ్లు మూసుకుపోయిన సీజర్‌కు ఆ సంగతి కనిపించలేదు.

వయసులో ఎంతో పెద్దవాడితో, ఇదివరలోనే చాలా వివాహాలు జరిగిన వానితో తన వివాహం జరిపించడానికి తండ్రి నిర్ణయించాడని తెలిసిన జూలియా దుఃఖపడింది. తన తల్లి ఉంటే ఈ వివాహం జరగకుండా ఆపగలిగేదా? తన సవతి తల్లి పాంపేయాను అడిగితే ఏమవునో? ఆమెకు తన మీద ప్రేమ ఉండే అవకాశమే లేదు. తన మీద జాలితో ఆమె ప్రయత్నించినా తండ్రి పాంపేతో సంబంధాన్ని వదులుకునే అవకాశముందా?

జూలియా ఇష్టానిష్టాలతో సంబంధం లేకుండా ఆమె వివాహం పాంపేతో జరిగిపోయింది.

క్రాసస్, పాంపేలకు జూలియస్ సీజర్ మైత్రి కుదిర్చాడు. ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా ముగ్గురూ కలసి అధికారత్రయంగా ఏర్పడి రోమ్ పరిపాలననూ, సైనిక చాలనాన్నీ ప్రారంభించారు. పాంపే తాను ఇదివరలోనే జూడియా (నేటి జోర్డాను), సిరియా దేశాలను జయించి, రోమ్ దేశ విజయ స్తంభాలను నాటించి, కట్టడాలు కట్టించిన సంగతి చెప్పాడు.


"ఆ రాజ్యంలో తన గెలుపును స్థిరపరచుకోవాలి. నేను ఉత్తర దిక్కుగా సేనను నడిపి గాలియా (నేటి ఫ్రాన్సు, పరిసర దేశాలు), జెర్మానియా, బ్రిటానికాలను జయించాలని అనుకుంటున్నాను. గ్రీసు, రోమ్‌లవలె అవి నాగరికత వృద్ధి చెందిన ప్రాంతాలు కావు. అనాగరికత, ఆటవిక జాతులు తిరిగే రాజ్యాలను జయిస్తే అక్కడ నివసించేవారిని మన వద్దకు బానిసలుగా తేవచ్చును' అని సీజర్ అన్నాడు.

క్రాసస్ సిరియా ప్రాంతానికీ, పాంపే జోర్డానుకీ వెళ్లడానికి నిర్ణయమైనది. అత్యంత ధనిక దేశం ఈజిప్టుపై కూడా తన దృష్టి సారించగలనని పాంపే అన్నాడు.

* * *

దక్షిణ దిక్కుగా కదలిన విక్రమాదిత్యుని సేన వరుసగా రాజ్యాలను జయిస్తూ, దక్షిణ సముద్ర తీరం చేరుకున్నది. 'శ్రీరామచంద్రుడిక్కడనే సేతువును నిర్మించి, లంకేశ్వరుడైన రావణుని యుద్ధంలో నిర్జించి, సీతాదేవిని చెర విడిపించాడు" అని ఆ ప్రాంత ప్రజలు తెలియచెప్పారు. నావలలో సముద్రం దాటి సింహళం జయించాలని ఉజ్జయినీ రాజు అనుకుంటున్న సమయంలోనే సింహళేశ్వరుడు తాను యుద్ధం చేయలేననీ, కప్పం చెల్లించగలననీ, తన కుమార్తెను విక్రమునికి భార్యగా సమర్పించగలననీ దూతలను పంపించాడు. సింహళరాజు నుంచి కానుకలను స్వీకరించిన తర్వాత సేన కేరళ దేశానికి మరలి, పశ్చిమ సముద్ర తీరం ప్రక్కగా పయనిస్తూ గోదావరీ తీరాన ఉన్న ప్రతిష్ఠానపురానికి యోజనం దూరాన విడిసింది.

యుద్ధానికి సన్నద్ధమయ్యే సమయానికి ప్రతిష్ఠానం వైపు నుండి ధర్మధార వినిపించింది. యుద్ధం చేయబోమని, సంధికి సిద్ధంగా ఉన్నామనీ సంకేతిస్తూ పూరించే శంఖధ్వనే ధర్మధార. ప్రతిష్ఠానపురాన్ని పరిపాలించే చాళుక్య రాజులు అగ్ని



వంశ క్షత్రియులు. పౌరుషానికి పేరెన్నిక గలవారు. వారు ధర్మధార పట్టడం ఏమిటి?

చాళుక్య రాయబారులు వచ్చి విక్రమాదిత్యునితో తమ మహారాజు ఉజ్జయినీ పతిని కలసి సంభాషించాలని కోరుకుంటున్నారని చెప్పారు. విక్రముడు అంగీకరించిన పిదప, చాళుక్యరాజు ఉజ్జయినీ సేనా స్కంధావారానికి వచ్చాడు. పరస్పర అభివాదాలైన తర్వాత చాళుక్య పతి "నా కుమార్తె నిజ కోసం తమ హస్తాన్ని అర్థించడానికి వచ్చాను" అని అన్నాడు.

విక్రముడు తల పంకించాడు.

"నాకు ఏకైక సంతానం నిజ. మా వంశాచారాన్ని అనుసరించి పాలకునకు కుమారులు లేని పక్షంలో రాజ్యం దౌహిత్రునకు సంక్రమిస్తుంది. ఆ నియమాన్ని అనుసరించి నా అనంతరం నిజకు కలుగబోయే కుమారుడు చాళుక్య వంశానికి దత్తుడయి ప్రతిష్ఠానపుర సింహాసనం అధిరోహించగలడు. ఈ నిబంధన తమకు సమ్మతము కాగలదని ఆశిస్తున్నాను".

"ఈ విషయమై ఆలోచించి నిర్ణయ తెలియ చేయగలం" అని చెప్పి విక్రముడు చాళుక్య రాజును వీడు కొలిపాడు.

* * *

ఉజ్జయినీ రాజ్యమంత్రి మండలి చాళుక్యులతో వివాహ సంబంధం వైపు మొగ్గు చూపింది. తన తండ్రిగారు గంధర్వసేనులు అగ్నివంశ క్షత్రియులతో వైవాహిక బంధం అభివృద్ధి కారకమని సూచించారు. తన పుత్రులూ, పౌత్రులూ దక్షిణా పథాన్ని పాలించడం మేలే కదా! విక్రముడు చాళుక్య రాజ కుమార్తెను వివాహం చేసికొనడం మంచిదనే నిర్ణయించుకున్నాడు. కానీ ముందుగా వీర అంగీకారం తప్పనిసరి.

విక్రముడు తన ధర్మపత్నితో విషయం ముచ్చటించాడు. ఆమె "నిజ అన్న పేరు వినలేదు. సత్య అన్నది సాధారణమైన నామం" అన్నది.

"కావచ్చును... ఒక్కొక్క వంశంలో ఒక్కొక్క సంప్రదాయముంటుంది. నామధేయములైనా అలాగే ఉంటాయేమో! నీవు ఏకైక సంతానమయినా, మీ తండ్రిగారు నన్ను అజయమేరు పాలకునిగా అభిషేకించారు. చాళుక్యుల నియమాలు వేరు. దానికేమి కానీ ఈ వివాహం నీకు సమ్మతమేనా?"

వీరలక్ష్మీదేవి అంగీకరించినది. విక్రముడు చాళుక్య రాజకన్యను వివాహం చేసుకుని ఉజ్జయిని చేరుకున్నాడు.

* * *

ఉజ్జయినీ నగరం చేరుకుని యుద్ధ యాత్రలో ఉన్నప్పుడు సరిగా నిత్య, నైమిత్తిక కర్మలను చేయలేనందుకు ప్రాయశ్చిత్త హోమ, జప, దానాదులను చేసిన అనంతరం విక్రమాదిత్యుడు పట్టమహిషితో, నూతన వధువలతో తండ్రిగారు గంధర్వసేనులను దర్శించుకుని, విషయములను వివరంగా తెలియజేశాడు.

(సశేషం)






# 'శోభ'కృత్‌కు స్వాగతాంజలి

**సంవత్సరాలకు మన పెద్దలు పేర్లు పెట్టడం వెనుక ఎంత నిగూఢత ఉందో కడచిన నాలుగు సంవత్సరాలలో చవిచూసిన అనుభవాలే ఉదాహరణలుగా చెప్పవచ్చు. 'వికారి' (2019) తన పేరుకు తగినట్లే ప్రకృతి, మానవ జీవితాలకు సంబంధించి సకల వికారాలను విస్తృతస్థాయిలో ప్రదర్శించింది. ఆ ఏడాది చరమాంకంలో కరోనా (కొవిడ్-19) మహమ్మారి లోకాన్ని ఆవరించింది. 'శార్వరి' (2020) అంటే చీకటి. కొవిడ్ విజృంభించి జనజీవనాన్ని అంధకారమయం చేసింది. వ్యవస్థలు కుదేలైపోయాయి. ఉపాధికి గండి పడింది. మానవ సంబంధాలు బీటలు వారాయి. ఒక్క మాటలో... బతుకులే తలకిందులయ్యాయి. 'ప్లవ' (2021) అంటే దాటడం అని, ప్రతికూల పరిస్థితులను అధిగమించి శుభాన్ని/ శోభను తెస్తుందని అర్థం. ఆ ప్రకారమే ఆ ఏడాది వీడ్కోలు తీసుకుంటూ సాధారణ జనజీవనాన్ని చిగురింప చేసి కొంత ఊరటనిచ్చింది. అనంత కాలవాహినిలో కలుస్తున్న ప్రస్తుత 'శుభకృత్' (2022) మానవ మనుగడను గాడిన పడేసి కొవిడ్ పూర్వ పరిస్థితులకు బాటలు వేసింది. రాబోతున్న 'శోభకృత్' సకల మానవాళికి సుఖసంతోషాలనిస్తుందని అభిలషిస్తూ స్వాగతం పలుకుదాం.**

సూర్యుడు మేషరాశిలో ప్రవేశించిన పుణ్య కాలం వసంత రుతువుకు మొదటి రోజు. అదే ఉగాది పర్వదినం. 'యుగాది' అనే పదానికి 'ఉగాది' అపభ్రంశ రూపమని భాషావేత్తల మాట. సంవత్సరానికి ఆది కనుక 'సంవత్సరాది' అని అంటారు.

'ఋతూనాం ముఖో వసంతః'అన్న ఉపనిషద్ వాక్యాన్ని బట్టి రుతువులన్నిటిలో వసంతానిదే అగ్రస్థానం. దానిని బట్టి ఆరంభ పండుగ ఉగాదికి గల ప్రాశస్త్యం విశదమవుతుంది. 'సత్పురుషులు లోకంలో వసంత రుతువులా సంచరిస్తూ, శోభిస్తారు' అని శంకరభగవత్పాదులు (వివేకా చూడామణి) అభిభాషించారు. 'ప్రభవ' నుంచి 'అక్షయ' వరకు ఒక్కొక్క సంవత్సరానికి ఒక్కొక్క విశిష్టత ఉన్నట్లే కాలచక్రం ఆవృతిలో ముప్పయ్ ఏడవది



'శోభకృత్' నామ వత్సరంలో జనజీవనం శోభాయమానంగా ఉంటుందని అర్థాన్నిస్తోంది.

'చైత్ర మాసి జోద్బ్రహ్మ ససర్జ ప్రథమేహని
శుక్ల పక్షే సమగ్రంతు సదా సూర్యోదయే సతి'

విధాత చైత్ర శుద్ధ పాడ్యమిని సృష్టి ఆరంభానికి సుముహూర్తంగా ఎంచుకున్నాడని పేర్కొన్నాడు 'నిర్ణయసింధు' కర్త. తెలుగు ఉగాది నాడు సృష్టి ఆరంభమైందని దాని అర్థం. అందుకే ఆ రోజు శిరస్నానం చేసి ఆధ్యాత్మిక చింతనతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని 'ధర్మసింధు' చెబుతోంది. సకల చరాచర జీవరాశికి మూల కారకుడైన బ్రహ్మ, సృష్టి అనే మహత్కార్యాన్ని ప్రారంభించిన రోజును అత్యంత వైభవంగా జరుపుకోవాలనే ఆకాంక్ష కూడా ఉగాదికి నాంది అయిందని పెద్దలు చెబుతారు. ఈ తిథి నాడే సూర్యుడు లంకానగరంలో ఉదయించాడని భాస్కరాచార్యులు తమ 'సిద్ధాంత శిరోమణి'లో ప్రస్తావించారు. శ్రీమన్నారాయణుడు మత్స్యావతారం ధరించి సోమకుడిని పరిమార్చి వేదాలను రక్షించినరోజు, శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన రోజు ఉగాదేనట. చైత్ర శుద్ధ పాడ్యమి నాటికి ద్వాపర యుగం పూర్తయి కలియుగం ప్రారంభమైందని, కృష్ణావతారం ముగిసిన నాడే కలి ప్రవేశించినందున ఉగాదిని జరుపుకోవడం ఆచారంగా మారిందని చెబుతారు.

మన పండుగలు సాధారణంగా ఏదో ఒక దైవంతో ముడిపడి ఉంటే, ఉగాది మాత్రం ప్రకృతి సంబంధితమైంది. ఆ రోజున ప్రత్యేక పూజలంటూ లేకపోయినా కొత్తగా చేపట్టిన పనులు ఏడాది అంతా దివ్యంగా సాగుతాయని విశ్వసిస్తారు. అలా ఇష్టదేవతను అర్చిస్తారు.


'ఋతూనాం కుసుమాకరః' అన్నారు మహాకవి కాళిదాసు. రుతు రాజైన వసంతానికి స్వాగతం పలుకుతూ ఉగాది నుంచి తొమ్మిది రోజుల పాటు పూజలు (వసంత నవరాత్రులు) చేసే ఆచారం ఉంది. రెడ్డి రాజులు, విజయనగరం రాజుల కాలంలో తెలుగుగడ్డపై ఈ ఉత్సవాలు ఘనంగా జరిగేవని చరిత్ర చెబుతోంది. ఇవీ వర్తమానంలో ఆలయాలకే పరిమితమయ్యాయి. ఈ పర్వదినం నాడు శ్రేయోభిలాషులను, వృత్తి ప్రదాతలను, అధికారులను కలిసి అభినందించుకోవడం, కృతజ్ఞతలు చెప్పుకోవడం ఆచారం. అయితే పాశ్చాత్య సంస్కృతి వెల్లువెత్తిన నేపథ్యంలో ఆంగ్ల సంవత్సర ఆరంభానికి ఉన్న విలువ 'ఉగాది'కి దక్కడం లేదనే ఆవేదనా ఉంది.

### వసంత నవరాత్రులు

చైత్ర శుక్ల పాడ్యమి నాడు వసంత నవరాత్రులు ప్రారంభమవుతాయి. ఈ సమయంలో శక్తిస్వరూపిణి లలితా పరమేశ్వరిని ఆరాధించాలని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ నవరాత్రుల చివరినాడు శ్రీరామచంద్రుడు జన్మించాడని, ఈ కాలంలో విష్ణువు లేదా దుర్గతో పాటు శ్రీరాముడు, హనుమను ఆరాధిస్తే మంచిదని పురాణాలు పేర్కొంటున్నాయి. రామలక్ష్మణులు నవరాత్రులలో అమ్మవారిని అర్చించారని చెబుతారు.

### జీవితానుభవ ప్రతీకలు షడ్రుచులు.....

జీవితమంటే కేవలం సంతోషానందాలే కాదు. కష్టనష్టాలు, అనేక అనుభవాలు, అనుభూతుల



మిశ్రమం. అవి ఉంటేనే జీవితానికి అర్థం, పరమార్థం అని ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు చెబుతున్నాయి. ఈ ఆరు రుచులు మనిషి మనుగడలోని ఆటుపోట్లు/ఎత్తుపల్లాలకు ప్రతీకలు. తీపి, పులుపు, చేదు, కారం, ఉప్పు, వగరు అనే ఆరు రుచులు జీవితంలోని సంతోషం, బాధ, ఉత్సాహం, నేర్పు, సహనం, సవాళ్లకు సంకేతాలు. ఏడాది పొడవున అనుభవంలోకి వచ్చే మంచి చెడులు, సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలన్న సందేశాన్ని ఇస్తున్నాయి.

**'శతాయర్ వజ్రదేహాయ సర్వ సంపత్కరాయ**
**సర్వారిష్ట వినాశాయ నింబకుసుమ భక్షణమ్'**

వేప పూత పచ్చడిని ఆరగించడమే సకల అరిష్టాలకు సరైన విరుగుడు' అని శాస్త్రవచనం. పరగడుపున ఈ ప్రసాదాన్ని సేవించడం, పదిమందితో పంచాంగ శ్రవణం.. అనేవి ఉగాది నాటి ప్రత్యేకతలు.

'సృష్టిని ప్రారంభించిన బ్రహ్మను మొదటగా, తరువాత షోడశోపచారాలతో ఇష్ట దేవతారాధన చేసి ఈ ప్రసాదాన్ని స్వీకరించాలి. దీనివల్ల సర్వ అరిష్టాలు, గ్రహదోషాలు, ప్రమాదాలు, అనారోగ్యాలు, సమస్త ఇబ్బందులు తొలగి దీర్ఘాయుష్షు, వజ్రకాయం లభిస్తాయని పూర్వాచార్యులు పేర్కొన్నారు.

**'త్వామష్ఠ శోక నరాభీష్ట మధుమాస సముద్భవ నిబామి శోక సంతప్తాం మామశోకం సదాకురు'..** అనే (మధుమాసంలో పుట్టినటువంటి, శోక బాధలను దరిచేరకుండా చేసే ఓ నింబ కుసుమమా నన్ను ఎల్లప్పుడూ శోకరహితుడుగా చేయి) శ్లోకం పఠిస్తూ ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలంటారు.

## పంచాంగ పఠనం

కాలం భగవత్ స్వరూపమైతే దాని నడకను వివరించడమే పంచాంగ పఠన ఉద్దేశమని, ఉగాది నాడు పంచాంగం వినాలని పెద్దలు చెబుతారు. ఏడాది పొడవున ఆచరించే శ్రౌతస్మార్తాది కర్మలన్నిటి కాలవిశేషాలను తెలియచెప్పేది 'పంచాంగం' కనుక దానిని అర్చించి, భగవత్ సన్నిధి (ఆలయాలలో)లో వినిపించాలని పెద్దలు చెబుతారు. పంచాంగం అంటే కేవలం తిథులు, వర్జ్యాల లాంటి నమ్మకాలు కావు. అప్రమత్తం చేయడం కూడా. కొన్ని తిథులను దుష్టమైనవిగా భావిస్తూ భయపడాలని కాదు. ఏడాది పొడవున ఎదురుకాగల పరిస్థితులు, సమస్యలను




డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్


అంచనావేసి, వాటిని అధిగమించేందుకు అనుసరించవలసిన విధానాలు, పట్టువిడుపుల గురించి ముందుగానే హెచ్చరించడం లాంటిది. పంచాంగ శ్రవణం అనేది రాజపూజ్యాల సూచనలకు పొంగిపోయి, అవమానాల సమాచారంతో కుంగిపోవాలని కాదు. ప్రతికూల పరిస్థితులు ఎదురైతే వాటిని అధిగమించేందుకు మనోస్థైర్యం, ధైర్యాన్ని కలిగించడమే పంచాంగ పఠనంలోని అంతరార్థం. రాజపూజ్య అవమానాలు, ఆదాయ వ్యయాల గురించి ఏడాది తొలినాడే అవగాహన కలిగి ఉండడం వల్ల రాబోయే కష్టసుఖాలు, సుఖదుఃఖాలకు మానసికంగా సిద్ధపడతారని అంతరార్థం.

క్రీ.శ. 505లో వరహమిహిరుడు, పంచాంగానికి మూలమైన కాల సిద్ధాంతాలు గల గ్రంథాన్ని ప్రతిపాదించారు. మొత్తం అష్టాదశ సిద్ధాంతాలకు గాను అయిదింటిని తన గ్రంథంలో ప్రతిపాదించి, దానిని ఉగాది నాడే జగతికి అంకితం చేశారట. అయిదు సిద్ధాంతాలలో సూర్య సిద్ధాంతం అత్యంత ప్రాచీనమైనదని స్పష్టం చేశారు. పురాణాల ప్రకారం, త్రేతాయుగంలో రావణపత్ని మండోదరి తండ్రి మయాసురుడు ఆదిత్యుని అనుగ్రహంతో సూర్యసిద్ధాంత కాలశాస్త్ర గ్రంథాన్ని రాశారు. భాస్కరాది నవగ్రహ సంచారం, గ్రహణ సాధన, తిథి, వార, నక్షత్ర, యోగకరణాలు, నక్షత్ర గ్రహస్ఫుటాదులను గణిత రూపంలో తెలిపిన అతి ప్రాచీన గ్రంథంగా దీనిని పరిగణిస్తున్నారు.

తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే ఐదింటి కలయికే 'పంచాంగం'. వీటిని దేవతా స్వరూపాలుగా సంభావించి నిత్యం స్మరించుకోవడం కాలదేవతాశక్తిని ఆరాధించడమేనని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. 'శ్రీకళ్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం/గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణాం/ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం/నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్' (పంచాంగ శ్రవణం వలన సంపదలు కలిగి సద్గుణాలు అలవడతాయి. శత్రువులు నశిస్తారు. చెడు కలలు తొలగిపోతాయి. గంగాస్నాన, గోదాన ఫలితం లభిస్తుంది. ఆయుష్షు పెరుగుతుంది. సంతానం కలుగుతుంది. అంటే వంశాభివృద్ధి సంప్రాప్తిస్తుంది) అని 'పంచాంగం' శ్రవణం విశిష్టతను శ్లాఘించారు.

తెలుగువారి పంచాంగాలు చాంద్రమానం ఆధారంగా రూపొందుతాయి (చాంద్రమానం అంటే చంద్రుడి గమనమని భావం). మనం అమావాస్య నుంచి అమావాస్యను మాసంగా లెక్కిస్తే, ఉత్తరాది వారు పౌర్ణమి నుంచి పౌర్ణమిని నెలగా పరిగణిస్తారు.

## ధర్మకుంభోత్సవం

స్థోమతను బట్టి పంచలోహ కుంభాన్ని కానీ కొత్త మట్టికుండను కాని రంగులతో అలంకరించి అర్చించి దానమివ్వడం ఉగాది నాటి మరో ప్రక్రియ. దీనివల్ల మనోవాంఛలు నెరవేరతాయని విశ్వాసం. దీనిని ధర్మకుంభోత్సవం లేదా పూర్ణకుంభోత్సవం అంటారు. 'ధర్మఘట దానం, ప్రపాదానం' అని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా పురోహితులకు గాని, ఆలయాలకు కాని దీనిని సమర్పిస్తారు. కొన్ని ప్రాంతాలలోని గ్రామాలలో పితృదేవతల తృప్తికోసం, గ్రామదేవతలను శాంతపరిచేందుకు భూతబలి కోసం 'కుంభం పోసే' ఆనవాయితీ ఉంది. అలాగే వేసవి కాలమంతా కొనసాగేలా చలివేంద్రాలు ప్రారంభిస్తారు. దీనికారణంగా పితృదేవతలు సంతుష్టులై సుఖశాంతులు ప్రసాదిస్తారని విశ్వాసం.

అలా అవకాశం లేని వారు ఆ కాలమంతా రోజుకు ఒక జలకలాశాన్ని దానమివ్వడం ఉత్తమమని పెద్దలు చెబుతారు.



### తిరుమలేశుడి ఆస్థానోత్సవం


తిరుమలలోని శ్రీనివాసుడికి నిర్వహించే ప్రధాన ఉత్సవాలలో 'ఉగాది ఆస్థానం' ఒకటి. ఆలయ కార్యక్రమాలు, ఉత్సవాలు ఉగాది నుంచే ప్రారంభమవుతాయి. ఆ రోజు సాయంవేళలో భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి మాడవీథుల్లో ఊరేగుతూ భక్తులకు దివ్యమంగళరూపంతో దర్శనం అనుగ్రహిస్తారు. 'నిత్యోత్సవం'గా వ్యవహరించే ఇది నలభయ్ రోజుల పాటు.. అంటే వైశాఖ శుద్ధ దశమి వరకు కొనసాగుతుంది.

### కవి సమ్మేళనాలు

ఉగాది అనగానే పంచాంగ శ్రవణాలతో పాటు కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పెద్ద ముచ్చట. ఎందరో ప్రసిద్ధ కవులు ఆ 'సమ్మేళనాల'లో వసంత రుతుశోభను ఆహ్లాదంగా, వైభవోపేతంగా ఆవిష్కరించేవారు. కేవలం తమ కవితా ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా తమ కవితలలో సమకాలీన సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి సూచనలు చేస్తూ, సమసమాజ, ఆదర్శ సమాజ కాంక్షను వ్యక్తీకరించేవారు.

'శ్రీ శోభకృత్' అంటే ప్రతి గడప శోభాయమానంగా విలసిల్లాలని కోరుకునేది.

'శోభనే వత్సరౌ సర్వ సస్యానా మతివృద్ధాయః
నృనాణాం స్నేహమన్యోన్యం ప్రజానాంచ పరస్పరం'(ఈ ఏడాది 'శోభకృత్'లో ధనధాన్య సమృద్ధి, సుభిక్షము, క్షేమారాగ్యాలు కలుగుతాయి. ప్రజలు సుఖంగా జీవిస్తారు. భూమి నానా విధాల ఉత్సవాలతో ప్రకాశిస్తుంది. అందరూ అభివృద్ధిని పొందుతారు, పాడిపంటలు, పశువులు వృద్ధిచెందుతాయి) అని పంచాంగ కర్తలు పేర్కొంటున్నారు. వారి వాక్కు మేరకే విశిష్ట, విశేష శుభఫలితాలు ఇవ్వాలని కోరుతూ 'శోభకృత్'కు స్వాగతాంజలి.



## లక్ష ప్రదేశాలలో ఆర్ఎస్ఎస్ శాఖలే లక్ష్యం




**పానిపట్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అఖిల భారతీయ ప్రతినిధి సభలు (ABPS) మార్చి 12 నుంచి 14 వరకు హర్యానాలోని పానిపట్ జిల్లా సమల్ఖాలో జరిగాయి. ఈ సమావేశాలను సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్, సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబలే భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. దేశం నలుమూలల నుంచి ఆర్ఎస్ఎస్ అనుబంధ 34 సంస్థలకు చెందిన 1474 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రతినిధుల సభ ప్రారంభోత్సవం అనంతరం సహ సర్ కార్యవాహ డాక్టర్ మన్మోహన్ వైద్య విలేకరులతో మాట్లాడారు. 2025 నాటికి ఆర్.ఎస్.ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి కానున్నాయన్నారు. ప్రస్తుతం సంఘ్ 71,355 ప్రదేశాలలో నేరుగా పనిచేయడం ద్వారా సామాజిక పరివర్తనలో తన వంతు పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి లక్ష ప్రదేశాల్లో పనిచేయడమే సంఘ్ లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు. 2020లో కరోనాను తట్టుకొని సంఘ కార్యక్రమాలు విస్తరించామని చెప్పారు. 2020లో 38,913 ప్రదేశాలలో 62,491 శాఖలు, 20,303 ప్రదేశాలలో సాప్తాహిక్‌లు, 8,732 ప్రదేశాలలో సంఘ మండలి జరిగాయన్నారు. 2023లో ఈ సంఖ్య – 42,613 ప్రదేశాలలో 68,651 శాఖలు, 26,877 ప్రదేశాలలో సాప్తాహిక్‌లు, 10,412 చోట్ల సంఘ మండలిలు పెరిగాయని వైద్య తెలిపారు. భౌగోళికంగా దేశవ్యాప్తంగా 911 జిల్లాలు ఉండగా, వాటిలో 901 జిల్లాలలో ఆర్ఎస్ఎస్ ప్రత్యక్ష పని జరుగుతోందన్నారు. 6,663 ఖండలలో 88 శాతం, 26,498 మండలాల్లో నేరుగా శాఖలను కలిగి ఉన్నామని తెలిపారు. రాబోయే శతాబ్ది ఉత్సవాల్లో సంఘ పని మరింత పెంచేందుకు సాధారణ ప్రచారక్‌లు, విస్తారక్‌లతో పాటు 1300 మంది కార్యకర్తలు రెండేళ్లుగా శతాబ్ది విస్తారక్‌లుగా సంఘ విస్తరణలో భాగస్వాములయ్యారని తెలిపారు.

"ప్రజలందరూ సమానమే, అందరూ నా స్వంతం. సమాజం కోసం నేను ఏదైనా ఇవ్వాలి' అనే ఆలోచనా భావం, విలువలు సంఘ శాఖ నుండి స్వయంసేవకుల్లో వచ్చాయని మన్మోహన్ వైద్య తెలిపారు. కార్యకర్తలు వారి సమయాన్ని వెచ్చించి సమాజంలో మార్పునకు దోహదం చేయడం ద్వారా సంఘ పనిని విస్తరిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. సంఘ శాఖల్లో పెంపొందించిన వ్యక్తిత్వ నిర్మాణం ద్వారానే స్వయంసేవకులు సమాజంలో జాతీయ భావాలను మేల్కొలుపుతున్నారని, సమాజాన్ని జాగృతం చేస్తున్నారని అన్నారు. అంతేకాదు, నేడు ఆర్ఎస్ఎస్ పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. సంఘ్‌తో కలిసి పనిచేయాలని సామాజిక మాధ్యమాల ద్వారా అనేక అభ్యర్థనలు వస్తున్నాయన్నారు. 2017 నుండి 2022 వరకు 7,25,000 మంది యువకులు JOIN RSS ద్వారా సంఘ్‌లో చేరారని, వీరిలో 20 నుండి 35 ఏళ్ల యువతే ఎక్కువగా ఉన్నారన్నారు. శాఖలపై యువతలో ఆసక్తి పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. 60 శాతం విద్యార్థి శాఖలు కూడా నడుస్తున్నాయని తెలిపారు. గతేడాది 1,21,137 మంది యువకులు ప్రాథమిక శిక్షావర్గ పూర్తి చేసుకున్నారని మన్మోహన్ వైద్య చెప్పారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 109 ప్రదేశాల్లో సంఘ శిక్షావర్గలు జరుగుతాయని, ఇందులో సుమారు 20 వేల మంది స్వయంసేవకులు శిక్షణ పొందనున్నారని వివరించారు.

(అఖిల భారతీయ ప్రతినిధి సభల పూర్తి వివరాలు వచ్చే సంచికలో..)


తీపి, చేదు కలిసిందే జీవితం, కష్టం, సుఖం తెలిసిందే జీవితం, ఆ జీవితంలో
ఆనందోత్సాహాలని పూయించేందుకు వస్తుంది... ఉగాది పర్వదినం..
మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు...
సందడి సురేందర్ రెడ్డి
భాజపా ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్,
మలక్‌పేట జిల్లా. సెల్ : 9440276728

# జాగృతి

జాతీయ తెలుగు వారపత్రిక




అమృతోత్సవ అభినందనలతో..
జై శ్రీరామ్
1948-2022
జాగృతి


మామిడి పువ్వుకు మాట వచ్చింది, కోయిల గొంతుకు కూత వచ్చింది,
వేప కొమ్మకు పూత వచ్చింది, పసిడి బెల్లం తోడు వచ్చింది
గుమ్మానికి పచ్చని తోరణం వచ్చింది,
పండగ మన ముందుకు వచ్చింది.
హిందూ బంధువులందరికి...
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
Constant care
early cure
24/7
service
S.V. POOJA HOSPITAL
Plot No.33, Dharma Reddy Colony, Phase - II,
Hydernagar, Kukatpally, Hyderabad -500 072.
Ph : 040-48511992.
Prof. Dr. K. Ram Singh
M.S. Gen. Surgeon
PROFESSOR OF SURGERY
Osmania Medical College
Osmania General Hospital, Hyd.
Dr. P. Premalatha
MBBS, D.G.O.
Obstetrician & Gynaecologist
Regd No. 42239
ఇక్కడ అన్ని రకాల ఆపరేషన్స్ చేయబడును
For Appointment Call : 9515 455 455

May this Ugadi bring you joy, health, wealth
and good luck through out the year!

Wish You Happy **UGADI**

**JOSHI'S**

PICKLES • MASALA • PODIES • SWEETS

**Magic Wings**

International & domestic courier

Send Pickles, Clothes, Sweets, Medicines
to USA, UK, AUSTRALIA
Pickle packing for abroad is available here

NALLAKUNTA | Contact : Upendra Joshi : 040-27611072
93691276999, 8688180333, 9985593001 | e-Mail : upendrajoshi333@gmail.com




**CAREER IAS**

**IAS-Foundation Classes**

**For Inter, Degree, B.Tech Students**

**Result Oriented Coaching - Admissions are in Progress**

***Group I & II Coaching***

Adj to Musarambagh Metro Station, Opp. T.V. Tower, Malakpet, Hyderabad

**9246559489 & 9429050356**



# ఉగాది సంస్మరణ


"బౌద్ధులూ హిందువులూ కనిపించేది ఆసియాలోనే. అందులో హిందువుల సంఖ్య ఎక్కువగా ఉన్నది హిందూదేశంలోనే. ఇక్కడి 35 కోట్ల జనసంఖ్యలో హిందువులు 25 కోట్లు మాత్రమే. మిగతా పది కోట్లు నేడు హిందువులు కారు. మొదట్లో వీరు హిందువులే. మన ఉదాశీనత వల్ల, నిర్లక్ష్యం వల్ల కోల్పోయాం.

...ఈ పరిస్థితి ఇలా మరికొన్ని శతాబ్దాల పాటు ఉండడం తటస్థిస్తే వెదికినా పేరుకు హిందువు కనిపించడు.... అటు మహమ్మదీయులు బాహాటంగా పాకిస్థాన్ కోర్కెను బ్రిటిష్‌వారి ముందుంచుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో జాగ్రత వహించి ఆత్మ సంరక్షణార్థం సంఘటితమవాలి.

...సంఘటనే రాష్ట్రానికి (దేశానికి) అపారశక్తి... శక్తి లేని రాష్ట్రం ఎన్ని కోరికలు కోరినా ఫలించవు. శక్తి లేని యెడల నీ మొర వినరు. నిన్ను గుర్తించరు. ఈ దుర్బలుడు చేసేదేమిటని న్యూనభావము చూపుతారు..."

ఇవన్నీ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ స్థాపకులు పూజ్యశ్రీ డాక్టర్ హెడ్గేవార్ ముప్పది ఏండ్లకు పూర్వం హిందూ దేశ పరిస్థితికి విచారిస్తూ హిందూదేశానికి సందేశమిస్తూ చెప్పిన ముక్కలు.

ఎంతటి దూరదృష్టి! ఎంతటి సత్యవచనములు! ఈ దేశపు మంచిచెడ్డలు ఈ గడ్డనపుట్టిన సంస్కృతీ, ధర్మంతో పెనవేసుకొని వున్న హిందువుల మీద ఆధారపడివున్నవనే విషయం అందరికీ మనసుల్లో అర్థమవుతున్నట్టిదే. హిందువులు ఐక్యమత్యంగా ఉంటే, ఈ దేశానికి అజేయమైన శక్తి లభిస్తుందని కూడా అందరికీ తెలుసు. కానీ ఆ ముక్కలు ధైర్యంగా చెప్పే సాహసం ఎవరికీ లేకపోయిన దశలో ఆ ముక్కలనడమేగాక అట్టి సంఘటనా సాధనకై ఒక మహా సంస్థను సృష్టించిన ఘనత కూడా డాక్టర్‌జీదే. రాజకీయములలో చిక్కుకుని, అడ్డత్రోవల ద్వారా స్వరాజ్యమునాశించిన మహావ్యక్తులకు కూడా ఈ మహా వాక్యములలోని సత్యము సకాలములో అవగాహన కాలేదు. దేశ విభజన అడుగగానే గాంధీజీ అన్నారు– 'హిందువులు ఐకమత్యంగా వుండి వుంటే విభజనను నివారించగల్గి వుండేవారమ'ని. సమయం మించిన తర్వాత సత్యం గుర్తించారు. విభజన అనివార్యమైంది.



హిందువుల సంఘటన అనేది ఒక్క విభజనకు సంబంధించిన అంశం కాదు. ఈ దేశ ఉత్థాన పతనాలకు సంబంధించిన అంశం. అత్యంత సహజమైన వాస్తవం. దేశ విభజనకు గిలగిల్లాడి పోయిందెవరు? చైనా దురాక్రమణ విషయమై వ్యథ చెందుతున్నదెవరు? దేశానికి మరే విపత్తు వచ్చినా ఆధారపడ తగినదెవరు? నిశ్చయంగా హిందువులు. ఈ దేశమున వికసించిన సంస్కృతీ సభ్యతలేవీ అంటే అవి నిస్సంశయంగా హిందూ సంస్కృతీ సభ్యతలే. అట్టి స్థితిలో దీనిని హిందూ రాష్ట్రమనడం అత్యంత సహజమైన విషయం. అనకపోవడం కృత్రిమత్వం. ఇదంతా ఒక వాదాతీతమైన సత్యం. ఈ సత్యాన్ని విస్మరించి, హిందూ రాష్ట్రమనడాన్ని ఒక వాదనగా చిత్రించి, హిందూరాష్ట్ర వాదులనే ఒక వర్గాన్ని పేరు పెట్టి ఈ సహజత్వానికి విరుద్ధమైన రాష్ట్రవాదాన్ని ఇక్కడ నెలకొల్పాలనే ప్రయత్నాలు ఈనాటికీ జరుగుతున్నాయి. పైగా సహజత్వాన్ని సవాలు చేసి హిందూ రాష్ట్ర భావనయే దేశానికి ప్రమాదమని, వారికి రాష్ట్రీయత అంటేనే తెలియదని శ్రీ నెహ్రూ బోంట్లు ప్రవర్తించడాన్ని కూడా నేడు చూస్తున్నాం.

ఏ నిఘంటువును చూచినా రాష్ట్రము(నేషన్) అంటే 'ఒకే సంతతికి చెంది ఒకే సంస్కృతి భాష, చారిత్రకత కలిగిన జనత' అని కనిపిస్తుంది. అయితే చారిత్రకత లేని, సంస్కృతి లేని నూతనంగా పుట్టున్న రాష్ట్రాలకు వర్తించే మరొక నిర్వచనం కూడా కనిపిస్తుంది. పాత చరిత్రను, సంస్కృతిని, జాతీయతను చెరిపివేసి నూతన జాతీయతను సృష్టించాలనుకున్న వాళ్లు రెండో నిర్వచనం స్వీకరించారు. సవాళ్లు విసురుతున్నారు. వీరి ప్రయత్నంలో మొదటి ఫలితం దేశ విభజన. రెండవ ఫలితం నిరంతరం హిందూ సమాజము తగ్గిపోతూ అన్య సమాజాలు బలపడడము. మూడు నాలుగు ఐదు ఫలితాలు ఏమైనా కావచ్చు.కానీ అంతిమ ఫలితం మాత్రం హిందూ సమాజము జీర్ణమై పోవడం. హిందూదేశమనేది అఖండంగా కాక అనేక ముక్కలుగా అయిపోవడం. పూజ్యశ్రీ డాక్టర్‌జీ నివారించదలిచిందీ పరిస్థితిని. మాన్యశ్రీ మాలవీయ తమ అంతిమ సందేశంలో పేర్కొన్నది కూడా ఇదే. "తాము జీవించదలిస్తే హిందువులు పూనికతో నిలవాలి'' అంటారాయన. అదే పూనికతో నిలిచేందుకు ప్రాతిపదికగా హిందూ ధర్మాన్ని ప్రతిపాదించారు డాక్టర్‌జీ. "ఆ హిందూధర్మమే ఈ రాష్ట్రానికి (దేశానికి) ఆత్మ. అది దెబ్బతిననంత కాలం ఈ రాష్ట్రానికి దెబ్బ లేద" న్నారు వివేకానందులు. "అది దెబ్బతింటే దానిని పునరుద్ధరించే బాధ్యత నాయకులది" అన్నారు లోకమాన్య తిలక్. వీరందరినీ కలిపి ఉమ్మడిగా రాష్ట్రీయతీ అంటే అర్థం తెలియదు పొమ్మన్నారు నెహ్రూగారు. వ్యక్తుల సవాళ్లు రాష్ట్రాల ప్రాతిపదికలను మార్చలేవు. కాకపోతే వ్యక్తులు శక్తిమంతులయినప్పుడు రాష్ట్ర నిర్మాణ కార్యక్రమాలకు ఆటంకాలు పెంచబడితే పెంచబడవచ్చు. కానీ అవి ఆగిపోను మాత్రం ఆగిపోవు. విఫలం అంతకన్న కాబోవు.

చరిత్ర గడుస్తున్నకొద్దీ ఆనాటి డాక్టర్‌జీ ప్రబోధం ఎంతటి సత్యమో అర్థమవుతూ వస్తున్నది. సంఘటన ఆవశ్యకత కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నది. శుష్క రాజకీయ వాదులేమి చెప్పినా, ఈ నిత్య సత్యాన్ని విజ్ఞతాపూర్ణమైన సమాజం తిరస్కరించాలని పరిస్థితి ఏర్పడుతోంది. ఉగాది పూజ్యశ్రీ డాక్టర్‌జీ జన్మదినం. ఈ పర్వదినాన, వారి జన్మదినాన వారి ఉత్తమ సందేశ సంస్మరణం మనకు తగిన పని.

**(సరిగ్గా అరవయ్యేళ్ల క్రితం 22.3.1963న ఉగాది ప్రత్యేక సంచిక ద్వారా 'జాగృతి' వెలువరించిన సంపాదకీయం)**

*Wish You Happy Ugadi*

# BHAGYANAGAR LABORATORIES

*Manufacturers of Micronutrient Fertilizers*

***BHAGYA- an effective solution for plant mineral needs***

CHELATED EDTA MICRONUTRIENT FERTILIZERS AS PER FCO

Zinc EDTA 12% Iron EDTA 12%

**We also manufacture:**

- EDTAs of Magnesium, Manganese, Calcium, Copper, Boron
- EDTA Chelated micronutrient fertilizer mixtures
- Inorganic sulfate micronutrient fertilizer mixtures

*Chelated/Sulfate micronutrient fertilizer mixtures as per respective State Govt. Specifications*

## Opportunity / Offer

Bhagyanagar Laboratories is currently marketing its micronutrient fertilizer products through major fertilizer companies that are being marketed under their brand. It is looking to:

- Establishing franchise relationships with fertilizer / agro-input wholesalers and retailers.
- Marketing tie ups with established fertilizer/agro companies who wish to complement and / or fortify their existing fertilizer products / agro-inputs.
- Tie ups with Government bodies / cooperatives.

**Bhagyanagar Laboratories**
**S-12, E E I E, Phase II, Balanagar, Hyderabad, 500 037**
**Telangana, India**
**Tel: +91 40 23078309 / 23073795**
**bhagyalabs@rediffmail.com**




భావన అత్తవారింటికి వచ్చి రెండునెలలు అవుతోంది. మొదటిసారిగా ఇంట్లోకి అడుగుపెట్టిన కోడల్ని అక్కున చేర్చుకొని ఆదరించింది ప్రేమలత. కరోనా కారణంగా కొడుకు రాఘవేంద్రకు వర్క్ ఫ్రం హోం జాబ్ కావటంతో సొంత ఊరు వచ్చాడు. అదే సమయంలో పెళ్లిచూపులు, సంబంధం కుదరటం, పెళ్లి కావటం వెంట వెంట జరిగాయి. తల్లి చెప్పిన భయాలు ఏమీ అత్తవారింట్లో కనిపించలేదు భావనకు. మామగారు బ్యాంక్ మేనేజర్గా, అత్తగారు టీచర్గా రిటైరై వున్నారు.

"మీ మామగారు ఫర్వాలేదు గానీ.. మీ అత్తగారు గట్టి మనిషే.. అయినా ఇక్కడ హైదరాబాదులో ఇల్లు ఉంచుకొని అక్కడికి వెళ్లటం ఎందుకు? మీవారితో చెప్పి హాయిగా హైదరాబాదులో ఉండేట్లుగా ప్లాన్ చేసుకో.. ఎన్నిసార్లుచెప్పినా నీకు అర్థం కాదు" అంటూ ప్రమీలమ్మ భావనతో చెబుతూనే ఉంది. ఆమె భర్త చనిపోయి ఆరు సంవత్సరాలు అయింది. రెండు సంవత్సరాల క్రితం బాగా వున్న ఇంటి అమ్మాయితో కొడుకు పెళ్లి చేయాలనుకుంటే ప్రేమించానంటూ పేద ఇంటి అమ్మాయిని పెళ్లి చేసుకొని అమెరికా వెళ్ళిపోయాడు కొడుకు భాస్కర్. కూతురు అందగత్తె తెలివైనది కావటంతో సంబంధం ఇంటికే వస్తుంది అనుకున్న ప్రమీలమ్మ ఆశ, కోరిక నెరవేరింది. అలాగే వచ్చింది. భావన పెళ్లయి పోయింది.

"గుడ్ మార్నింగ్ భావనా.. లేచావా తల్లీ..! మీ అమ్మగారు రెండుసార్లు ఫోన్ చేశారు.. రాత్రి నీ మొబైల్ హాల్లో పెట్టావు. నీ మొబైల్ మ్రోగుతుంటే మార్నింగ్ చూశాను. మాట్లాడు నాన్నా పాపం..ఒక్కతే వుంటారు కదా..బెంగగా వుందేమో?"

"అలాగే అత్తయ్యగారూ" అంటూతర్వాత కాల్ చేస్తానని తల్లికి మెసేజ్ పెట్టి ఫ్రెష్ చేసుకోవటానికి బాల్కనీలోకి వెళ్ళింది.


* * *

భావన వచ్చిన మూడోరోజే ఆమెను దగ్గర కూర్చోబెట్టుకుని మాట్లాడింది ప్రేమలత.

"అమ్మా..భావనా! ఇలా కూర్చో..నువ్వు ఇక్కడ కొత్తగా ఫీలవకు. ఇది నీ ఇల్లు.. ఇక్కడ నేనెంతో నువ్వూ అంతే. నేను ఈ ఇంటి కోడలిగా వచ్చాను. నువ్వు కూడా అలాగే వచ్చావు. మన ఇంట్లో అత్తగారు ఉండరు. ఓన్లీ కోడళ్లు మాత్రమే ఉంటారు. అమ్మాయి, అల్లుడు, బుల్లి మనవడు, అమెరికాలో ఉన్నారు. మాకళ్లెదురుగా కనిపించేది రాఘవేంద్ర, నువ్వే. మీరిద్దరు ఎంతో ప్రేమగా అన్యోన్యంగా వుండాలి. మనం ఒకరికి మంచి ఉదాహరణగా కనిపించాలి. నువ్వూ ఉద్యోగం చేస్తున్నావు. నీ పని నువ్వు చూసుకో. పనమ్మాయి ఉంది. అన్ని పనులు చేస్తుంది. వంటనేను చేస్తాను"

"అయ్యో.. వద్దు అత్తయ్య గారూ.. వంట చేయడం నాకు వచ్చు. నా వంట కూడా మీరు రుచి చూడండి" చనువుగా అంది భావన.

"శని,ఆదివారాల్లో నీ వంట మేం రుచి చూస్తాం..అదీ మేం నీకు హెల్ప్ చేయటానికి నువ్వు ఒప్పుకుంటే. మామయ్య గారు కూడా చాలా రుచిగా కూరలు చేస్తారు. రాఘవేంద్రకే వంట సరిగా రాదు. అప్పట్లో






# అంతరంగాలు

## కోటమర్తి రాధాహిమబిందు

చాలామంది ఉద్యోగస్తుల్లా మేం ఇద్దరం కూడా కలిసిమెలిసి పనులు చేసుకునే వాళ్లం. ఇప్పటికి మాకు విశ్రాంతి దొరికింది." అలాఅలా అత్తగారు మనసుకు దగ్గరగా మాట్లాడటంతో కొత్త పూర్తిగా పోయి అత్తగారితో చనువు ఏర్పడింది. అమెరికా నుండి మాట్లాడే వదిన గారితో అన్నయ్య గారితో కూడా చాలా త్వరగానే ఎంతో చనువు పెరిగింది.

"మా అమ్మా నాన్నలాగా ఎంతో తక్కువ మంది ఉంటారు భావనా! ఏ విషయంలో అయినా పాజిటివ్ థింకింగ్ ఉంటుంది. మా చిన్నతనం నుండి చూస్తున్నాం కదా.. మా ఇంట్లో ఆనందంగా ఉండటం తప్ప మరొకటి తెలియదు. 'మేం చెప్పినట్లు మీరు నడుచుకోండి.. మీ భవిష్యత్ బాగుంటుంది' అంటూ అమ్మానాన్న ఎన్నెన్నో మాటలు చెప్పేవారు. వాళ్లు ఏది చెప్తే అది విన్నాం..పాటించాం. ఇప్పుడు నేను గాని తమ్ముడు గానీ ఇలా ఉన్నామంటే అదంతా వాళ్లిద్దరి చలువే. ఇప్పటికే అమ్మానాన్న నీకు బాగా అర్థమైవుంటారు. బావగారికి నువ్వంటే ఎంత ఇష్టమో తనకు తమ్ముడు తప్ప చెల్లెలు లేదుకదా.. నిన్ను తన సొంత చెల్లెలుగానే భావిస్తారు'' ఇలా ఎవరు ఏది మాట్లాడినా ఆశ్చర్యం గానే ఉంటుంది భావనకు.. అంతా మంచివాళ్లే.. ఎవరో ఒకరన్నా మరోలా వుండరు. ఒకే కుటుంబంలో అంతా ఇలా ఉండటం చాలా అరుదేమో ? అన్పించేది భావనకు.



* * *

"ఇప్పుడు తీరిందా దొరసానిగారికి?"

"వీలవలేదు..చెప్పు"

"చెప్పేది ఏముంది? ఏదో ఉపాయం చేసి హైదరాబాదు వచ్చే ప్రయత్నం చేయి.. మొద్దు రాచిప్ప.. తెలివే లేదు.. ఇలా పెళ్లిళ్లు అవుతున్నాయి.. అలా వేరు కాపురాలు పెడుతున్నారు. ఎందుకే నీకు ఇంత మంచితనం?"

"అమ్మా.. ప్లీజ్.. ఆ విషయం వదిలేయ్.. ఇంకా ఏమన్నా మాట్లాడు.. నువ్వు బాగున్నావా? ఒకసారి రారాదూ.. అత్తయ్యగారు నిన్ను బాగా అనుకుంటున్నారు"

"నన్ను రమ్మనకు.. ఇక్కడ నాకు బాగానే ఉంది..నాకు ఫ్రెండ్స్ ఉన్నారు చుట్టుపక్కల వాళ్లు ఉన్నారు.. కిట్టి పార్టీ సరదా ఉండనే ఉంది"

"అమ్మా..నువ్వు కాస్తా మారమ్మా.. అన్నయ్యకు వదినకు ఫోన్ చేస్తున్నావా?"

"లేదు.. చెయ్యను.. నీకు తెలవనట్లు కొత్తగా అడుగుతావేం?"

"అమ్మా..వాళ్లతో మంచిగా ఉండమ్మా. అన్నయ్య ప్రతి నెల నీకు ఇరవై వేలు పంపిస్తున్నాడు. డబ్బు కావాలి కానీ వాళ్లు వద్దు.. కదా!"

"డబ్బుపంపొద్దని చెప్పు..మీ నాన్న పెన్షన్ పదివేలు వస్తుంది. అది చాలు నాకు. సొంత ఇల్లు వుంది. నేను నెలకింత పంపమని బిచ్చం కోరలేదే? వాడే పంపిస్తున్నాడు"

"అబ్బబ్బ.. ఎందుకమ్మా.. ఎప్పుడూ ఇలా ఆలోచిస్తూ ఏదేదో మాట్లాడతావు? అన్నయ్య వాళ్లను ఇండియా రమ్మని పిలువమ్మా.. ఎన్నాళ్లు వాళ్లపై నీకు కోపం?"

"వాడు ఎంత గొప్ప సంబంధం వదులు కున్నాడు? ప్రేమప్రేమ అంటూ అది వాడిని బుట్టలో వేసింది. వాళ్ల గురించి నాకు చెప్పకు.. నీకు వాళ్ళతో కనెక్షన్ వుందిగా.. నాకు డబ్బు పంపవద్దని చెప్పు"

"అమ్మా.. ఇలా ఏవో లింకులు పెట్టి మాట్లాడకు. నువ్వు వాళ్లని వదులుకున్నావు. నేను నీలా వదులుకోలేను"

"మీ అత్తగారు మొన్న నాకు ఫోన్ చేసింది. మీ అన్నయ్య, వదినతో వాళ్లు మాట్లాడుతున్నారట కదా.





వాళ్లను ఒకటే పొగిడింది. చాలా చిరాకు అన్పించింది. మన ఇంటి భాగోతం వాళ్లకు చెప్పు.. ఇందులో దాచేది ఏముంది?"


"అమ్మా.. నేను మళ్లీ మాట్లాడుతాను"

"సర్లే.. మీ నాన్నగారిలా అతి మంచితనానికి పోకు" అంటూ కాల్ కట్ చేసిన తల్లి గురించి ఎలా ఆలోచించాలో అర్థం కాకుండా అయింది భావనకు.

* * *

"రేపు మనం మీ ఇంటికి వెళ్తున్నాం" శనివారం సాయంత్రం వంటలో సహాయపడుతూ అత్తగారు అనేసరికి భయపడుతూ చూసింది భావన.

"మామయ్యగారు రాఘవేంద్ర వెళ్దామని అంటున్నారు. నాకు కూడా వెళ్తేనే బాగనిపిస్తుంది. ఒకసారి నువ్వు కూడా అమ్మను చూసినట్లు ఉంటుంది. వీలైతే అమ్మని మనతో రమ్మందాం. కొన్నిరోజులు సరదాగా కలిసుందాం" అత్తగారికి ఏం చెప్పాలో తోచలేదు భావనకు. కాసేపటి తర్వాత తల్లికి ఫోన్ చేసి విషయం చెప్పింది.



"ఒక్కరోజేగావుండేది. వంటమ్మ గార్ని పిలిచి వంట చేయిస్తాలే. నువ్వు పదిరోజులన్నా ఉంటావా?"

"ఇప్పుడు కాదు. ఇంకోసారి వచ్చినప్పుడు ఉంటాను. అమ్మా! ఇలా అంటు న్నానని మరోలా అనుకోకు. వాళ్లతో మంచిగా మాట్లాడు"

"ఇదిగో.. ఇలాంటి మాటలే నాకు నచ్చవు..నీకు మీ నాన్నకు, మీ అన్నయ్యకు ఎప్పుడు బయటివాళ్లే నచ్చుతారు. సరే ఉంటా" తల్లి కాల్ కట్చేసేసరికి చాలా బాధగా అనిపించింది భావనకు.

* * *

తల్లి మర్యాదలు చేయడం చూసి విస్తుపోయింది భావన. ఆ సాయంత్రం దాకా సంతోషంగానే గడిచింది. బయల్దేరేముందు నలుగురికీ బట్టలు పెట్టి ఏమైనా కొనుక్కోమని అల్లుడు, బిడ్డకు పదివేలు ఇచ్చింది. భావన తల్లిని దగ్గరకు తీసుకొని దుఃఖ పడింది. ప్రమీలమ్మ కూడా కళ్లనీళ్లు పెట్టుకుంది.

"మీరు మాఇంటికి వస్తుండండి. మేము కూడా ఇక్కడికి వస్తుంటాం. నేను మిమ్మల్ని చాలాసార్లు రమ్మన్నాను. మీరు రాలేదు. మీరు చాలా మొహమాట స్తులు అని భావన చెప్పింది. కొడుకు, కోడలు దూరంగా వున్నారు. అమ్మాయిని మీరు అప్పుడప్పుడూ కలుస్తూవుంటే అబ్బాయి, కోడలు దూరంగా ఉన్నా రన్న ఫీలింగ్ మీకు రాదు" అంటూ అత్తగారు ఏదో చెప్తుంటే 'నువ్వేం మాట్లాడకు' అన్నట్లుగా తల్లికి సైగ చేసింది భావన. ఆ తర్వాత నలుగురు బయలు దేరారు.

"అమ్మ ఎందుకో బాధ పడుతుంది కదా?" కొద్ది దూరం వచ్చిన తర్వాత అడిగింది ప్రేమలత.

"అదేం లేదు అత్తయ్యగారు"

"చాలామంది ఇళ్లల్లోలాగా మన ఇంట్లో ఎలాంటి రూల్స్ ఉండవు. శని ఆదివారాల్లో మీ ఇద్దరు అమ్మను చూడటానికి వస్తుండండి. రాఘవేంద్రా! వింటు న్నావా?"

"అలాగే అమ్మా..నేను మాట్లాడుతున్నప్పుడు కూడా చాలాసార్లు చెప్పాను. ఏంటో..అత్తయ్యగారు అస్సలు అర్థం కారు"

"అర్థంకారని అలా వదిలేస్తామారా? తెలుసుకోవాలి. నీకు మేమెంతో.. కోడలికి వాళ్లమ్మ అంతే కదా..అమ్మా భావనా.! మా ఇంట్లో నీకు ఇంకా కొత్త పోలేదు. నీకుఏది కావాలన్నా అడుగమ్మా. మేమంతా నీ వాళ్లమే" మామగారు అంటుంటే భావన కళ్లల్లో నీళ్లు నిలిచాయి. తర్వాత డిఫరెంట్ టాపిక్స్ ముగ్గురూ మాట్లాడుతుంటే మధ్య మధ్య మాటలు కలిపింది భావన.

* * *

మూడు వారాలు గడిచాయి. ఆరోజు శుక్రవారం.. అత్తగారు, మామగారు ఏమైనా అనుకుంటారని రాత్రి డిన్నర్ సమయంలో తల్లిని చూడటానికి వెళ్తానని అన్నది భావన. ముగ్గురూ సంతోషపడ్డారు. ఆ విషయం తల్లికి చెప్పింది. పొద్దున్నే బయల్దేరే సమయంలో తల్లి ఫోన్ చేసేసరికి కంగారు పడింది భావన.

"అమ్మా.. ఏంటి.. ఫోన్ చేశావు?"అంటూ అడిగిందో లేదో తల్లి బావురుమంది. "మన ఇంట్లో దొంగలు పడి బంగారం డబ్బు దోచుకుపోయారు. మొత్తం పోయిందే తల్లీ. ఇంకో ఇంట్లో కూడా పడ్డారట. పక్కింటి చలపతిగారు పోలీసులను పిలిచారు

వాళ్లు వచ్చారు. అంతా గోల గోలగా ఉంది. ఎలాగూ.. మీరు బయలు దేరుతున్నారు కదా..మీతో పాటు మీఅత్తగారిని, మామగారిని తీసుకురండి.. సహాయంగా ఉంటారు. వాళ్లతో నేను మాట్లాడనా?" ఆదుర్దాగా అంది ప్రమీలమ్మ.

"వద్దులే నేను చెప్తాను" అంటూ కాల్ కట్ చేసి విషయం ముగ్గురికీ చెప్పింది.కాసేపట్లో కారులో నలుగురు బయల్దేరారు.


* * *

ఇంటి ముందు కారు ఆగటమే ఆలస్యం. కనపడని తల్లి అప్పుడే కనిపించే సరికి చిన్నపాప పరిగెత్తుకొచ్చినట్లుగా ప్రమీలమ్మ పరిగెత్తుకుంటూ వచ్చి కూతుర్ని వాటేసుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. దొంగలోపలికి ఎలావచ్చాడో తెలియలేదని గొంతు మీద కత్తి పెట్టి బెదిరించి దోచుకున్నాడని చెప్పింది. చలపతి వచ్చి ప్రసాదరావు, రాఘవేంద్రలతో మాట్లాడాడు. పోలీసులు దొంగను పట్టుకుంటామని చెప్పారని, అన్నీతాను చూసుకుంటానని, ఏదైనా అవసరం పడితే ఫోన్ చేస్తానని చెప్పాడు. ఆదివారం సాయంత్రం నలుగురితో పాటు ప్రమీలమ్మ కూడా బయల్దేరక తప్పలేదు. ప్రేమలత, ప్రసాదరావు ఆమెతో మాట్లాడి ఒప్పించారు.

* * *

**ఇంటి ముందు కారు ఆగటమే ఆలస్యం. కనపడని తల్లి అప్పుడే కనిపించే సరికి చిన్నపాప పరిగెత్తుకొచ్చినట్లుగా ప్రమీలమ్మ పరిగెత్తుకుంటూ వచ్చి కూతుర్ని వాటేసుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. దొంగలోపలికి ఎలావచ్చాడో తెలియలేదని గొంతు మీద కత్తి పెట్టి బెదిరించి దోచుకున్నాడని చెప్పింది. చలపతి వచ్చి ప్రసాదరావు, రాఘవేంద్రలతో మాట్లాడాడు. పోలీసులు దొంగను పట్టుకుంటామని చెప్పారని, అన్నీతాను చూసుకుంటానని, ఏదైనా అవసరం పడితే ఫోన్ చేస్తానని చెప్పాడు. ఆదివారం సాయంత్రం నలుగురితో పాటు ప్రమీలమ్మ కూడా బయల్దేరక తప్పలేదు. ప్రేమలత, ప్రసాదరావు ఆమెతో మాట్లాడి ఒప్పించారు.**


హిందూ బంధువులందరికి
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది మరియు శ్రీరామనవమి
శుభాకాంక్షలు




వారంరోజులు గడిచాయి. కూతురు చాలా సంతోషంగా కనిపించటం, మిగతా ముగ్గురు చూపించే ప్రేమ ఆప్యాయతకి విస్తుపోసాగింది ప్రమీలమ్మ. అక్కడ ఇరుగుపొరుగు చేరి ఒకరిమీద ఒకరు చాడీలు చెప్పుకోవటం, ఏవో గొడవలు పెట్టుకోవడం, కిట్టీపార్టీలలో భేషజాలతో అంతగా మనశ్శాంతి లేకపోవడం, ఎవరో ఒకరు తనతప్పేదో ఉన్నట్లు నిలదీయటం, ఇక జీవితం అంతా ఇంతేనా? అని అనుకుంటున్న సమయంలో ఏదో కొత్త ప్రపంచంలోకి వచ్చినట్లు అనిపించింది. విశాలమైన మూడు బెడ్ రూమ్‌లు, పెద్ద హాలు, కిచెన్, మూడు వైపులా బాల్కనీలు. చక్కటిగాలి, వెలుతురు. అందమైన ఫ్లాట్. ఎప్పుడూ ఇంట్లో సరదా సందడి. ఆరాత్రి బాల్కనీలో కూర్చున్నప్పుడు ప్రేమలతను అడిగింది ప్రమీలమ్మ.

"హైదరాబాద్ లో ఫ్లాట్ అద్దెకు ఇచ్చారా"

"ఇవ్వలేదు..కరోనా వున్న ఈ రెండు సంవత్సరాలలో అక్కడ కొన్ని నెలలు, ఇక్కడ కొన్ని నెలలు ఉన్నాం. మళ్లీ ఆఫీసులకు రమ్మంటున్నారు కదా.. పిల్లలు వెళ్లాల్సి వస్తుందేమో? చలపతి గారు ఫోన్ చేశారా?"

"లేదండీ.. ఏదో ప్రయత్నాలు చేయడమేగానీ పోయినవి అంత త్వరగా దొరుకుతాయా? బంగారం, డబ్బు పది లక్షలకు పోగొట్టుకున్నాను. నిద్రపట్టటం లేదు. మావారు చిట్టీలు వేసి నగలు చేయించారు. భాస్కరం నెలనెలా పంపే డబ్బు ఇంట్లోనే దాచుకున్నాను"



"మీరు బ్యాంక్‌లో వేసుకుంటే బాగుండేది"

"ఇలా పోవాల్సిన రాత ఉంటే.. అంతమంచి ఆలోచన రాదు కదా! కట్టలు కట్టలుగా డబ్బు అలా కళ్ల ముందు కనపడితే నా కొం

ఎంతో ఇష్టం. మా ఫ్రెండ్స్ చాలామంది అన్నారు లాకర్ తీసుకోండి అని..అంతా నా ఖర్మ.. ఏంటో వదినగారూ! ఎప్పుడూ ఏదో ఒక చిరాకు నాకు ఉండాల్సిందే.. భాస్కర్‌కు ఎంత గొప్ప సంబంధం చూశానో.. ఏదో పెళ్లిలో ఆ పిల్లను చూసి ప్రేమించాడట. మనవాళ్లే అనుకోండి. నా మాట కాదనివాడు ఇలా చేస్తే నాకెంత బాధగా ఉంటుంది చెప్పండి?"

"నిజమే.. నేను కాదనను.. కానీ అన్ని మనకు అనుకూలంగా జరగాలని లేదు కదా..?మా అబ్బాయికి ఎమ్మెల్యే వాళ్ల అమ్మాయిని ఇస్తామని ఎన్నిసార్లు మమ్మల్ని అడిగారో..ఆ అమ్మాయికి ఇలాగే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం. చాలా ఆస్తి ఉంది. ఒక్కతే కూతురు. నిజానికి వాళ్లతో మేము ఎక్కడా సరితూగం. మా ఫ్యామిలీ నచ్చి అమ్మాయిని ఇస్తామన్నారు. మా స్థాయికి తగ్గవాళ్లు మాకు చాలు అనుకున్నాము. నేను చెప్పేది ఏంటంటే.. విషయాలను కాస్తా ఈజీగా తీసుకోవటం నేర్చుకోవాలి. నిజం చెప్పండి మన పిల్లలు మనకు కాకుండా పోతారా? మీరు దూరం పెట్టినా కొడుకు మీదమీకు ప్రేమ లేదా?మనసు గుంజటం లేదా?బాగా ఆస్తి డబ్బు ఉన్నసంబంధం మీరు చూశారు. అతను తన ప్రేమకు ప్రాధాన్యం ఇచ్చాడు. ఇందులో తప్పేందుకు చూశారు మీరు? ముందు ముందు వాళ్లు చాలా సంపాదించుకోగలరు. వాళ్ల ఆనందమే కదా మన ఆనందం. మీరు వాళ్లను దూరం చేయకండి" ఆ తర్వాత ఇద్దరి మధ్య కాసేపు చర్చ జరిగింది.

*  *  *

మొబైల్ చూస్తున్న అత్త గారికి పాద నమస్కారం చేసింది భావన. "అయ్యో.. ఏంటి తల్లీ" అంటూ నవ్వుతూ భావనను లేపి ప్రక్కన కూర్చోపెట్టుకుంది ప్రేమలత.

"మీకు చాలా చాలాథాంక్స్.. రాత్రి అన్నయ్య మాట్లాడాడు. అమ్మ ఫోన్ చేసి వాళ్లను రమ్మన్నదట. వదినతో కూడా మాట్లాడిందట. అన్నయ్య అమ్మకు పోగొట్టుకున్న ఆభరణాలు అన్నీ చేయిస్తానని చెప్పాడు. డబ్బు కూడా ఇస్తాడట. 'ఇక్కడ ఉంటున్నానే గానీ అమ్మ ఒక్కతే ఎలా ఉంటుందో.. అమ్మకు మాపై కోపం ఎప్పుడు పోతుందో అని బెంగ ఉండేది. ఈ విషయంలో అత్తయ్య గారికి నేను బ్రతికినంత కాలం థాంక్స్ చెప్పుకుంటాను' అన్నాడు. మీకు కూడా ఫోన్ చేశానని చెప్పాడు"



"అవునమ్మా..నాతో కూడా మాట్లాడాడు. మనకు దగ్గర్లో ఫ్లాట్ చూడమన్నాడు. కొంటాడట. అమ్మకు ఉన్న కోపంవల్ల మీ పెళ్లికి కూడా రాలేదుగా..పాపం సెలవు దొరకలేదని మాకు ఏదో వంక చెప్పాడు. అక్కడ వదినగారు వాళ్లు క్లోజ్ అయ్యారు కదా. వీళ్లు ఇండియా వస్తున్నారని వాళ్లు బాధపడుతున్నారట. భాస్కర్ చాలాసేపు మాట్లాడాడు"

"మాకు చాలా పెద్ద సహాయం చేశారు అత్తయ్యగారు" చేతులు జోడించింది భావన.


"మనమంతా ఒకటే భావనా! ఈ బంధాలన్నీ మనం జీవించి ఉన్నంత కాలం ఉండేవి. ఒకరికొకరం తప్పక అండగా ఉండాలి. నువ్వెళ్లు భావనా..మనం మాట్లాడుకోవటం మీ అమ్మగారు చూస్తే బాగుండదు"

భావనలేచి తల్లి రూమ్‌లోకి వెళ్ళింది. కుర్చీలో కూర్చుని కన్పించింది తల్లి. "అమ్మా స్నానానికి వెళ్లావు కదా"

"కరెంట్ పోయిందే.. నీళ్లు చల్లగా వున్నాయని" అంటూ లేచి భావనను కౌగలించుకుంది ప్రమీలమ్మ.

"మీ అత్తగారు చాలా మంచిదే. కొద్దిరోజుల్లోనే మన ఇంటి పరిస్థితి మొత్తం మారిపోయింది. చాలా సంతోషంగాఉంది. ఇప్పుడు మీరు మాట్లాడుకున్నదంతా విన్నాను. అన్నయ్యగారు, వదినగారు, అల్లుడుగారు మనకు ఎంత అండగా వున్నారు. నువ్వు చాలా మంచి కుటుంబంలో పడ్డావే. నువ్వు అన్నది నిజమే. కన్నకొడుకు చేదుకానీ వాడు ఇచ్చే డబ్బు మాత్రం తియ్యగా వుంటుందా? నామీద నాకే అసహ్యంగా ఉంది. ఇకనుండి నేను మీ అత్తగారిలా ఉంటాను" భావన వీపు నిమురుతూ ప్రేమగా అంది ప్రమీలమ్మ. ★


జీవితం సకల అనుభూతుల సమ్మేళనం
స్థిత ప్రజ్ఞత అలవరచుకోవడం వివేకి లక్షణం.. అదే ఉగాది తెలిపే సందేశం
మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలతో..
పి సాయి ప్రసాద్, శాస్త్రవేత్త, భాగ్యనగర్


With Best Complimentry from:
Rep.
6301609676
6301635308
Gopal Rathi : 9849042756
Murli Rathi : 9849017688
MANISH'S
DESICCATED COCONUT POWDER
Radha Sarweshwar & Co..
(R.S. & Co.)
15-7-419/2, Begum Bazar, Hyderabad - 500 012. (T.S.)
Branch Office : 15-7-522, Begum Bazar, Hyderabad - 500 012. (T.S.)


శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
ఈ శోభకృత్ నామ వత్సరము
మన భారతాంబికకు మరింత
శోభను కలుగజేయుగాక.
యం.డి.వి. జోగయ్య శర్మ
న్యాయవాది
కర్నూలు




# తెలుగు పాటకు... జయహో!



పదిహేనేళ్ల క్రితం ఆస్కార్ వేదికపై ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ 'స్లమ్ డాగ్ మిలియనీర్స్' చిత్రంలోని 'జయహో..' గీతానికి గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆ పాటను రాసిన గుల్జార్‌తో కలిసి ఆస్కార్‌ను అందుకున్నారు. సరిగ్గా అదే సన్నివేశం పునరావృతం అయ్యింది. ఇప్పుడు అదే ఆస్కార్ వేదికపై ఉన్నది స్వరకర్త కీరవాణి, గీత రచయిత చంద్రబోస్. అయితే ఈ రెండు దృశ్యాల మధ్య ఎంతో తేడా ఉంది. మొదటి సినిమా భారతీయ నేపథ్యంలో తెరకెక్కినా... మనది కాదు. కానీ రెండోది అచ్చతెలుగు సినిమా. దాన్ని నిర్మించింది డీవీవీ దానయ్య కాగా, తెరకెక్కించింది రాజమౌళి. ఇద్దరూ తెలుగు వ్యక్తులు. నూరు శాతం తెలుగు సినిమాకు అంతర్జాతీయ యవనికపై లభించిన అరుదైన, తొట్ట తొలి ప్రతిష్ఠాత్మక గౌరవం ఇది. భారతీయ సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయాల్సిన ఆ సినిమా పేరు 'ఆర్.ఆర్.ఆర్.' (రౌద్రం, రణం, రుధిరం). నిజంగానే ఈ సినిమా కోసం దర్శకుడు రాజమౌళి తన బృందంతో కలిసి రౌద్రం ప్రదర్శిస్తూ, రణం చేసి, రుధిరాన్ని చిందించారు. ఫలితంగా తెలుగు పాటకు ఆస్కార్ జ్యూరీ జయహో అంది!

**తొలి నుండి వివాదాలే!**

తెలుగు సినిమా వెలుగు బావుటా రాజమౌళి. సహజంగా ఆయన తన సినిమా ప్రారంభ సమయంలోనే దాని కథ, కమామీషును వివరించి, ప్రేక్షకులను మానసికంగా సిద్ధం చేస్తారు. 'బాహుబలి' వంటి విజువల్ వండర్ సినిమాను చూసి ఆస్వాదించాలి తప్పితే, కథ విషయంలో లోతుపాతులకు పోవాల్సిన అవసరం ఉండదు. రెండు భాగాలుగా తెరకెక్కిన ఆ సినిమా ప్రథమార్థాన్ని 'బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు?' అనే ప్రశ్నను సంధించి, ద్వితీయార్థంపై ఆసక్తిని కలిగించాడు రాజమౌళి. దేశ ప్రధానితో సహా పలువురు అనేక సందర్భాలలో ఆ మాటలనే ఉదహరిస్తూ వచ్చారు. ఫలితంగా రాజమౌళి స్ట్రేటజీతో 'బాహుబలి: ది కన్‌క్లూజన్' మొదటి భాగం కంటే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత రాజమౌళి రూపొందించిన చిత్రం 'ఆర్.ఆర్.ఆర్.' ఇది రాజమౌళి తెరకెక్కించిన సినిమాలలో అత్యంత వివాదాలకు తెరలేపింది. అటు అల్లూరి సీతారామరాజును, ఇటు కొమరం భీమ్‌ను తలపించే పాత్రలతో 'ఆర్.ఆర్.ఆర్.'ను రూపొందిస్తున్నట్టు రాజమౌళి మొదటే చెప్పేశారు. ఎన్నడూ కలుసుకోని ఈ చారిత్రక పురుషులను కలిసినట్టు తెరపై ఎలా చూపిస్తారు? ఒకరు బ్రిటిషర్స్‌కు, మరొకరు నిజాం నవాబుకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని ఒకే గాటన ఎలా కడతారు? అనే సందేహాలను పలువురు వ్యక్తం చేశారు. కొమరం భీమ్‌ను తలపించే పాత్రధారి ఎన్టీయార్ నెత్తిన ముస్లిం టోపీని పెట్టడం, అల్లూరి సీతారామరాజును తలపించే పాత్రధారి రామ్‌చరణ్‌ను బ్రిటిషర్స్ దగ్గర పనిచేసే జవానుగా చూపించడంతో సినిమా విడుదలకు ముందే పెద్ద వివాదానికి దారి తీసింది. అలానే ఇటు కొమరం భీమ్, అటు అల్లూరి సీతారామరాజుకు చెందిన వారసులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆ వివాదాలన్నింటినీ ఎదుర్కొంటూ ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలై విజయ కేతనం ఎగరేసింది.



సినిమా కథకు సంబంధించిన వివాదాలు ఇలా ఉంటే, ఆస్కార్ నామినేషన్ పొందిన తర్వాత కొత్తగా మొదలైన వివాదాలు అనేకం. చరిత్రను వక్రీకరించిన 'ఆర్.ఆర్.ఆర్.' లాంటి సినిమాను ఆస్కార్ బరిలో నిలపడం ఏమిటనీ కొందరు ప్రశ్నిస్తే, మరికొందరు కమర్షియల్ హిట్ అయిన 'ఆర్.ఆర్.ఆర్.'ను కాకుండా గుజరాతీ చిత్రం 'చెల్లో షో'ను ఎంపిక చేయడాన్ని నిరసించారు. అయితే.. ఆస్కార్ అవార్డును టార్గెట్ చేసిన రాజమౌళి బృందం నిరాశ చెందకుండా ఇతర మార్గాలను ఎంచుకుంది. డైరెక్ట్ నామినేషన్ కోసం ప్రయత్నాలు సాగించింది. అందుకోసం భూమ్యాకాశాలను ఏకం చేసింది. ఈ చిత్రంలోని అగ్ర కథానాయకులతో పాటు, ప్రధాన సాంకేతిక నిపుణులను అమెరికా తీసుకెళ్లి భారీ ప్రచారం చేసింది. కోట్ల రూపాయలను ఖర్చు పెట్టింది. చివరకు అది కూడా వివాదాలకు దారి


Estd: 1980
43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక్ సిమెంట్ పైపుల కంపెనీ
చర్లపల్లి, నల్లగొండ, ఫోన్ : 9440894196
మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
క్రేన్ అద్దెకు లభించును
300MM & NP2, NP3 1200 MM& NP2 NP3
వరకు అన్ని రకాల సైజుల, సిమెంట్ పైపులు లభించును..
గార్లపాటి వెంకటయ్య
మేనేజింగ్ పార్ట్‌నర్


షడ్రుచుల సమ్మేళనం శ్రీశోభకృత్ ఉగాది
సకల విజయాల ప్రాంగణం శ్రీవెంకటేశ్వర
సకల విజయాల శ్రీవెంకటేశ్వర
విద్యార్థులలో విలువలు సంప్రదాయాలు పెంపొందిస్తున్న శ్రీవెంకటేశ్వర
జూ.ఇంటర్-2022లో శ్రీవెంకటేశ్వర సంచలనాలు.
MPC
Jr.INTER-2022
STATE BEST MARK
465
470
MEC
Jr.INTER-2022
STATE BEST MARK
492
500
CEC
Jr.INTER-2022
STATE BEST MARK
491
500
విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక
అధ్యాపకేతర సిబ్బందికి, మిత్రులకు శ్రేయోభిలాషులకు
శోభకృత్ నామ సంవత్సర తెలుగు సంవత్సరాది
ఉగాది మరియు శ్రీరామ నవమి శుభాకాంక్షలు.
INTER COURSES OFFERED
MPC+JEE MAINS, MPC+EAMCET
MEC+CA FOUND, MEC+CIVILS
CEC+CA FOUND, CEC+CLAT/CIVILS
DEGREE
B.Com
BBA+CRT
SEPARATE WING FOR GIRLS & BOYS
Campus Placements in different Organizations
IBM
Cognizant
genpact
ICICI Bank
Deloitte.
WELLS FARGO
SREE VENKATESWARA
GROUP OF COMMERCE COLLEGES
INTER DEGREE CA CIVILS
DILSUKHNAGAR • NARAYANAGUDA • CHAMPAPET
www.svcollegeshyd.com
846699 0303 / 846699 0909




ఆస్కార్ అందుకున్న చంద్రబోస్, ఎం.ఎం. కీరవాణి

తీసింది. 'ఆర్.ఆర్.ఆర్.' మూవీ ఆస్కార్ కోసం చేస్తున్న ప్రచారంతో తాను ఎనిమిది సినిమాలు తీస్తానంటూ ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఓ వేడుకలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కొందరు వాటిని ఖండిస్తే మరికొందరు సమర్థించారు. ఇలా సినిమా ప్రారంభం నుండి నిన్నటి వరకూ 'ఆర్.ఆర్.ఆర్.' ప్రయాణం వివాదాల తోనే సాగింది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే... మార్చి 13వ తేదీ ఉదయం ఆస్కార్ వేడుకలో ఈ సినిమా లోని 'నాటు నాటు...' గీతం బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో అవార్డును అందుకోవడం మరో ఎత్తు.

### కుంభస్థలాన్ని బద్దలు కొట్టాల్సి ఉంది!

చాలామంది 'ఆర్.ఆర్.ఆర్.'లోని పాటకు ఆస్కార్ అవార్డు రాగానే ఈ సినిమాలోని 'ఈ నక్కల వేట ఎంతసేపు కుంభస్థలాన్ని బద్దలు కొడదాం... పదా' అన్న డైలాగ్ గుర్తు చేసుకుంటూ రాజమౌళి బృందం కుంభస్థలాన్ని బద్దలు కొట్టిందని చెబుతున్నారు. నిజానికి కుంభస్థలం అంటే ఇది ఎంత మాత్రం కాదు! అందరిదీ ఒక లెక్క రాజమౌళిది మరో లెక్క!! జాతీయ ఉత్తమ చిత్రంగా 'బాహుబలి'ని నిలబెట్టిన రాజమౌళి... ఆస్కార్‌లో సైతం బెస్ట్ పిక్చర్ మీదనే కన్నేస్తారు తప్పితే ఏదో ఒక కేటగిరిలో అవార్డు అందుకుని తృప్తి పడాలని అనుకోడు. అయితే 'ఆర్.ఆర్.ఆర్.' మూవీని వివిధ కేటగిరిల్లో పోటీకి నిలబెట్టినా.. ఇది బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌కు మాత్రమే నామినేషన్ పొందింది. దాంతో దీన్ని ఎలాగైనా సాధించి, తెలుగు సినిమా సత్తాను విశ్వానికి చాటాలని రాజమౌళి భావించారు. అందుకు అనుగుణంగా పావులు కదిపారు. ఆస్కార్ ముందు జరిగే వివిధ సంస్థల అవార్డులనూ సాధించే పనిలో పడ్డారు.



ఫలితంగా గోల్డెన్ గ్లోబ్‌తో పాటు ఫిల్మ్ క్రిటిక్ వంటి అవార్డులూ 'నాటు నాటు' పాటకు వచ్చాయి. ఆ రకంగా ఆస్కార్ జ్యూరీ సభ్యులను ప్రభావితం చేయగలిగారు. చిత్రమే మంటే... 'నాటు నాటు' పాటకు ఆస్కార్‌లో గట్టి పోటీనే ఎదురైంది. 'టెల్ ఇట్ లైక్ ఎ ఉమెన్', 'బ్లాక్ పాంథర్: ఒకండా ఫరెవర్', 'టాప్ గన్: మార్వెక్', 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఎట్ వన్స్' చిత్రాలలోని పాటలను దాటుకుని 'నాటు నాటు' గీతం ఆస్కార్ అందుకోవడం సామాన్య విషయం కాదు. ఎందుకంటే... ఇందులోని కొన్ని సినిమాలు వివిధ కేటగిరిల్లో అనేక అవార్డులను అందుకున్నాయి. ఈ విషయాన్ని పక్కన పెడితే, రాజమౌళి తదుపరి లక్ష్యం ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు కేటగిరిల్లో ఆస్కార్‌ను అందుకోవడమే! నిజంగా అది జరిగిన రోజున మన తెలుగు దర్శకుడు కుంభస్థలాన్ని కొట్టాడని భావించొచ్చు.

### భారతీయ సినీ చరిత్రలో మైలురాయి

'ఆర్.ఆర్.ఆర్.' సినిమాలోని 'నాటు నాటు' గీతం ఆస్కార్ పురస్కారం పొందడం వెనుక మన వాళ్ల కృషి అటు ఉంచితే, 2023 మార్చి 13వ తేది భారతీయ సినీ చరిత్రలోనే మైలురాయి లాంటిది. ఇంతవరకూ ఏ భారతీయ సినిమాకు దక్కని గౌరవం 'ఆర్.ఆర్.ఆర్.'కు దక్కింది. ఆస్కార్‌ను అందుకున్న భారతీయ సినీ కళాకారులు కొందరు ఉన్నా, మనదేశం రూపొందించిన సినిమాకు అవార్డు రావడం ఇదే మొదటిసారి. అలానే ఆ ఖ్యాతి తెలుగు సినిమాకు దక్కడం మరింత గర్వకారణం. ఇప్పటి వరకూ ఒక లెక్క... ఇక్కడి నుండి మరో లెక్క అనే చందాన భారతీయ సినిమా అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి ఎదగడానికి 'ఆర్.ఆర్.ఆర్.' ఓ రూట్ మ్యాప్‌ను వేసినట్టు అయ్యింది. పట్టుదలతో కృషి చేస్తే, సినిమాలో విషయం ఉంటే ఆస్కార్ అందు కోవడం అసాధ్యం కాదని ఈ సినిమా నిరూపించింది. ఇవాళ భారతీయ సినిమాకు తెలుగు చిత్రసీమ చుక్కానిగా మారింది. 'ఆర్.ఆర్.ఆర్.' సాధించిన ఆస్కార్‌తో అది నిజమని మరోసారి ఖరారైంది. ఈ అవార్డు ఫలితం కేవలం ఈ చిత్ర బృందానికో, సినిమాకో పరిమితం కాదు. భారతీయ సినిమా రంగం మొత్తాన్ని ఇది ప్రభావితం చేస్తుంది. ఇండియన్ మూవీని వరల్డ్ సినిమా చూసే దృష్టి కోణంలోనూ ఇక మీదట మార్పు వస్తుంది. భారతీయ సినిమాలంటే ఆటపాటలే అనే అభిప్రాయం ఒకటి బలంగా ఉంది. అయితే అందులోనే తొలి ఆస్కార్‌ను అందుకున్న మనం మిగిలిన విభాగాల్లోనూ అందు కోవడం పెద్ద కష్టమేమీ కాదు. కాబట్టి 'ఆర్.ఆర్.ఆర్.' వేసిన ఈ తొలి అడుగు... శిఖరాగ్రాన్ని చేరడానికి నాంది. జయహో భారతీయ సినిమా!! ★



వడ్డి ఓంప్రకాశ్ నారాయణ
సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

With Best compliments from :

# COASTAL

## CORPORATION LTD.

(CIN : L63040AP1981PLC003047)

GOVT. OF INDIA RECOGNISED ★ ★ TWO STAR EXPORT HOUSE

Regd. Off.:15-1-37/3, Nowroji Road, Maharanipeta,
Visakhapatnam- 530 002. INDIA
Phone No : 0891-2567118, Fax : 0891-2567132
E-mail : cclinvestors@gmail.com, info@coastalcorp.co.in
www.coastalcorp.co.in

Plant Unit 1 : Marikavalasa (V), Paradesipalem Panchayat, Visakhapatnam Dist.
Plant Unit 2 : P. Dharmavaram Village, S.Rayavaram Mandal, Visakhapatnam Dist.



## శోభకృతము

కం॥ శ్రీకరమై రసకవితా
శీకరమై సర్వజన వశీకరమై శో
భాకరమై నవవర్ష సు
ధాకరముదయించె జాతి ధన్యతగాంచెన్

గీతం॥ నిన్న శుభమై నేడు శోభగ
సన్నజాజుల వాన కురిసెను
గున్నమామిడిపైన రాచిలు
కమ్మ పాడెను పెండ్లి పాటలు

## శోభలతో రావమ్మా! శుభములీయమ్మ

శ్రీకర శుభకర ఉగాదమ్మ
శోభకృత్ నామ యేడాదమ్మ

ఒక్కసారి ఇటుగా రావాలమ్మా
నిక్కమెంతో నీవు చెప్పాలమ్మా

ఆరు రుచులు మాకు సరిపోక
స్వార్థమనే  రుచిని చాలనక
పురాణాలలో పదార్థాలు పట్టుకోని
వాటి నిజ పరమార్థాన్ని వదులుకోని

నిగ్రహం లేక విగ్రహాల
అత్యాశపు అక్రమాల
భౌతిక సంపదే పరమావధిగా
ఆధ్యాత్మికత పనికిరానిదిగా

డబ్బు జబ్బుతో గబ్బు కొడుతూ
నైతిక విలువలకు దెబ్బ కొడుతూ
మనిషన్న వాడి జాడలేదు
మానవత్వానికి నీడ లేదు

ఓ ఉగాదమ్మ చూడమ్మా
మనిషికి దారి చూపమ్మా

కర్మకాండలు పెంచుకుంటూ
జ్ఞాన మార్గాలు తెంచుకుంటూ
విదేశీ సంస్కృతి మంచిదంటూ

నాది నా వారనే మాట వలచి
మనము జనమనే బాట మరచి
సతమతమవుతున్న జనానికి
అజ్ఞాన తిమిరాల భావాలకి
జాతీయ వృక్షాల సమత మమత
చివురు లందించి
సమైక్యభావాల విశ్వశాంతి రాగాల
వసంత కోయిలలను కూయించి
తెలుగు ఇళ్లకు రావమ్మ వెలుగులిచ్చి
మా మనసులు నింపమ్మ
మమతలవిచ్చి




రాఘవ మాస్టారు కేదారి
9741407099

చైత్రమాస శోభలు ఇంటింట మురియ
ధాత్రిపై దరహాస కుసుమాలు విరియ
వేద శుద్ధ చైతన్య తత్వాన్ని  చేర్చి
మధుర భారతీయ అద్వైతాన్ని కూర్చి
గడపగడపకు తెలుగు సంస్కృతితో
మేటి సనాతన ధర్మ జాగృతితో
రావమ్మ రావమ్మ ఉగాదమ్మ
శుభముల శోభలు తేవమ్మా


★

## శోభకృత్ వసంత శుభోదయం



దెసలు ప్రఫుల్లమయ్యెఁదొలి దిక్కున
దోచిన కావివరంగు న
ల్దెసల వినూత్న కాంతి విరు లిమ్ముగ జిమ్మ
విహంగ పంక్తి సా
రస సుమనోజ్ఞ శ్రావ్య మధురధ్వను
లెల్లెడఁ గ్రమ్మ, నయ్యదే

కిసలయమూర్తియై నిలచెఁగెంపు
వసంతము శోభకృత్తునన్
బాలభానుని కిరణ సంస్పర్శచేత
లేతమామిడి చిగురాకు లెర్రవారి
సిగ్గు ముంచెత్త వంచెను శీర్షవితతి,
దొంగ చూపులఁజూరు నాతురత మరల



కం॥ శుభ శోభావత్సరమిది
నభమున ముక్కంటి మనకు అభయమొసంగెన్
విభవ శ్రీ వికసింపగ
ప్రభవించెను తేనె వాన భారతవనిలో


కం। సత్యము ధర్మము శాంతియు
నిత్యము వర్ధిల్లవలెను నిఖిలంబై దాం
పత్యము దివికిని భువికిని
అత్యంత రసాత్మకముగ నామని వేళన్




ప్రొ. ముదిగొండ శివప్రసాద్
విశ్రాంత ఆచార్యుడు


# వస్తున్న వసంతలక్ష్మి






చివుకుల వాసుదేవమూర్తి
9849651444


తెలుగింటి వసంతలక్ష్మిగా
రావాలనిపించటం లేదు-ఎందుకంటే
అప్పుచేసి పప్పు కూడుకి
అలవాటు పడ్డ ప్రజలు - పాలకులు
ఆదమరచి జీవిస్తుంటే
నావైపు చూస్తారా అనిపించింది
సంక్షేమ పథకాల కాంక్షలతో
ఆవురావురుమంటున్న తెలుగువారు
సోమరితనం ఇరుసులో తూగాడుతుంటే
మా మధుమాసపు రాకను ఆదరిస్తారా అనిపించింది
కలుషితమైన వస్తువుల ముసుగులో
కాలంకన్నా వేగంగా పరుగులు తీస్తున్న తెలుగు లోగిళ్లు
ఔషధనిధిని షడ్రుచులతో ప్రకృతితో జత కలిపి
వస్తుంటే మమ్మల్ని పలుకరిస్తారా అనిపిస్తున్నది
ఎత్తులు పైఎత్తుల రచనలో మునిగిన ప్రభువులు



ప్రతిసారిలా వచ్చే కొమ్మల రెమ్మల చాటున కూసే
కోయిల మధురగానం ఆలకిస్తారా అనిపిస్తున్నది
మలినమైన మనసులను సంస్కరించాలని
రుతువుల క్రతువులోని సంస్కృతిని
వివరించాలని మనస్ఫూర్తిగా వస్తున్నా
నిష్క్రమిస్తున్న శిశిరం కొత్త చిగురులకు
స్వాగతిస్తుంటే మనసు రావాలనిపిస్తున్నది
అరవై ఏండ్ల క్రితం వచ్చిన నాకు
కాలం మారలేదు....
మారింది మనుషులు ఇలా ఇలా ఇలా ★

కిసలయమ్ముల మెసపు కోకిలలగాంచి
నాని కాహారమై పల్లనాథరమ్ము
లొనర నల్పును నాని; గాకున్న, క్షుద్ర
కోకిలాళికిc గల క్కక కూజితమ్మె!
ధృతింగొని, చేయిగుళ్ళcదిని
    దిక్కుల నింక మనోజ్ఞ గీతికన్
ఋతువులలో వసంత ఋతువే తలపోగ
    జేడటంచు వి
జ్ఞతc బులకాంకురమ్ముల నిజమ్మునను
    జూటుచూనుండె; పుష్పముల్
లతలc జెలంగెడుం గలకల స్వసమొప్పెను
    మంద మారుతిన్
శోభాయుతముగ వచ్చిన
శోభకృతువత్సరమ్ము శుభము లొగుచున్
ప్రాభవ, ప్రస్ఫుటిత మహ
ద్వైభవ శోభాయమానందబగుగాతన్

– సుదేవ్

(22.03.1963 జాగృతి ఉగాది సంచిక నుంచి)





# శ్రీ శోభకృత్ నామ సంవత్సర రాశిఫలాలు




సింహంభట్ల సుబ్బారావు


6300674054


ఈ సంవత్సరం రాజు బుధుడు, మంత్రి, మేఘాధిపతి శుక్రుడు, సేనాధిపతి, అర్ఘ్యాధిపతి గురుడు, పూర్వ సస్యాధిపతి చంద్రుడు, ధాన్యాధిపతి శని, రసాధిపతి బుధుడు, నీరసాధిపతి చంద్రుడు అయ్యారు. రాజు, మంత్రితో సహా అధిక గ్రహాలు శుభులే కావడంతో పరిపాలన సాఫీగా సాగిపోతుంది. దేశంలో కొన్ని వివాదాలు పరిష్కారమై ప్రజల మధ్య సయోధ్య ఏర్పడుతుంది. ఆర్థికంగా మరింత బలం పుంజుకుంటుంది. అలాగే, పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగి ధరలు అందుబాటులో ఉంటాయి. ఇక బంగారం, వెండి సహా కొన్ని లోహాల ధరలు మరింత పెరుగుతాయి. పచ్చని ధాన్యాలు విశేషంగా పండుతాయి. అపరాల ధరలు కూడా అందుబాటులోకి వస్తాయి. అయితే వంటనూనెలు, చమురు ధరలు మాత్రం పెరిగే సూచనలున్నాయి. ఇక పశుపాలకుడు బలరాముడు, పశు సంరక్షకుడు శ్రీకృష్ణుడు కావున పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయి. పాడిపరిశ్రమ విశేష ప్రగతి కలిగి ఉంటుంది. పాల ఉత్పత్తులు అధికంగా ఉంటాయి.

ఇక వర్షాలు కూడా సమతూకంగా కురుస్తాయి. వర్షలగ్నం వృశ్చికం, జలలగ్నం కన్య అయినది. ఈ లగ్నాలకు కేంద్ర కోణములందు శుభగ్రహాలు, శుభదృష్టి కలిగి ఉండడం వల్ల సుభిక్షం, ధన, ధాన్య వృద్ధి ఉంటుంది.

పశ్చిమ ప్రాంతంలో కొంతకాలం దుర్భిక్ష పరిస్థితులు నెలకొంటాయి. తూర్పు ప్రాంతంలో సమతూకంగా పరిస్థితులు ఉంటాయి. ఇక దక్షిణ దేశమందు పాలకులు మారడం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహాయ సహకారాలు నామమాత్రంగా ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో ఊహించని ఖనిజసంపదలు వెలుగులోకి వస్తాయి. అలాగే, ఇరుగు పొరుగు దేశాలలో శాంతిసామరస్యాలకు మన పాలకులు విశేష కృషి చేస్తారు. శాస్త్రసాంకేతిక రంగాలలో మన దేశం మరింత అభివృద్ధి సాధించే దిశగా సాగిపోతుంది. కొన్ని ప్రాంతాలలో ప్రజలకు వివిధ వ్యాధులు సోకి అలజడిగా ఉంటుంది. గురుడు మేషరాశి సంచారం వల్ల దేశానికి, ప్రజలకు మరింత మేలు కలుగుతుంది. అలాగే, శని కుంభరాశి సంచారం వల్ల అన్ని విధాలా మేలు చేకూరుతుంది. నవనాయకుల్లో అధికంగా శుభులే కావడం విశేషం. రాజకీయ వైషమ్యాలు, ప్రజాసమస్యలు తగ్గి అభివృద్ధిపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరిస్తాయి. భూకంపాలు, తుపానులు మాత్రం కొంత ఆందోళన కలిగిస్తాయి. వ్యాపారాలు, వాణిజ్యరంగాల వారికి ధరలు తగ్గినా లాభాలకు లోటు రాదు. వ్యవసాయదారులు పంటలపై పెట్టుకున్న ఆశలు ఫలిస్తాయి. రాజకీయవర్గాలలో పరస్పర వివాదాలు, పార్టీల మార్పు వంటివి ఉంటాయి.

కార్తీక, మార్గశిర మాసాలలో రాజకీయ సంక్షోభ పరిస్థితులు రావచ్చు. కళారంగం వారు విశేషమైన కీర్తిప్రతిష్ఠలు పొందుతారు. సాఫ్ట్‌వేర్, రియల్ ఎస్టేట్ రంగాలు పూర్వవైభవం పొందుతాయి. వైద్య, సేవారంగాల వారికి విశేష కీర్తి దక్కుతుంది. సరికొత్త పరిశోధనలతో శాస్త్రవేత్తలు ఇతర దేశాలతో పోటీ పడతారు. సాధారణ వృత్తుల వారికి సైతం ఇబ్బందులు తొలగుతాయి. శ్రావణం, భాద్రపద మాసాలలో మరిన్ని అవినీతి వ్యవహారాలు వెలుగులోకి రావచ్చు. దీనివల్ల కొందరికి



చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి నూతన తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుంది. ఆ రోజు ఉగాది పండుగ జరుపుకోవడం తెలుగు ప్రజల ఆనవాయితీ. తెలుగువారు చాంద్రమానం పాటిస్తుండగా, తమిళులు సౌరమానం పాటిస్తూ ఈ పండుగ జరుపుకుంటారు. పంచాంగ శ్రవణం ద్వారా ఆ ఏడాది దేశ కాలమాన పరిస్థితులు, జాతక విశేషాలు తెలుసుకుని బంధుమిత్రులతో ఆనందంగా గడపడం, కొత్త నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఉగాది రోజున పాటిస్తారు. చాంద్రమాన ప్రకారం ఈ సంవత్సరాన్ని శ్రీ శోభకృత్ నామ సంవత్సరంగా పిలుస్తారు. ప్రభవాది 60 సంవత్సరాల్లో 37వది శ్రీ శోభకృత్ నామ సంవత్సరం. అధిపతి రవి. సూర్యభగవానుని పూజించిన తేజస్సు, ఆరోగ్యం కలుగుతాయి. అలాగే శోభకృత్ నామ సంవత్సరాధిపతి శుక్రుడు. ఈ శుక్రుని ఆరాధించిన సుఖసంపదలు, తేజస్సు, కీర్తి దక్కుతాయి.

### పుష్కర నిర్ణయం

శ్రీ శోభకృత్ నామ సంవత్సర వైశాఖ శుక్ల విదియ, శుక్రవారం అనగా 21.04.23వ తేదీ

## ఉగాది కృత్యం

తెల్లవారు ఝామున గం.5.16 ని.లకు తెల్లవారితే శనివారం దేవగురుడు బృహస్పతి మిత్రస్థానమైన మేషరాశిలో ప్రవేశంతో గంగానదీ పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇవి 12 రోజుల పాటు జరుగుతాయి. ఈ కాలంలో దానధర్మాలు, స్నానాదులు పుణ్యఫలాన్నిస్తాయి.

### గ్రహణాలు

ఈ ఏడాది ఆశ్వయుజ పౌర్ణమి అనగా 28.10.23వ తేదీ శనివారం రాత్రి 1.05 గంటలకు రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సంభవిస్తుంది. ఇది అశ్వని నక్షత్రంలో వస్తున్నందున ఈ నక్షత్రం వారితో పాటు, మేషరాశి వారు చూడరాదు. వీరు తగు పరిహారాలు పాటించాలి. గ్రహణ మోక్షకాలం గం. 2.23 ని.లకు.

### మకర సంక్రాంతి

శ్రీ శోభకృత్ నామ సంవత్సర పుష్య శుక్ల చవితి సోమవారం, అనగా 15.01.24వ తేదీ ఉదయం గం.8.26 ని.లకు రవి మకరరాశి ప్రవేశం. ఇదే



పదవీవియోగం కలిగే సూచనలున్నాయి. అలాగే, ఉత్తర, ఈశాన్య ప్రాంతాలలో రైలు, రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశాలున్నాయి. మొత్తం మీద ఈ సంవత్సరం శుభఫలితాలే అధికంగా ఉంటాయి. ప్రజలు సుభిక్షంగా జీవించే పరిస్థితులు ఏర్పడవచ్చు.

**మేషం : ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-3, అవమానం-1**

గురుడు జన్మరాశి సంచారం సానుకూల ఫలితాలు ఇస్తుంది. కొన్ని ఒత్తిళ్లు, ఆరోగ్య సమస్యలు, వివాదాలు ఎదురైనా ప్రభావం తక్కువే. ఇక అక్టోబర్ వరకు గురు, రాహువుల కలయికతో గురు ఛండాలయోగం వల్ల మానసికంగా అశాంతి. కుటుంబంలో కొన్ని సమస్యలు ఎదుర్కొంటారు. ఆత్మవిశ్వాసం, మనోనిబ్బరంతో ముందడుగు వేస్తారు. మీ సమర్థతతో గౌరవప్రతిష్ఠలు సంపాదించుకుంటారు. ఇక శని లాభస్థానంలో సంచారం అన్నివిధాలా లాభదాయకమే. పొదుపు మార్గాలు పాటిస్తారు. అక్టోబర్ 30 వరకు జన్మరాహువు, సప్తమంలో కేతువు కారణంగా మానసిక ఆందోళన. అత్యంత ఆప్తుల మధ్య విభేదాలు రావచ్చు. పరస్పర అవగాహన, సర్దుబాట్లతో మసలుకోవడం మంచిది. తదుపరి పరిస్థితులు మెరుగుపడతాయి. ఆదాయానికి ఈ ఏడాది ఇబ్బందులు ఉండవు. స్థిరాస్తుల సమీకరణ ఫలిస్తుంది. వారసత్వ ఆస్తులు దక్కించుకుంటారు. నిలిచిన ఇంటి నిర్మాణయత్నాలు కార్యరూపం దాలుస్తాయి. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తారు. సమాజసేవ, ధార్మిక కార్యక్రమాలలో మీ వంతు పాత్ర పోషిస్తారు. ఏ కార్యక్రమమైనా పూర్తి చేసే వరకూ విశ్రమించరు. మీ ఆలోచనలు ఇతరులకు ఉపయుక్తం కావచ్చు. మహిళలకు అన్నింటా విజయాలు. వ్యాపారులు లాభాలు పెంచుకునేందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగుతారు. ఉద్యోగులకు వృత్తి నైపుణ్యం పెరిగి గుర్తింపు లభిస్తుంది. వీరి పనితీరుని అధికారులు ప్రశంసిస్తారు. కొందరికి పదోన్నతులు కలుగవచ్చు. వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభిస్తాయి. అనూహ్యంగా పెట్టుబడులు సమకూరతాయి. పారిశ్రామికవేత్తలు మునుపటి కంటే చురుగ్గా అడుగులు వేస్తారు. రాజకీయవేత్తలకు పదవులు దక్కి ఉత్సాహంగా గడుపుతారు. క్రీడాకారులు, కళాకారులు చేజారిన అవకాశాలు తిరిగి దక్కించుకుంటారు. వీరికి కొన్ని అవార్డులు, పురస్కారాలు రావచ్చు. జూన్ 17 నుండి శని వక్రగతిలో సంచారం వల్ల నాలుగు నెలలు కొన్ని అనుకోని సంఘటనలు, ఆరోగ్య సమస్యలు ఎదురైనా దృఢదీక్షతో మసలుకోండి. ద్వితీయార్థంలో వివాహ యత్నాలు కలిసివస్తాయి. చైత్రం, వైశాఖం, ఆషాఢం, మార్గశిరం, మాఘ మాసాలు మరింత అనుకూలం. హనుమాన్ ఛాలీసా, ఆదిత్య హృదయం పఠించాలి.

**వృషభం : ఆదాయం-14, వ్యయం-11, రాజపూజ్యం 5, అవమానం-1**

ఈ ఏడాది సమస్థాయిలో ఫలితాలు ఉంటాయి. ఏప్రిల్ 21 వరకు గురుడు విశేష శుభుడు. తదుపరి సాధారణ ఫలితాలు ఉంటాయి. శని అంతా శుభఫలితాలు ఇస్తాడు. రాహుకేతువులు అక్టోబర్ 31వ తేదీ నుండి శుభదాయకమైనవిగా ఉంటాయి. ఆకస్మికంగా తీసుకునే నిర్ణయాలను పునఃపరిశీలిస్తారు. విలాసాలు, వేడుకలకు అధిక మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు క్రమేపీ అనుకూలిస్తాయి. ద్వితీయార్థంలో స్థిరాస్తులు, ఖరీదైన వాహనాలు కొనుగోలు చేస్తారు. ఇంటి నిర్మాణాలు తిరిగి కొనసాగిస్తారు. విద్యార్థుల కృషి ఎంతో ఉపకరిస్తుంది. ఇతరుల పట్ల సామరస్యంగా మెలుగుతూ కార్యాలను చక్కదిద్దుకుంటూ వెళ్లడం మంచిది. ప్రథమార్థంలో ఆరోగ్యం



రోజు మకర సంక్రాంతి పండగ.

**మూఢములు**

**గురు మూఢమి:** చైత్ర శుక్ల అష్టమి బుధవారం అనగా 29.03.2023వ తేదీ సా. 5.01 గంటలకు గురుమూఢమి ప్రారంభం.

వైశాఖ శుక్ల షష్ఠి మంగళవారం అనగా 25.04.23వ తేదీ మూఢమి ముగుస్తుంది.

**శుక్ర మూఢమి:** అధిక శ్రావణ బహుళ అష్టమి మంగళవారం, అనగా 08.08.23వ తేదీ ప. 1.59 గంటలకు శుక్రమూఢమి ప్రారంభం.

నిజశ్రావణ శుక్ల తదియ, శుక్రవారం, అనగా 18.08.23వ తేదీ రా. 7.20 గంటలకు మూఢమి ముగుస్తుంది.

(ఈ కాలాల్లో సాధారణ కార్యక్రమాలు మినహా వివాహాది శుభ ముహూర్తాలు ఉండవు.)

**అధిక మాసం**

ఈ ఏడాది శ్రావణ మాసం అధికమాసమైంది. అధిక మాసంలో శుభకార్యాలు ఉండవు. నిజ శ్రావణ మాసంలోనే శుభముహూర్తాలు ఉంటాయి. (జూలై 18వ తేదీ నుండి ఆగస్టు 16వ తేదీ వరకూ అధిక శ్రావణం. 17.08.23 నుండి సెప్టెంబర్ 18వ తేదీ వరకూ నిజశ్రావణ మాసం)

**కర్తరీ నిర్ణయం**

వైశాఖ పౌర్ణమి శుక్రవారం అనగా 05.05.23న డొల్లు కర్తరి ప్రారంభం.

వైశాఖ బహుళ షష్ఠి గురువారం అనగా 11.05.23వ తేదీ తెల్లవారు ఝామున 4.12 గంటలకు (తెల్లవారితే శుక్రవారం) నిజకర్తరి (అగ్ని) ప్రారంభం.

జ్యేష్ఠ శుక్ల దశమి సోమవారం, అనగా మే 29వ తేదీ ప. 1.22 గంటలకు కర్తరి త్యాగమగును. ఈ కాలంలో ఇళ్ల నిర్మాణాలు వంటివి చేయరాదు. ★






కొంత ఇబ్బంది కలిగిస్తుంది. కాగా క్రమేపీ స్వస్థత చేకూరుతుంది. కొందరికి విదేశీ విద్య, ఉద్యోగావకాశాలు రావచ్చు. కళాకారులకు ఈ ఏడాది అద్భుతమైన అవకాశాలు దక్కుతాయి. క్రీడాకారులు, రచయితల ఆశలు ఇంతకాలానికి నెరవేరవచ్చు. వ్యాపారులు తమ లావాదేవీల విస్తృతి కోసం మరింత కృషి చేస్తారు. పెట్టుబడులకు ఎటువంటి లోటు ఉండదు. ఉద్యోగస్తులు తమపై పడిన అదనపు భారాన్ని తగ్గించుకుంటారు. రాజకీయవేత్తలు, పారిశ్రామిక రంగం వారి చిరకాల స్వప్నం నెరవేరవచ్చు. అయితే ప్రథమా ర్థంలో కొన్ని ఇబ్బందులు ఎదురు కావచ్చు. వివాహాది శుభకార్యాలు ద్వితీయార్థంలో కలిసి వస్తాయి. వ్యవసాయదారులు మునుపటి కంటే లాభపడతారు. వైద్యులు, సాంకేతిక, పరిశోధనా రంగాల వారిలో మరింత భరోసా ఏర్పడుతుంది. జ్యేష్ఠం, శ్రావణం, మార్గశిరం, మాఘ మాసాలు బాగా కలిసివస్తాయి. వీరు రాహు, కేతువులకు జపాలు వంటి పరిహారాలు చేయాలి. దుర్గామాతకు పూజాదికాలు నిర్వహించాలి.

## మిథునం: ఆదాయం -2, వ్యయం-11, రాజపూజ్యం-2, అవమానం-4

వీరికి సంవత్సరమంతా శుభదాయకమే. ఏ కార్యక్రమం చేపట్టినా తిరిగి చూడకుండా విజయాలు సాధిస్తారు. ఆదాయం మరింతగా మెరుగుపడుతుంది. రావలసిన బాకీలు చాలా వరకూ వసూలవుతాయి. శుభకార్యాలకు డబ్బు విరివిగా ఖర్చు చేస్తారు. మీపట్ల వ్యతిరేక భావాలు కలిగిన వారు కూడా స్నేహహస్తం అందిస్తారు. ఆస్తి వ్యవహారాలలో అనూహ్యంగా ఒప్పందాలు



ఖరారు చేసుకుంటారు. వాహనాలు, ఇళ్లు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహ యత్నాలు ఫలించి బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. తండ్రి తరఫు నుండి ధన, ఆస్తి లాభ సూచనలు ఉండవచ్చు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కే అవకాశం. ఒక వ్యక్తి మీకు ఇతోధికంగా సహాయపడవచ్చు. వ్యాపారులకు పెట్టుబడులకు ఢోకాలేదు. లాభాలు విశేషంగా అందుతాయి. ఉద్యోగులపై విమర్శలు, అభియోగాలు తొలగుతాయి. ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారు. పారిశ్రామికవేత్తలు, సాంకేతికవర్గాల వారు విజయాలు సాధిస్తారు. క్రీడాకారులు పడిన శ్రమ వృథా కాదు. వైద్యులు, న్యాయవాదులు, పరిశోధకులకు శుభదాయకమే. కళాకారుల సుదీర్ఘ ప్రయత్నాలు కొన్ని ఫలిస్తాయి. వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభదాయకమే. రాజకీయవర్గాలకు ద్వితీయార్థంలో కొన్ని పదవులు వరించవచ్చు. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు సాధిస్తారు. కొద్దిపాటి రుగ్మతలు ఇబ్బంది కలిగించవచ్చు. అయితే వెనువెంటనే ఉపశమనం లభిస్తుంది. చైత్రం, జ్యేష్ఠం, శ్రావణం, ఆశ్వయుజం, పుష్య మాసాలు విశేషంగా కలసివస్తాయి. వీరు సుందరకాండ పారాయణం చేయడం మంచిది.

## కర్కాటకం: ఆదాయం -11, వ్యయం-8, రాజపూజ్యం-5, అవమానం-4

వీరికి అష్టమశని ప్రభావం అధికంగా ఉంటుంది. గురుబలమే వీరికి శ్రీరామరక్ష అని చెప్పవచ్చు. అలాగే, రాహు, కేతువులు కూడా మిశ్రమ ఫలితాలు ఇస్తారు. కొన్ని విషయాలలో ఆవేశాలు, భావోద్వేగాలకు లోనవుతారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులు, కుటుంబ సభ్యులతో సఖ్యతకు కొంత విఘాతం కలిగే అవకాశాలు. అష్టమ శని ఫలితంగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉండాలి. అలాగే, ప్రతి కార్యక్రమంలోనూ మరింత జాగ్రత్తలు పాటించాలి. తొందరపాటు నిర్ణయం తీసుకోరాదు. గురుబలం వల్ల ఆదాయానికి లోటు లేకుండా జీవితాన్ని నడిపిస్తారు. అలాగే, శుభకార్యాలపై ఖర్చులు చేయాల్సి వస్తుంది. చర, స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలలో సఫలమవుతారు. వ్యాపారస్తులు కొత్త వ్యాపార సంస్థల ఏర్పాటులో ఆచితూచి వ్యవహరించాలి. బ్యాంకు రుణాల నుండి కొంత ఉపశమనం లభిస్తుంది. ఉద్యోగులకు మరింత పనిభారంతో పాటు, అధికారుల నిఘా పెరుగుతుంది. పారిశ్రామిక, శాస్త్రసాంకేతిక రంగాల వారు కొంత నిదానంగా ముందుకు సాగితే విజయాలు సాధించగలుగుతారు. క్రీడాకారులు, రాజకీయ నాయకులకు మొదట్లో కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొన్నా ద్వితీయార్థంలో కొత్త ఆశలు చిగురిస్తాయి. కళాకారులు ఈ సంవత్సరం కొంత భిన్నమైన వైఖరితో అందరినీ ఆకట్టుకుంటారు. రైతులకు మొదటి పంట కంటే రెండవ పంట లాభసాటిగా ఉంటుంది. అనుకున్న పెట్టుబడుల్లో కొంత జాప్యం తప్పదు. విద్యార్థులకు గురుని అనుకూలస్థితి ఉపకరిస్తుంది. న్యాయ, వైద్య, పరిశోధనారంగాల వారికి మిశ్రమ ఫలితాలు ఉండవచ్చు. చైత్రం, వైశాఖం, శ్రావణం, మాఘ మాసాలు కొంత అనుకూలిస్తాయి. వీరు శనికి తైలాభిషేకం, జపాలు చేయించాలి. అలాగే, ఆంజనేయ స్వామిని పూజించండి.

## సింహం: ఆదాయం -14, వ్యయం-2, రాజపూజ్యం-1, అవమానం-7

గురుబలం అధికంగా కలిగి ఉంటారు. అక్టోబర్ నుండి రాహు, కేతువులు అనుకూలించరు. ఆర్థికంగా కొంత అనుకూలత ఉన్నా ఏదో ఖర్చు ఎదురవుతూనే ఉంటుంది. పోటీపరీక్షల్లో అవలీలగా విజయం సాధిస్తారు. ఇతరులకు సలహాలు ఇచ్చేందుకు సిద్ధపడతారు. వివాహాది శుభకార్యాల నిర్వహణపై సంబంధిత వ్యక్తులతో చర్చలు సాగిస్తారు. మీ శుభసంకల్పాలు నెరవేరే సమయం. అయితే కొంత శ్రమ తప్పకపోవచ్చు. ఇంటి నిర్మాణాలు ద్వితీయార్థంలో కలసివస్తాయి. అయితే శని ప్రభావం, అక్టోబర్ నుండి రాహు, కేతువుల ప్రభావం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు మరింత అప్రమత్తంగా మెలగాలి. జీవిత భాగస్వామితో కలహాలు, వీరి మధ్య కొంత ఎడబాటు తప్పకపోవచ్చు. మీతో సన్నిహితంగా మెలిగిన వారే సమస్యలు సృష్టించే వీలుంది. వ్యాపారులు కష్టపడినా ఆశించినంతగా లాభాలు అందుకోలేరు.



శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
రంగారెడ్డి జిల్లా కోర్టుల
న్యాయవాదుల సంఘం
అధ్యక్ష పదవికి జరుగుతున్న
ఎన్నికలో నాకు మద్దతు ఇచ్చి
గెలిపించవలసిందిగా
సభ్యులకు సవినయంగా
మనవి చేస్తున్నాను.
అధ్యక్ష అభ్యర్థి
వై. కొండల్‌రెడ్డి
ప్రభుత్వ మాజీ న్యాయవాది,
రంగారెడ్డి జిల్లా
9848296495
పోలింగ్ తేది: 31-03-2023




శ్రీ శోభకృత్ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
డాక్టర్ దిలీప్ కిలారి
B.E.(Civil). L.L.B., MBA, Ph.D,. న్యాయవాది
లోకసభ కంటెస్టెడ్, బిజెపి, తెలంగాణ కార్యకర్త
కార్యాలయము తార్నక, సికింద్రాబాద్




ఉద్యోగస్తులు విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందుకు సాగాలి. రాజకీయవేత్తలు, పారిశ్రామికవర్గాల వారు తమకు తామే సమస్యలు సృష్టించుకునే వీలుంది. తొందరపాటు వీడడం మంచిది. వైద్యులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు గుర్తింపు పొందినా ఏదో ఒక వివాదాన్ని ఎదుర్కొంటారు. కళాకారులకు పరీక్షాసమయం. వ్యవసాయదారులకు మొదటి పంట కలసి వస్తుంది. చైత్రం, జ్యేష్ఠం, శ్రావణం, ఆశ్వయుజం, మార్గశిర మాసాలు విశేషంగా కలసివస్తాయి. శనీశ్వరునికి పరిహారాలు. రాహుకేతువులకు అక్టోబర్ 31 నుండి పరిహారాలు చేయాలి.



## కన్య : ఆదాయం-2, వ్యయం-11, రాజపూజ్యం-4, అవమానం-7

శని మినహా గ్రహాల స్థితిగతులు అంతగా అనుకూలం కాదు. గురుడు ఏప్రిల్ 21 నుండి అష్టమస్థితి సంచారం, రాహువుతో కలయిక మరింత క్లిష్టంగా ఉండే అవకాశం. ఇక శని సంచారం శుభఫలితాలు ఇస్తుంది. మొత్తానికి వీరు కొన్ని శుభఫలితాలు పొందినా ఇబ్బందులు కూడా ఎదుర్కోవలసి వస్తుంది. నిరుద్యోగ యువతకు ఉద్యోగలాభం. ఆదాయపరంగా కొంత ఇబ్బంది కలిగినా ఏదో విధంగా అవసరాలు తీరతాయి. బంధువులు, స్నేహితుల మనోభావాలను గుర్తించి మసలుకోవడం అవసరం. ఒక పరిచయస్తుని ద్వారా అందిన సమాచారం కొత్త ఉత్సాహాన్నిస్తుంది. రైస్ మిల్లర్లు, ఫైనాన్స్ రంగంలోని వారికి అనుకూల పరిస్థితులు. ఇంటి నిర్మాణాల్లో జాప్యం లేకుండా పూర్తి కాగలవు. ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో అష్టమంలో గురుచండాల యోగం వల్ల ముఖ్యమైన వ్యవహారాలలో తొందరలేకుండా ముందుకు సాగాలి. ఆరోగ్యంపై ఎక్కువగా శ్రద్ధ వహించడం మంచిది. వ్యాపారులు లాభాలతో పాటు కొన్ని వివాదాలు కూడా కొని తెచ్చుకుంటారు. భాగస్వాములతోనే విభేదాలు రావచ్చు. ఉద్యోగస్తులు విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందుకు వెళ్లడం మంచిది. వీరిపై అధికారుల అజమాయిషీ ఉండే సూచనలు. పారిశ్రామికవేత్తలు, రాజకీయ వర్గాలు సమస్యలతోనే గడుపుతారు. కళాకారులు, క్రీడాకారులు అవకాశాలు చేజేతులా పోగొట్టుకుంటారు. సాంకేతికరంగం, వైద్యులు, శాస్త్రవేత్తలకు కొంత అనుకూలంగానే ఉంటుంది. వ్యవసాయదారులకు రెండు పంటలూ సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు శ్రమతో కొన్ని విజయాలు అందుకుంటారు. మహిళలకు ఇబ్బందికర పరిస్థితులు తప్పవు. జ్యేష్ఠం, ఆషాఢం, మార్గశిరం, పుష్యమాసాలు మరింత కలసివస్తాయి. శని, గురుడు, రాహు, కేతువులకు పరిహారాలు చేయడం మంచిది.






## తుల : ఆదాయం-14, వ్యయం-11, రాజపూజ్యం-7, అవమానం-7

ఏప్రిల్ 21 నుండి గురుసంచారం, అక్టోబర్ 31 నుండి రాహువు సంచారం అనుకూలం. శని సంచారం మిశ్రమ ఫలితాలు ఇస్తాడు. చిత్ర విచిత్రమైన రీతిలో వ్యవహారాలు చక్కదిద్దుతారు. గురుబలం వల్ల అనుకున్నది సాధించాలన్న పట్టుదల పెరుగుతుంది. ఖ్యాతి, గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. చాకచక్యంగా మీలోని కార్యదక్షతను నిరూపిస్తారు. ఆర్థికంగా అభివృద్ధి కనిపిస్తుంది. దీర్ఘకాలిక రుణబాధలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగార్థులు ఉద్యోగాలు పొందుతారు. శుభకార్యాలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖరీదైన వాహనాలు, ఇల్లు కొనుగోలు చేస్తారు. శని సంచారం కొంత వ్యతిరేకంగా ఉండవచ్చు. బంధువులు, మిత్రులతో అకారణంగా విభేదాలు రావచ్చు. అవివాహితులకు వివాహయోగం. విద్యార్థులకు మరింత శ్రద్ధ అవసరం. వ్యాపారులు కొత్త భాగస్వాములతో జతకడతారు. లాభనష్టాలు సమతూకంగా ఉంటాయి. ఉద్యోగస్తులకు విశేష గుర్తింపు లభిస్తుంది. పదోన్నతులు కూడా లభించవచ్చు. పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలకు శుభదాయక కాలం. కళాకారులకు మరిన్ని అవకాశాలు అవలీలగా దక్కుతాయి. రాజకీయవేత్తలు, క్రీడాకారులకు ప్రజాదరణ పెరుగుతుంది. వ్యవసాయదారులు రెండు పంటలూ లాభిస్తాయి. ఆషాఢం, శ్రావణం, మార్గశిరం, మాఘ మాసాలు విశేషంగా కలసి వస్తాయి. శనీశ్వరునికి, రాహువునకు పరిహారాలు చేయించుకోవడం మంచిది.



## వృశ్చికం : ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-3, అవమానం-3

ఈ రాశి వారికి అర్ధాష్టమ శని ప్రభావం మినహా, మిగతా గ్రహాలన్నీ శుభఫలితాలు ఇస్తాయి. గురుని అనుకూలత వల్ల ఆర్థికంగా విశేషంగా కలసి వస్తుంది. సంతాన రీత్యా శుభవార్తలు. ఉద్యోగ లాభాలు సంతోషం కలిగిస్తాయి. మీ సమర్థత, నైపుణ్యం అందరూ గుర్తించే సమయం. ఆపదలో ఉన్న వారికి చేయూతనిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. సుదీర్ఘ నిరీక్షణ ఫలిస్తుంది.బంధువులతో సత్సంబంధాలు మరింత పటిష్టమవుతాయి. చర, స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఎన్నడూ ఊహించని వారితో పరిచయాలు ఏర్పడతాయి. గృహం, వాహనాలు కొంటారు. రాహుకేతువుల ప్రభావం మిశ్రమ ఫలితాలు ఇస్తుంది. ఇక అర్ధాష్టమ శని ప్రభావం వల్ల ఆత్మవిశ్వాసం తగ్గి, భయాందోళనలు, మానసిక అశాంతితో గడుపుతారు. చేసే పనుల్లో ప్రతిబంధకాలు. ఆరోగ్య విషయాలలో నిర్లక్ష్యం వీడాలి. విద్యార్థులకు అవకాశాలు అసంతృప్తి కలిగిస్తాయి. వ్యాపారులు ప్రథమార్ధంలో అధిక లాభాలు, ద్వితీయార్ధంలో సాధారణ లాభాలు పొందుతారు. పెట్టుబడులకు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. ఉద్యోగస్తులకు అనుకూల పరిస్థితులు ఉన్నా హఠాత్తుగా బదిలీలు తప్పకపోవచ్చు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, క్రీడాకారులు సొంత ఆలోచనలతో ముందుకు సాగి విజయాలు సాధిస్తారు. కళాకారులు తమ ప్రతిభను చాటుకునే సమయమిదే. వ్యవసాయదారులు రెండు పంటలపై



లాభాలు గడిస్తారు. వైద్య, శాస్త్రరంగాల వారు విశేష గుర్తింపుతో పాటు, ప్రతిభను చాటుకుంటారు. శ్రావణం, భాద్రపదం, పుష్యం, ఫాల్గుణ మాసాలు విశేషంగా కలిసివస్తాయి. శనీశ్వరునికి, రాహు కేతువులకు పరిహారాలు చేయించాలి.

**ధనుస్సు: ఆదాయం-8, వ్యయం-11, రాజపూజ్యం-6, అవమానం-3**

వీరికి అక్టోబర్ 31 నుండి అర్ధాష్టమ రాహుదోషం మినహా మిగతా గ్రహాలన్నీ అనుకూల ఫలితాలు ఇస్తాయి. అన్ని విధాలా అభివృద్ధి ఉంటుంది. ఆర్థికంగా మరింత కలసివస్తుంది. విరివిగా దానధర్మాలు, విరాళాలు అందిస్తారు. సంతాన పరంగా ఉత్సాహంగా గడుపుతారు. బంధువుల తోడ్పాటుతో ఎటువంటి కార్యక్రమమైనా తేలిగ్గా పూర్తి చేస్తారు. శని సంచారం కూడా లాభిస్తుంది. కొత్త నిర్మాణాలు చేపట్టి చురుగ్గా సాగిస్తారు. కుటుంబ విషయాలలో సమస్యలు తీరతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నూతన ఉద్యోగాలు లభిస్తాయి. విద్యాసంస్థల వారికి గతేడాది కంటే మరింత కలిసివస్తుంది. విద్యార్థులకు విజయం సిద్ధిస్తుంది. కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరిపిస్తారు. ప్రథమార్ధంలో ఆశ్చర్యకరమైన ఒక సమాచారం తెలుస్తుంది. స్థిరాస్తులను వృద్ధి చేసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తారు. వాహనాలు, నగలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు లావాదేవీల్లో దూసుకువెళతారు. ఉద్యోగస్తులు అదనపు బాధ్యతల నుండి బయటపడతారు. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, క్రీడాకారుల చిరకాల నిరీక్షణ ఫలిస్తుంది. రాజకీయవేత్తలకు ఊహించని పదవీయోగం. ప్రజాదరణ పెరుగుతుంది. కళాకారులు, రచయితలు అవకాశాలతో ఉక్కిరిబిక్కిరి కాగలరు. వ్యవసాయదారులకు రెండు పంటలలోనూ లాభాలు అందుతాయి. వైద్య, శాస్త్రరంగాల వారు తమ నిబద్ధతను చాటుకుంటారు. అక్టోబర్ 31 నుండి అర్ధాష్టమ రాహు సంచారం వల్ల ఆరోగ్యం కొంత ఇబ్బంది కలిగిస్తుంది. అలాగే, తల్లి తరపు వారితో వివాదాలు. మానసిక ఆందోళన. చైత్రం, వైశాఖం, భాద్రపదం, ఆశ్వయుజం, మాఘ మాసాలు అత్యంత సానుకూలం. చండీ పారాయణ, రాహువునకు పరిహారాలు నిర్వహించడం మంచిది.

**మకరం: ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-2, అవమానం-6**

వీరికి ఏప్రిల్ 21 నుండి అర్ధాష్టమంలో గురుడు సంచారం. అలాగే, అక్టోబర్ 30 వరకు అర్ధాష్టమ రాహువు, ఏల్నాటి శని ప్రభావం వీరిపై ఉంటుంది. ప్రతి వ్యవహారంలోనూ ఏకాగ్రత లోపించి మధ్యలో విరమిస్తుంటారు. మానసికంగా ఆందోళన, చికాకులు. కుటుంబ సభ్యులు, మిత్రులతో సఖ్యంగా మసలుకుంటూ వివాదాలకు దూరంగా ఉండాలి. తరచూ దూరప్రయాణాలు సైతం ఉంటాయి. ఆరోగ్యపరంగా మరిన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురై అప్పుల కోసం అన్వేషణ సాగిస్తారు. గురుసంచారం మిశ్రమ ఫలాలు ఇస్తుంది. కొత్త ఇంటి నిర్మాణాలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ రంగం వారు ఎక్కువగా లాభపడతారు. కుటుంబంలో కొన్ని సమస్యలు తీరే సమయం. తల్లిదండ్రుల నుండి స్థిరాస్తి లేదా కొంత ధనలాభాలు ఉండవచ్చు. ఇక శని, మరో వైపు రాహు ప్రభావం వల్ల ప్రతి విషయంలోనూ భయాందోళనలు, మానసిక అశాంతి, ఆలోచనలపై ఒక నిర్ణయానికి రాలేరు.

ఆత్మవిశ్వాసం పెంచుకుని ముందుకు సాగడం ఉత్తమం. నిరుద్యోగులు ఎంత కృషి చేసినా ఫలితం నామమాత్రంగా ఉంటుంది. వ్యాపారులకు సామాన్యమైన లాభాలు అందుతాయి. కొత్త పెట్టుబడుల విషయంలో తొందరపడరాదు. ఉద్యోగస్తులకు స్థానచలన సూచనలున్నాయి. పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలకు సమస్యలు ఎదురు కావచ్చు. కళాకారులు, క్రీడాకారులు అందిన అవకాశాలు కూడా చేజార్చుకుంటారు. విద్యార్థులకు శ్రమాధిక్యంతో ఫలితాలు అందుతాయి. రాజకీయవేత్తలకు పరీక్షా సమయం. కొన్ని విచారణలు ఎదుర్కొనే సమయం. వ్యవసాయదారులు ఉత్పత్తులు పెరిగినా తగిన గిట్టుబాటు లేక ఇబ్బందులు పడతారు. అక్టోబర్ 31 నుండి రాహుసంచారం కొంత ఉపయుక్తంగా ఉంటుంది. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు తీరతాయి. వైశాఖం, జ్యేష్ఠం, ఆశ్వయుజం, కార్తీక మాసాలు విశేషంగా కలిసివస్తాయి. శని, రాహువులకు జపాలు, ఇతర పరిహారాలు చేయాలి.

**కుంభం: ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-2, అవమానం-6**

గురుసంచార సమయం సామాన్యంగా ఉంటుంది. ఏల్నాటి శని ప్రభావం కలిగినా కుంభరాశి కావడం వల్ల మిశ్రమ ఫలితాలు ఇస్తాడు. ఇక రాహువు అక్టోబర్ వరకూ శుభఫలితాలు ఇస్తాడు. మొత్తానికి వీరు కొన్ని సవాళ్లు ఎదుర్కొవలసి ఉంటుంది. కుటుంబంలో మీ మాటను కాదనలేరు. కానీ వారిలో కొంత అసంతృప్తి కనిపిస్తుంది. వివాదాలకు మరింత దూరంగా ఉండడం శ్రేయస్కరం. ఆర్థికంగా ఇబ్బందులు రాకుండా ఖర్చులు అదుపు చేసుకోవడం మంచిది. ఎక్కువ శ్రమ పడితే కొంత ఫలితం కనిపిస్తుంటుంది. శని సంచారం ఈ ఏడాది అనుకూలం. ఆచితూచి తీసుకునే నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తాయి. జూన్ 18, నవంబర్ 4 మధ్య మాత్రం శని కొంతప్రభావం చూపవచ్చు. వాహనాల విషయంలో తొందరపాటు వద్దు. రాహుకేతువులు ప్రథమార్ధంలో శుభదాయమైన ఫలితాలు ఇస్తారు. నిరుద్యోగులు తమ అన్వేషణ తీవ్రతరం చేసి ఎట్టకేలకు విజయం సాధిస్తారు. స్థిరాస్తుల కొనుగోలులో మొదట్లో కొన్ని అవాంతరాలు ఎదురైనా చివరికి దక్కించుకుంటారు. వ్యాపారులు కృషికి తగిన లాభాలు పొందుతారు. ఉద్యోగస్తులు బాధ్యతలు పెరిగి కొంత నిరాశ చెందే అవకాశాలున్నాయి. పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తల శ్రమ ఇతరులకు ఉపయోగపడుతుంది. రాజకీయవేత్తలు,



క్రీడాకారులపై ఒత్తిడులు పెరుగుతాయి. కళాకారులకు ద్వితీయార్థంలో అనుకూలిస్తుంది. వ్యవసాయదారులు మనోనిబ్బరంతో నష్టాలు అధిగమిస్తారు. విద్యార్థులకు శ్రమ మరింత పెరుగుతుంది. ఆరోగ్యంపై నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలి. చైత్రం, జ్యేష్ఠం, కార్తీకం, మార్గశిర మాసాలు విశేషంగా అనుకూలిస్తాయి. శనీశ్వరునికి తైలాభిషేకాలు, గురునికి జపాలు, రాహుకేతువులకు పరిహారాలు చేయడం మంచిది.

**మీనం : ఆదాయం-8, వ్యయం-11, రాజపూజ్యం-1, అవమానం-2**

వీరికి ఏల్నాటి శని ప్రారంభమైనా మూర్తిమంతం వల్ల శుభకారకుడే. అలాగే, ధనస్థానంలో గురు సంచారం విశేష లాభదాయకంగా ఉంటుంది. కీర్తిప్రతిష్ఠలు పెరిగి సమాజంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది. అన్ని వ్యవహారాలలోనూ చురుగ్గా అడుగులు వేస్తారు. ఆత్మవిశ్వాసానికి పట్టుదల తోడై మీరు అనుకున్నది సాధిస్తారు. మీ మంచితనం, ఆదరణ ఇతరులను సైతం ప్రభావితం చేస్తుంది. ఆదాయానికి లోటులేకున్నా ఖర్చులు కూడా అధికంగా ఉంటాయి. ఆరోగ్యం మరింత మెరుగుపడి ఉత్సాహం పెరుగుతుంది. శత్రువులు కూడా మీ పట్ల అనుకూలత వ్యక్తం చేస్తారు. మీ వాగ్ధాటి, నైపుణ్యంతో విజయాలు సాధిస్తారు. బంధువులు, ఆత్మీయులతో సంబంధ బాంధవ్యాలు మరింత మెరుగుపడతాయి. సంతానం విషయంలో మీ ఆశలు నెరవేరతాయి. విద్యార్థులకు నూతనోత్సాహం, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తారు. అక్టోబర్ 31 నుండి రాహు, కేతువుల ప్రభావం వల్ల కొత్త సమస్యలు ఎదురై కొంత ఇబ్బంది పడతారు. చర, స్థిరాస్తుల కొనుగోలుపై కొంత సందిగ్ధత నెలకొన్నా ద్వితీయార్థంలో సత్ఫలితాలు పొందుతారు. ఆరోగ్యంపై కొంత శ్రద్ధ అవసరం. వ్యాపారుల యత్నాలు సామాన్యంగా ఫలిస్తాయి. వీరు భాగస్వాముల చర్యలతో కొంత కలత చెందుతారు. ఉద్యోగస్తులు విధులలో సమర్థతను చాటుకుని గుర్తింపు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల ఆశలు ఎట్టకేలకు ఫలిస్తాయి. రాజకీయవర్గాల వారు కొన్ని వివాదాలలో చిక్కుకున్నా మనోనిబ్బరంతో బయటపడే అవకాశం. కళాకారులు, వైద్యరంగాల వారికి ద్వితీయార్థంలో శుభదాయకంగా ఉంటుంది. వ్యవసాయదారులకు రెండో పంట అనుకూలిస్తుంది. వైశాఖం, ఆషాఢం, కార్తీకం, మార్గశిర మాసాలు విశేషంగా కలసి వస్తాయి. వీరు శనీశ్వరునికి తైలాభిషేకాలు, రాహుకేతువులకు పరిహారాలు చేయడం మంచిది.

**శుభమస్తు!**

**సర్వేజనాః సుఖినోభవంతు!!**




CHARMINAR®
SPECIAL
IDLI KARAM
Coming Soon...
NET WEIGHT : 400g
CHARMINAR®
IDLI KARAMPODI
Specially made to sprinkle on Idli, Dosa, Vada, and Mysore bonda etc., along with Ghee.
SOUTH INDIAN TIFFIN CENTER
Contact No. :
9000551777
9000005152
Manufactured & Marketed by :
PANWAR BROTHERS
15-8-117/3, Begum Bazar,
Hyderabad-12, TS.

# ASTARA
HOME LINEN




## OUR PRODUCT RANGE

| | |
|---|---|
| **BED LINEN** | **Sheeting, Quilts, Dohars, Comforters, Duvet Covers, Blankets, Hospitality** |
| **BATH LINEN** | **Bath Towels, Wash Towels, Hand towels** |
| **TABLE LINEN** | **Runners, Napkins, Cocktail Napkins, Placemats, Cutlery Holders** |

## Why Should one choose Astara ?

- Heavy on Quality and Light on the Pocket
- To know what your buying
- When Quality and durability are your Priority
- One Stop for all your Bedding needs
- Your buying from an leading Manufacturer of Export Bed Linens

## How we are Different from others

- We use only 100% Cotton, Linen and Lyocell Fibers
- No to flanno and polyster products
- No Markup of M.R.P and Discounting on M.R.P at the Time of sale

OUR FIBRE: GIZA | SUPIMA LINEN | LONG STAPLE

## OUR EXCLUSIVE SHOWROOMS....

PHOENIX MARKET CITY BANGALORE | SARATH CITY MALL HYDERABAD | AMEERPET HYDERABAD | GAYATHRI NAGAR VIJAYAWADA | VIJAYAWADA CLUB VIJAYAWADA | LAKSHMIPURAM GUNTUR

Ph : 91 94948 19589
WWW.ASTARAHOME.COM | QUICKREPLY@ASTARAHOME.COM

OPEN FOR FRANCHISEES



బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బీజేపీ అధ్యక్షులు
జె. రామకృష్ణ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్
ఎస్.రాజు
బీజేపీ దళిత మోర్చా మహంకాళి
సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు
రాష్ట్ర ప్రజలకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
ఉగాది & శ్రీరామనవమి
శుభాకాంక్షలు
శ్రీమతి బి.రజని
ఎమ్.ఏ. (పొలిటికల్ సైన్స్) ఎం.బి.ఏ. (హెచ్.ఆర్.)
బీజేపీ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ మాజీ సభ్యురాలు
బీజేపీ మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షురాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ,
వార్డ్ 5, ప్లాట్ నెం.18, రవి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 22

# మూడు దశాబ్దాల ఘనచరిత!
# వేలాది మంది విద్యార్థుల ఉజ్వల భవిత!
# లక్షలాది మంది తల్లిదండ్రుల సడలని విశ్వసనీయత!





## యన్. కేశవరెడ్డి

స్వీయ పర్యవేక్షణలో...

సరికొత్త ఉత్సాహంతో,,, రెట్టించిన ఆత్మవిశ్వాసంతో...

# కేశవరెడ్డి విద్యాసంస్థలు

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ

'కేశవరెడ్డి' లో తప్ప ఇంకెక్కడా కనిపించని అపురూప విద్యాదృశ్యం !!



వందల ఎకరాలలో సువిశాల స్కూల్ క్యాంపస్‌లు



అత్యున్నత విద్యాప్రమాణాలు



కంప్లీట్ ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్



పటిష్టమైన IIT, మెడిసిన్ ఫౌండేషన్



ప్రీప్రైమరీ, ప్రైమరీ చిన్నారుల కోసం 'టెండర్ స్మైల్స్'



SSC లో టాప్ 10 స్టేట్ ర్యాంకులతో 'హ్యాట్రిక్'



స్టేట్ బెస్ట్ రెసిడెన్షియల్ సిస్టం

## తెలుగు రాష్ట్రాలలో 30 అద్భుతమైన స్కూల్ క్యాంపస్‌లు

ఆంధ్రప్రదేశ్ : కర్నూలు : వెంకటరమణ కాలని - 9100032842, 9000978699, సంకల్‌బాగ్ - 9618605123, చిత్తారిస్ట్రీట్ - 9849590406,
మేడమ్ స్ట్రీట్ - 9100032810, ఓల్డ్ క్రిష్ణానగర్ - 9652709444, న్యూ క్రిష్ణానగర్ - 9652709666, శ్రీ లక్ష్మీనగర్ - 9100032806.
నంద్యాల : బాలాజీ కాంప్లెక్స్ - 9959234449, టెక్కె - 7893790606, పొన్యం - 9000202999.
అనంతపురం : మారుతినగర్ - 7702999049, సాయినగర్ - 9989850099, వడియం పేట - 9618573444.
తిరుపతి : మామండూరు - 7893070222, యం.ఆర్.పల్లి - 9963840999, జయానగర్ - 9618619345, చంద్రగిరి - 7893977723.
చిత్తూరు : న్యూ బాలాజీ కాలనీ - 9100032807, మురుగాని పల్లి - 9100032808, అన్నమయ్య : మదనపల్లి - 7893079444.
కడప : చెమ్ముమియా పేట - 9100766688. ప్రొద్దుటూరు : వై.యం.ఆర్. కాలనీ - 9618514234, రాజమండ్రి : ధవళేశ్వరం - 7893098883.
శ్రీకాకుళం : ఎచ్చెర్ల - 9618994345, అరసవల్లి - 7893092111, అంపోలు - 9701344952.
తెలంగాణ : హైదరాబాద్ : బాచుపల్లి - 9100032844. మహబూబ్‌నగర్ : అప్పనపల్లి - 9618605345.
వికారాబాద్ : మన్నెగూడ - 7893074111. సంగారెడ్డి : కంది - 9100032843.

## అడ్మిషన్లు జరుగుచున్నవి